మానవసేవా సమితి
మహేంద్ర హీల్స్
ప్రెసిడెంట్ జనరల్ సెక్రటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ
జి.అవతార్ సింగ్ డా.బి.బి. రెడ్డి వి.కుటుంబ రావు
సెల్ : 9848538389 ఎండి.జనరల్ ఉస్మానియా సెల్ : 9440944565
సెల్ : 9989927278



సమాజ హితం - మా అభిమతం

www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

RNI NO. TEL/2023/89778



అరుణ ప్రభ ARUNA PRABHA TELUGU DAILY

**రిపోర్టర్లు కావలెను...**

25 సంవత్సరాల అనుభవంతో పత్రికారంగంలో రాణిస్తున్న యాజమాన్యం సారథ్యంలో 'అరుణ ప్రభ' తెలుగు దినపత్రికను తెలుగు రెండు రాష్ట్రాల్లో వెలువడుతుందని చెప్పుటకు సంతోషిస్తున్నాము. నిజాయితీ, నిర్భయంగా, అక్రమాలు వెలికి తీస్తూ అనునిత్యం ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం చేసే 'అరుణ ప్రభ' దినపత్రికలో పని చేయుటకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లాల, నియోజకవర్గాల, మండలాల, డివిజన్ల వారిగా రిపోర్టర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సర్కులేషన్ ఇన్‌చార్జిలు కావలెను.

కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన, తెలుగు భాషపై ప్రావీణ్యం, జిల్లాలో ఇన్‌చార్జిగా అనుభవం, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

9700127889, 7673917559



రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 02 సంచిక : 285 , పేజీలు : 12, వెల రూ. 5/ ఆదివారం - 22 - డిసెంబర్ - 2024

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD CHITTOR, VISHAKAPATANAM, SRIKAKULAM, ELLURU, ONGOL, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHM, GUNTUR, KURNOOL, KADAPA


### ఇక గంటలోపే తిరుమల శ్రీవారి దర్శనం..

## టీటీడీ సరికొత్త ప్లాన్ రెడీ!




క్యూలైన్‌లలో గంటల తరబడి వేచి చూడాల్సిన పని లేకుండా కేవలం గంటలోపే దర్శనం

శ్రీవారి దర్శనాన్ని మరింత సౌలభ్యం చేసేందుకు బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో టీటీడీ సరికొత్త ప్రణాళికను సిద్ధం

### ప్రధాని మోదీ గల్ఫ్ దేశ ముఖ్య నాయకులతో

## సమావేశమై, ద్వైపాక్షిక అంశాలపై చర్చలు




కువైట్ చేరుకున్న ప్రధాని మోదీకి భారతీయ సాంప్రదాయంలో ఘన స్వాగతం..

కువైట్ సిటీలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి 101 ఏళ్ల మంగళ్ సేన్ హందాను కూడా ప్రధాని మోదీ కలిశారు

### కొబ్బరి రైతులకు న్యూ ఇయర్ గిఫ్ట్..

## కనీస మద్దతు ధర పెంచిన కేంద్రం




కొబ్బరి పంటసాగు వ్యయం గత కొంతకాలంగా గణనీయంగా పెరిగింది. అటు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో కొబ్బరికి, కొబ్బరినూనెకు డిమాండు కూడా పెరిగింది. ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం.. కొబ్బరి కనీస మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ చేసిన సిఫార్సులకు ప్రధాని మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపారు. మిగతా..2లో

### ఏపీలో మరోసారి

## భూకంపం..



- ప్రకాశం జిల్లాల్లో స్వల్ప భూప్రకంపనలు
- ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో కంపించిన భూమి
- ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకొచ్చిన జనాలు
- ఇటీవలే తెలుగు రాష్ట్రాల్లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 5గా నమోదు

## నా తండ్రి పేరు చెప్పుకుని

# ఇక్కడి వరకు రాలేదు

- నిప్పులు చెరిగిన రేవంత్ రెడ్డి
- రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పారిశ్రామికవేత్తలకు కూడా రైతుబంధు ఇచ్చారని రేవంత్ మండిపాటు
- అబద్ధాలకు అధ్యక్షుడు కేసీఆర్ సభకు రావడం లేదని విమర్శ
- ఆర్థిక ఉగ్రవాదులను వదిలేద్దామా? అని ప్రశ్న







### కేటీఆర్, హరీశ్ రావులకు రేవంత్ రెడ్డి సవాల్

**ఏం చేసినా వద్దంటున్నారని రేవంత్ ఫైర్**

**గుంటూరులో చదువుకున్న తెలివితేటలు లేవు**

**గన్ మన్లు లేకుండా మూసీకి వెళ్దామని సవాల్**

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తండ్రి పేరు చెప్పుకుని తాను ఈ స్థాయికి రాలేదని చెప్పారు. ఒక్కొక్కడిని తొక్కుకుంటూ ఇక్కడి వరకు వచ్చానని అన్నారు. రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రైతుబంధు అమలులో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. శాసనసభలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పారిశ్రామికవేత్తలకు, సాగులో లేని భూమి రైతులకు కూడా రైతుబంధు ఇచ్చారని మండిపడ్డారు. రోడ్డు విస్తరణ పనుల్లో పోయిన భూములకు కూడా రైతుబంధు ఇచ్చారని దుయ్యబట్టారు. రాళ్లకు, రప్పలకు కూడా రైతుబంధు ఇద్దామా? అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో రాష్ట్రం సర్వనాశనమయిందని మిగతా..2లో

### అల్లు అర్జున్ ను ఎందుకు

## ఓదార్చుతున్నారు?




సినీ ప్రముఖులపై రేవంత్ రెడ్డి ఫైర్

సంధ్య థియేటర్ ఘటనకు అల్లు అర్జున్ కారణం

కోమాలో ఉన్న చిన్నారిని ఒక్క సినీ ప్రముఖుడు కూడా పరామర్శించలేదు

సినీ నటుడిని అరెస్ట్ చేస్తూ రాద్ధాంతం ఎందుకు మిగతా..2లో

# అల్లు అర్జున్ పై రేవంత్ రెడ్డి ఫైర్..

### ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపు ఉండదు

- మహిళ మృతి చెందినా అల్లు అర్జున్ థియేటర్ నుంచి వెళ్లలేదు
- అల్లు అర్జున్ ను డీసీపీ బలవంతంగా కారు ఎక్కించారని వెల్లడి
- బయటకు వచ్చిన తర్వాత కూడా కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపారు



హైదరాబాద్: సినీ హీరో అల్లు అర్జున్ పై శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. అల్లు అర్జున్ మనిషేనా అని ప్రశ్నించిన రేవంత్... ప్రపంచంలో ఇలాంటి మనుషులు కూడా ఉంటారా? అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాటలో మహిళ చనిపోయిందని, థియేటర్ బయట పరిస్థితి బాగోలేదని, మీరు ఇక్కడ నుంచి వెంటనే వెళ్లిపోకపోతే పరిస్థితి అదుపుతప్పుతుందని మిగతా..2లో




### కాలయాపన తప్ప 'ఫ్రీ బస్' అమలుపై చిత్తశుద్ధి లేదు

కూటమి ప్రభుత్వంపై వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు

టీడీపీ , జనసేన పార్టీలకు కాలయాపన తప్పా ఇచ్చిన హామీ నిలబెట్టుకునే బాధ్యత కనిపించడం లేదు

అధికారం చేపట్టిన 6 నెలల్లో పండుగలు, పబ్బాలు పేరు చెప్పి దాటవేశారు

### ఏపీలో మందుబాబులకు

## న్యూ ఇయర్ గిఫ్ట్..

రాష్ట్రంలో అందుబాటులో ఉన్న సుమారు 11 మద్యం తయారీ కంపెనీలు బేసిక్ ప్రైస్ తగ్గిస్తున్నట్లు ప్రకటన

వివిధ బ్రాండ్ల మద్యం ఒక్కో క్వార్టర్ ధర ఎంఆర్‌పిపై రూ.30 వరకూ తగ్గింపు

ఎక్కడైనా ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ ధరకు అమ్మినా కఠిన చర్యలు

షాపుల ఓనర్లపై ఎవరు కమిషన్స్ కోసం ఒత్తిడి చేసినా ఊరుకోనని చంద్రబాబు పార్టీ లీడర్లకు కూడా వార్నింగ్



అమరావతి: ఏపీలో మందుబాబులకు న్యూ ఇయర్ గిఫ్ట్ ఇచ్చింది ప్రభుత్వం. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న సుమారు 11 మద్యం తయారీ కంపెనీలు బేసిక్ ప్రైస్ తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో పలు బ్రాండ్లపై క్వార్టర్‌కు రూ.30 వరకు మిగతా..2లో

### రాష్ట్రంలో 95 శాతం చిన్న..

## సన్నకారు రైతులే




- రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారు
- ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే
- రైతు పచ్చబడితే కొందరికి కళ్లు ఎర్రబడుతున్నాయి
- వందల ఎకరాలున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం







## ఇక గంటలోపే తిరుమల శ్రీవారి దర్శనం..
# టీటీడీ సరికొత్త ప్లాన్ రెడీ!

తిరుపతి: కలియుగ వైకుంఠం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం ఇప్పుడు చాలా ఈజీగా మారనుంది. క్యూలైన్‌లలో గంటల తరబడి వేచి చూడాల్సిన పని లేకుండా కేవలం గంటలోపే దర్శనం చేసుకుని బయటకు వచ్చేయొచ్చు. శ్రీవారి దర్శనాన్ని మరింత సౌలభ్యం చేసేందుకు బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో టీటీడీ సరికొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో దర్శనాలు పూర్తి చేసేలా కార్యచరణను టీటీడీ అధికారులు రూపొందించారు. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని శ్రీవారి దర్శనానికి గురువారం నుంచే ప్రయోగాత్మకంగా అమలు చేయడం ప్రారంభించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. వారం రోజుల పాటు ఈ టెక్నాలజీని ప్రయోగాత్మంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ ప్రక్రియ విజయవంతమైతే ఈ నెల 24వ తేదీన జరగబోయే పాలక మండలిలో దీనికి ఆమోదం తెలపనున్నట్లు పేర్కొన్నారు.

ఏఐ టెక్నాలజీతో దర్శనం ఎలా అంటే..

గంటలోపే దర్శనం చేయించడానికి మొదటగా భక్తుల ఆధార్ కార్డు నంబర్, ఫేస్ రికగ్నేషన్ రసీదు ఇస్తారు. అందులో వారికి శ్రీవారి దర్శన సమయాన్ని సూచిస్తూ ఒక టోకెన్ అందిస్తారు. ఈ టోకెన్ తీసుకున్న సందర్శకులు వారికి సూచించిన సమయానికి నేరుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్దకు చేరుకోగానే ఫేస్ రికగ్నిషన్ ఎంట్రన్స్‌లో స్కానింగ్ అనంతరం క్యూ లైన్‌లోకి పంపుతారు. గంట సమయంలోపే స్వామివారి దర్శనం పూర్తవుతుంది. ఈ టోకెన్ల జారీకి దాదాపు 45 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. సిబ్బందితో పని లేకుండా ఏఐ టెక్నాలజీని తిరుమల కొండపై అమలు చేయనున్నారు. ఈ విధానం అమలుకు ఏఐ సాఫ్ట్‌వేర్‌ను అందించేందుకు నాలుగు విదేశీ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. వాటి ద్వారా ఏర్పాట్లు చేశారు. ఈ విధానం సక్సెస్ అయితే భక్తులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. అయితే క్యూలైన్లను మెయింటైన్ చేయడమే కాకుండా, వీఐపీలను ఎంతగా నియంత్రిస్తే అంతగా భక్తులకు సరైన సేవలు అందే అవకాశం ఉందని బీఆర్ నాయుడు ట్విట్టర్(ఎక్స్) వేదికగా అభిప్రాయపడ్డారు.

## ప్రధాని మోదీ గల్ఫ్ దేశ ముఖ్య నాయకులతో
# సమావేశమై, ద్వైపాక్షిక అంశాలపై చర్చలు

ఢిల్లీ: రెండు రోజుల పర్యటనకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కువైట్ చేరుకున్నారు. కువైట్ చేరుకున్న ఆయనకు భారతీయ సాంప్రదాయంతో ఘన స్వాగతం లభించింది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ గల్ఫ్ దేశ ముఖ్య నాయకులతో సమావేశమై, ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరుపుతారు. ఇక కువైట్‌లో ఉంటున్న భారతీయులను కలుసుకుంటారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన కోసం (డిసెంబర్ 21) కువైట్ చేరుకున్నారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ గల్ఫ్ దేశాల నేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. కువైట్ చేరుకున్న వెంటనే ప్రవాస భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. అనంతరం కువైట్ సిటీలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి 101 ఏళ్ల మంగళ్ సేన్ హండాను కూడా ప్రధాని మోదీ కలిశారు. ప్రధాని మోదీ కువైట్ రాకతో అక్కడ నివసిస్తున్న ప్రవాసాంధ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రధాని నరేంద్ర మోదీ రాక గర్వించదగిన క్షణం. ఇది భారతీయుల పెద్ద విజయం అంటూ ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేశారు. 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని కువైట్‌లో పర్యటించడం విశేషం. గతంలో ఇందిరా గాంధీ కువైట్‌లో పర్యటించారు. భారతదేశం- కువైట్ మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా ఉన్నాయి. రక్షణ, భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడం ఈ పర్యటనలో ప్రధానాంశంగా ఉంటుందని భారత అధికారులు తెలిపారు. ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం, రక్షణ సహకార ఒప్పందం కోసం కువైట్‌తో చర్చలు జరుగుతున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. కువైట్ పర్యటనలో ప్రధాని మోదీ, అబ్దుల్లా అల్ బరూన్, అబ్దుల్ లతీఫ్ అల్ నెసెఫ్‌లను కలిశారు. అబ్దుల్లా అల్ బరూన్ అరబిక్‌లో రామాయణం, మహాభారతాలను అనువదించారు. అబ్దుల్ లతీఫ్ అల్ నెసెఫ్ రామాయణం, మహాభారతం అరబిక్ వెర్షన్‌లను ప్రచురించారు. మన్ కీ బాత్‌లో కూడా వీరి ప్రయత్నాల గురించి ప్రధాని మోదీ ప్రశంసించారు.

## కొబ్బరి రైతులకు న్యూ ఇయర్ గిఫ్ట్..
# కనీస మద్దతు ధర పెంచిన కేంద్రం

ఢిల్లీ: కొత్త సంవత్సరాది వేళ కొబ్బరి రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. కొబ్బరి రైతులకు మేలు చేసేలా కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. 2025 సీజన్‌కు సంబంధించి కొబ్బరి కనీస మద్దతు ధర ను పెంచే ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మిల్లింగ్ కొబ్బరి ధర క్వింటా రూ.11,582గా, బాల్ కొబ్బరి ధరను రూ.12,100గా నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశం ఈ మేరకు పెంచిన కొబ్బరి కనీస మద్దతు ధరకు ఆమోదముద్ర వేసింది. 2024తో పోలిస్తే 2025 సీజన్‌లో మిల్లింగ్ కొబ్బరి కనీస మద్దతు ధర క్వింటాకు రూ.422 పెంచారు. అలాగే బాల్ కొబ్బరి కనీస మద్దతు ధర రూ.100 మేర పెంచారు. పెరిగిన కొబ్బరి పంటసాగు వ్యయంతో పాటు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో కొబ్బరికి, కొబ్బరినూనెకు ఉన్న డిమాండు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ చేసిన సిఫార్సులకు అనుగుణంగా కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు కేంద్ర సమాచార, ప్రసారశాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలిపారు. కొబ్బరి రైతులకు రాబడి పెంచేందుకు, కొబ్బరి సాగుబడిని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం దోహపడే అవకాశముంది.

కొబ్బరి కనీస మద్దతు ధర పెంచిన కేంద్రం..

మరీ ముఖ్యంగా కొబ్బరి సాగుబడి ఎక్కువగా ఉండే కేరళ సహా దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాల్లోని కొబ్బరి రైతులకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఎక్కువ ప్రయోజనం చేకూర్చనుంది. సాగుబడి వ్యయం పెరిగిన నేపథ్యంలో కనీస మద్దతు ధరను పెంచాలని ఈ రాష్ట్రాల్లోని రైతులు గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆ మేరకు ఇప్పుడు కనీస మద్దతు ధరను పెంచడం పట్ల కొబ్బరి రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# ఏపీలో మరోసారి భూకంపం..

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి స్వల్ప భూకంపం సంభవించింది. ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు మండలంలో శనివారం ఉదయం స్వల్ప భూప్రకంపనలు నమోదయాయి. ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో పలు చోట్ల భూమి కంపించింది. దీంతో జనాలు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. శంకరాపురం, పోలవరం, పసుపుగల్లు, ముండ్లమూరు, వేంపాడు, మారెళ్ల, తూర్పుకంభంపాడులో ప్రకంపనలు వచ్చాయని స్థానికులు చెప్పారు. ముండ్లమూరు ప్రభుత్వ పాఠశాల నుంచి విద్యార్థులు బయటకు పరుగులు తీశారు. తాళ్లూరు, గంగవరం, రామభద్రాపురం, ఇతర గ్రామాల్లో రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. ఇళ్లు, ప్రభుత్వ ఆఫీసుల నుంచి జనాలు బయటకు పరిగెత్తారు. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలను భూకంపం భయపెట్టిన విషయం తెలిసిందే. ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా రిక్టర్ స్కేల్ పై 5 తీవ్రత కలిగిన భూకంపం భయపెట్టిన విషయం తెలిసిందే. గోదావరి పరిసర ప్రాంతాలతో పాటు ఏపీలోని పలు జిల్లాల్లో కూడా ప్రకంపనలు నమోదయ్యాయి.

# కాలయాపన తప్ప ‘ఫ్రీ బస్’ అమలుపై చిత్తశుద్ధి లేదు

అమరావతి : మహిళలకు ఫ్రీ బస్ పథకం అమలుపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. టీడీపీ , జనసేన పార్టీలకు కాలయాపన తప్పా ఇచ్చిన హామీ నిలబెట్టుకునే బాధ్యత కనిపించడం లేదని ట్విట్టర్ వేదిక ద్వారా విమర్శించారు. అధికారం చేపట్టిన 6 నెలల్లో పండుగలు, పబ్బాలు పేరు చెప్పి దాటవేశారు. బస్సులు కొంటున్నాం అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు మంత్రివర్గ ఉప సంఘం పేరుతో మరికొన్ని రోజులు సాగతీతకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం కల్పించడంలో ఇన్ని బాలారిష్టాలు ఎందుకని ఆమె చంద్రబాబును ప్రశ్నించారు. చిన్న పథకం అమలుకు కొండంత కసరత్తు దేనికోసమని నిలదీశారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే పథకం అమలు చేసి చూపించారని గుర్తు చేశారు. ఉన్న బస్సుల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు కదా ? పథకం అమలును బట్టి అదనపు ఏర్పాట్లు చేసుకున్నారని తెలిపారు. జీరో టిక్కెట్ల కింద నెలకు రూ.300 కోట్లు ఆర్టీసీకి ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవా ? మహిళల భద్రతకు మీకు మనసు రావడం లేదా ? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించేందుకు ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ యాజమాన్యం చెప్తుంటే మీకొచ్చిన ఇబ్బంది ఏమిటని పేర్కొన్నారు. కనీసం నూతన సంవత్సర కానుక కిందైనా మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అల్లు అర్జున్ పై రేవంత్ రెడ్డి ఫైర్..

మొదటి పేజి తరువాయి



పరిస్థితి అదుపుతప్పుతుందని డీసీపీ చెప్పినా... సినిమా చూసి వెళతానని అల్లు అర్జున్ చెప్పారని మండిపడ్డారు. మీరు వెళ్లకపోతే మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి వస్తుందని డీసీపీ హెచ్చరించి, ఆయనను బలవంతంగా కారులో ఎక్కించారని తెలిపారు. బయటకు వచ్చిన తర్వాత కూడా అక్కడి నుంచి నేరుగా వెళ్లిపోకుండా... కారు రూఫ్ టాప్ నుంచి బయటకు వచ్చి, చేతులు ఊపుతూ వెళ్లాడని విమర్శించారు. అంత జరిగిన తర్వత కూడా చేతులు ఊపుతూ ఉన్నాడంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు. ఒక మహిళ మృతికి అల్లు అర్జున్ కారణమని చెప్పారు. ఇకపై సినిమాలకు బెనిఫిట్ షోలు వేసుకోవడానికి, టికెట్ రేట్లను పెంచుకోవడానికి అనుమతించబోమని రేవంత్ స్పష్టం చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు బెనిఫిట్ షోలు కుదరవని, టికెట్ ధరల పెంపు ఉండదని అన్నారు.

# నా తండ్రి పేరు చెప్పుకుని ఇక్కడి వరకు రాలేదు

మొదటి పేజి తరువాయి



పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో రాష్ట్రం సర్వనాశనమయిందని రేవంత్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ను ఆదర్శంగా తీసుకోవాలని అంటున్నారని... మళ్లీ రాళ్లకు, రప్పలకు రైతుబంధు ఇవ్వాలని అంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ను ఆదర్శంగా తీసుకుని ఉంటే తాము కూడా ప్రతిపక్షంలో ఉండేవాళ్లమని చెప్పారు. 2024లో డిపాజిట్లు కోల్పోయిన మీరు మాకు ఆదర్శం కాదని అన్నారు. శాసనసభలో బీఆర్ఎస్ నేతలు చిల్లరగా వ్యవహరించినా తాము ఓపికగా ఉన్నామని రేవంత్ చెప్పారు. అబద్ధాలకు అధ్యక్షుడు కేసీఆర్ సభకు రావడం లేదని, ఉపాధ్యక్షుడు కేటీఆర్ వస్తున్నారని అన్నారు. అర్ధరాత్రి ఓఆర్ఆర్ ను అమ్మి రెండో విడత రుణమాఫీ నిధులిచ్చారని విమర్శించారు. స్విస్ బ్యాంకుకు కూడా అప్పు ఇచ్చే స్థాయికి బీఆర్ఎస్ చేరుకుందని... ఆ పార్టీ తలుచుకుంటే రూ. 7 లక్షల కోట్ల రాష్ట్ర అప్పు కూడా తీర్చేస్తుందని రేవంత్ అన్నారు. రాష్ట్ర సంపద మొత్తం బీఆర్ఎస్ నేతల వద్దే ఉందని చెప్పారు. 16 మంది సీఎంలు చేసిన అప్పు రూ. 72 వేల కోట్లు అయితే... ఒక్క కేసీఆర్ మాత్రమే రూ. 6 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని దోచుకున్న ఆర్థిక ఉగ్రవాదులను వదిలి పెట్టాలా? అని ప్రశ్నించారు.

### కేటీఆర్, హరీశ్ రావులకు రేవంత్ రెడ్డి సవాల్

నల్గొండ జిల్లాకు మూసీ మురుగు నుంచి విముక్తి కల్పించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే... బీఆర్ఎస్ పార్టీ కాళ్లలో కట్టెలు పెడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన వద్దంటారు, ఫ్యూచర్ సిటీ వద్దంటారు, రుణమాఫీ వద్దంటారు, ఇండస్ట్రీ పెడతామంటే వద్దంటారు... ఇంకేం చేయాలని ప్రశ్నించారు. తనకు గుంటూరులో చదువుకున్న తెలివితేటలు లేవని... సామాన్యుడి తెలివితేటలు ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ లో కూడా కొందరు మంచి వాళ్లు ఉన్నారని రేవంత్ అన్నారు. వాళ్లంతా విధిలేని పరిస్థితిలో అక్కడ ఉన్నారని చెప్పారు. వాళ్లంతా తనకు కావాల్సిన వాళ్లేనని అన్నారు. కేటీఆర్, హరీశ్ రావులను సవాల్ చేస్తున్నానని... మూసీకి వెళ్దాం రావాలంటూ ఛాలెంజ్ చేశారు. గన్ మన్లు లేకుండా మూసీకి వెళ్దామని సవాల్ విసిరారు. 21 ఏళ్ల అనుభవం ఉందని హరీశ్ రావు చెప్పుకుంటున్నారని... ఆ అనుభవంతో స్పీకర్ మీద దాడి చేస్తారా? అని ప్రశ్నించారు.

# రాష్ట్రంలో 95 శాతం చిన్న.. సన్నకారు రైతులే



హైదరాబాద్: రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతు పచ్చబడితే కొందరికి కళ్లు ఎర్రబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని మండిపడ్డారు. వందల ఎకరాలున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చామని దుష్ప్రచారం చేశారన్నారు. అసెంబ్లీలో రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ బుడుగు, బలహీన వర్గాల రాష్ట్రం. నూటికి 95 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే ఉన్నారు. 7.28 శాతం మంది 5 నుంచి 10 ఎకరాల మధ్య ఉన్నవారు ఉన్నారని, పదెకరాల పైన ఉన్నవారు కేవలం 1.39 శాతమని, 25 ఎకరాలున్నవారు 0.9 శాతం అని చెప్పారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. 80 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారు. అందులో బీసీలు 54 శాతం, ఎస్సీలు 13 శాతం, ఎస్టీలు 13 శాతం ఉన్నారు. 70 శాతం రైతుబంధు పైసలు ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల ఖాతాల్లో పడ్డాయన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామని, ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందని, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని సూచించారు. మట్టిని నమ్ముకున్న రైతుకు ఎంత చేసినా, ఎంతిచ్చినా తక్కువనన్నారు. కానీ అన్నదాత విషయంలో కోతలు పెడుదామనుకుంటున్నారని చెప్పారు. రైతుకు చేసే సాయాన్ని దానధర్మంగా చూసే ప్రయత్నం చేస్తున్నారు. రైతు భరోసాను భారంగా చూడొద్దన్నారు. బాధ్యతగా చూడాలన్నారు. రాష్ట్రంలో 47 శాతం మందికి వ్యవసాయం ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని, పరోక్షంగా కలుపుకుంటే 65 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారు. పరిశ్రమలకేమో పెద్దపెద్ద ప్రోత్సాహకాలు ఇస్తున్నామని, రైతుల విషయానికి వచ్చేసరికి కటింగులు పెట్టేందుకు చూడటం మంచిదికాదన్నారు.

# మాకు ఓట్లు వేయని వాళ్ల కోసం కూడా పనిచేస్తాం

అల్లూరి సీతారామరాజు జిల్లా : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా బల్లగరువులో పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నందుకు తాను ప్రజలకు ఏదైనా చేయగలుగుతున్నాను అంటే అందుకు కారణం ప్రజలు ఓట్లేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడమేనని అన్నారు. అధికారంలో ఉండడం వల్లే ప్రజలకు మేలు చేయగలుగుతున్నానని వివరించారు. ఒకటి కాదు, రెండు కాదు... 164 అసెంబ్లీ సీట్లు, ఒకటి కాదు, రెండు కాదు... 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీ స్థానాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు. “ఇందాక పాత్రికేయ సోదరులు అడుగుతున్నారు.... ఈ పార్లమెంటు స్థానం మీ కూటమికి దక్కలేదు కదా అన్నారు. వాళ్లకి నేను ఒకటే చెప్పాను... మాకు ఓట్లు వేయని ప్రజల కోసం కూడా మేం పనిచేస్తాం... మేం ఓట్ల కోసం ఇలా చేయడం లేదు... ప్రజా సంక్షేమమే మాకు ముఖ్యం. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.105 కోట్లు ఖర్చు పెడితే లబ్ధి పొందేది 4,500 మంది గిరిజనులు మాత్రమే... పైగా వాళ్లు మాకు ఓట్లు కూడా వేయలేదు... అభివృద్ధే మాకు ముఖ్యం అని చెప్పడానికి ఇదే నిదర్శనం” అని స్పష్టం చేశారు.

### పవన్ సర్కార్‌లో భాగాస్వామి అయ్యాడంటే..
### ప్రతీ గిరిజన యువకుడు ప్రభుత్వంలో ఉన్నట్టే..

ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ భాగస్వామి అయ్యాడంటే.. ప్రతీ గిరిజన యువకుడు ప్రభుత్వంలో వున్నట్టే లెక్క అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇక్కడ ప్రజల ఆవేదన, బాధ తెలుసుకోవడం కోసమే అటవీ ప్రాంతంలో పర్యటించామన్నారు. రూ.105 కోట్లతో



పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎన్నికల కోసమో, ఓట్ల కోసం మా ప్రభుత్వం పనిచేయదని.. ప్రజల కష్టాలు, కన్నీళ్లలో మేం వున్నామని కచ్చితంగా చెబుతున్నామన్నారు. 19 పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గుమ్మంతి పర్యటనలో గిరిజనుల సమస్యను పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకున్నారు. ‘డోలీ మోతల విముక్త ఏపీ’లో భాగంగా మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భూమి పూజ చేశారు. గిరిజన యువత తలుచుకుంటేనే మార్పు సాధ్యమని.. ప్రభుత్వం మారింది, పంచాయతీ సర్పంచ్లు తల ఎత్తుకుని తిరిగే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామన్నారు. 100 మంది జనాభా ఉన్న గ్రామాలకు రోడ్లు నిర్మాణం ప్రధాని నరేంద్ర మోడీ మహా సంకల్పమని వెల్లడించారు. ఏటా రూ.350కోట్లు రహదారులు, ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నమ్మకం గెలుచుకోవడానికి ఇక్కడకు వచ్చాను.. ఐదేళ్ల పనితీరు గమనించి ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వాలన్నారు. తాను, ముఖ్యమంత్రి మనసు పెట్టకపోతే ఇవాళ ఏజెన్సీలో రోడ్లు లేవన్నారు. ఫైనాన్స్ ఎలా హ్యాండిల్ చెయ్యాలో తెలియదు.. ప్రజల ఇబ్బందులను తెలుసుకోవడం వాటిని పరిష్కరించడం మాత్రం తెలుసన్నారు. జనవరిలో రూ.250కోట్లు రహదారుల నిర్మాణం కోసం కేంద్రం నిధులు ఇవ్వనుందని తెలిపారు. తిట్లు తిన్నాం.. కుటుంబ సభ్యులను టార్గెట్ చేసినా భరించి నిలబడ్డాం.. దాని ఫలితం ప్రజలకు సర్వీస్ చేసే అవకాశం లభించిందన్నారు. గంజాయిని ఒక సామాజిక సమస్యగా చూడాలని పవన్ అన్నారు. గంజాయి గిరిజన ఆచార వ్యవహారాలు దాటి కమర్షియల్ అయిందన్నారు. యువత, పిల్లలు చెడిపోవడానానికి గంజాయి కారణమంటూ వ్యాఖ్యానించారు. మత్తులో ఇటీవల కడపలో టీచర్పై దాడి చేసి కొందరు విద్యార్థులు దారుణంగా ప్రవర్తించారన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు కల్పిస్తామన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గంజాయి సాగు వదిలేయమని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గంజాయి గ్రామాలను దాటి ఎక్స్‌పోర్ట్ వరకు వెళ్లడంతో ఏపీ గంజాయి కేపిటల్గా మారిందని మండిపడ్డారు. గంజాయిని మీరు వదిలే వరకు మిమ్మల్ని వదలనన్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. తనకు గిరిజన ఆచార వ్యవహారాలు చాలా ఇష్టమని పేర్కొన్నారు. మీ ఇంట్లో ఒక వ్యక్తి ప్రభుత్వంలో ఉన్నాడనీ గుర్తు పెట్టుకోవాలన్న ఆయన.. మంచి పని చేసే వాడికి ఆపద ఉండదు.. ఉండకూడదు.. దీనిని తాను బలంగా నమ్ముతానన్నారు. సినిమా కోసం తాను ఎప్పుడూ కల కనలేదని.. దేశం కోసం, ప్రజల కోసం కల కన్నానన్నారు. మనసు, బుద్ధి కలిస్తే.. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సినిమా పరిశ్రమ ఇక్కడికి రావాలని.. విదేశాలలో ఉండే చాలా సుందరమైన ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయన్నారు. ఇటువంటి చోట షూటింగ్లు చేస్తే స్థానిక గిరిజనులకు ఉపాధి లభిస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## అల్లు అర్జున్ ను ఎందుకు
# ఓదార్చుతున్నారు?

హైదరాబాద్: సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు హీరో అల్లు అర్జున్ కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. థియేటర్ వద్దకు హీరో, హీరోయిన్లు రావద్దని చెప్పినప్పటికీ లెక్క చేయకుండా అల్లు అర్జున్ వచ్చారని తెలిపారు. ఆ సందర్భంగా తొక్కిసలాట చేసుకుని మహిళ మృతి చెందిందని... ఆమె కుమారుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని చెప్పారు. సంధ్య థియేటర్ ఘటనపై ప్రభుత్వం ప్రకటన చేయాలంటూ ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ శాసనసభలో కోరారు. ఈ క్రమంలో రేవంత్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో సంధ్య థియేటర్ గురించి మాట్లాడాల్సి వస్తుందని తాను అనుకోలేదని... ప్రస్తుతం ఈ వ్యవహారం దర్యాప్తు దశలో ఉందని... అందువల్ల ఎక్కువగా మాట్లాడటం సరికాదని... దర్యాప్తు అధికారి ఇబ్బంది పడే అవకాశం ఉందని రేవంత్ చెప్పారు. సంధ్య థియేటర్ వద్దకు రావద్దని చెప్పినప్పటికీ అల్లు అర్జున్ వచ్చారని తెలిపారు. ఎక్స్ రోడ్ ముందు నుంచే రోడ్ షో చేసుకుంటూ కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపుతూ వచ్చారని... ఆ సమయంలో అభిమానులు వేల సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగిందని చెప్పారు. ఈ ఘటనలో రేవతి చనిపోయారని, ఆమె కుమారుడికి బ్రెయిన్ డ్యామేజ్ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ ర్యాలీగా వెళ్లడం వల్లే తొక్కిసలాట జరిగిందని రేవంత్ చెప్పారు. 20 రోజులుగా ఆసుపత్రిలో చిన్నారి కోమాలో ఉంటే ఇంత వరకు ఒక్క సినీ ప్రముఖుడు కూడా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించలేదని రేవంత్ విమర్శించారు. అల్లు అర్జున్ కు కన్ను పోయిందా? కాలు పోయిందా? ఎందుకు అందరూ ఆయన దగ్గరకు వెళ్లి ఓదారుస్తున్నారని మండిపడ్డారు. ఒక సినీ నటుడిని అరెస్ట్ చేస్తే ఇంతర రాద్ధాంతం ఎందుకు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉచిత బస్సు పథకం... ఏపీ సర్కార్ కీలక నిర్ణయం!



అమరావతి: ఏపీ ఎన్నికల సమయంలో ఎన్‌డీఏ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఒకటి. దాంతో ఈ స్కీమ్ అమలు ఎప్పుడెప్పుడా అని మహిళలు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలు తీరుతెన్నుల పరిశీలనకై ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ముగ్గురు మంత్రులతో ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. రవాణా, మహిళా-శిశు సంక్షేమ, హోం శాఖల మంత్రులు ఇందులో సభ్యులుగా ఉంటారని తెలిపింది. ఇతర రాష్ట్రాల్లో ఈ పథకం ఎలా అమలు అవుతోంది, అక్కడి విధివిధానాలు, ఏపీలో ఎలా అమలు చేస్తే బాగుంటుంది తదితర విషయాలపై మంత్రుల కమిటీ వీలైనంత త్వరగా నివేదికను, సూచనలను ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది. సబ్ కమిటీ నివేదిక ఆధారంగా ఏపీలో ఈ పథకం అమలు కానుంది.

## ఏపీలో మందుబాబులకు
# న్యూ ఇయర్ గిఫ్ట్..

మొదటి పేజి తరువాయి



పలు బ్రాండ్లపై క్వార్టర్‌కు రూ.30 వరకు రేటు తగ్గనుందట.

పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి...

అధికారంలోకి రాగానే తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తామని కూటమి పార్టీలు హామి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు సీఎంగా ఛార్జ్ తీసకోగానే.. చంద్రబాబు.. ఆ దిశగా తీవ్ర కసరత్తు చేసి నూతన మద్యం పాలసీని ప్రవేశపెట్టారు. అయితే నాణ్యమైన మద్యం అందుబాటులోకి వచ్చినప్పటికీ.. ధరలు మాత్రం పెద్దగా తగ్గలేదని మందుబాబులు చిన్నబుచ్చున్నారు. వారికి లేటెస్ట్ గుడ్ న్యూస్ ఏంటంటే.. ప్రభుత్వం చర్చలు అనంతరం సుమారు 11 మద్యం తయారీ కంపెనీలు బేసిక్ ప్రైస్‌ను తగ్గించేశాయి. దీంతో సదరు కంపెనీల నుంచి రాష్ట్ర బెవరేజస్ సంస్థ లిక్కర్ కొనే రేటు తగ్గింది. ఈ కారణంగా వివిధ బ్రాండ్ల మద్యం ఒక్కో క్వార్టర్ ధర ఎంఆర్‌పిపై రూ.30 వరకూ తగ్గుతోందట. ఇది మద్యం ప్రియులకు ఊరటనిచ్చే విషయంగానే చెప్పాలి. ఇక లిక్కర్ రేట్స్ విషయంలో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ ధరకు అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలానే బెల్ట్ షాపులకు మద్యం అమ్మితే.. ఆ షాపులకు మొదటి తప్పు కింద రూ.5 లక్షలు ఫైన్ వేయనున్నట్లు తెలిపారు. రెండోసారి అదే తప్పు రిపీట్ చేస్తే షాపు లైసెన్స్ క్యాన్సిల్ అవుతుందని క్లియర్ కట్‌గా చెప్పేశారు. ప్రతి షాపు దగ్గర ధరల పట్టిక బోర్డులు ఉండాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలతో పాటుగా.. టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. షాపుల ఓనర్లపై ఎవరు కమిషన్స్ కోసం ఒత్తిడి చేసినా ఊరుకోనని చంద్రబాబు పార్టీ లీడర్లకు కూడా వార్నింగ్ ఇచ్చారు.

సమాజ హితం – మా అభిమతం www.arunaprabha.com
అరుణ ప్రభ ARUNAPRABHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# మను'వాదం' బద్ధలైన వేళ!

## (విశ్లేషణ)

కేంద్ర హోంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్ఛరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. 75 ఏండ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే– ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని విపక్షాలు డిమాండు చేశాయి. పార్లమెంటు బయట పెద్దఎత్తున నిరసన తెలిపాయి. బుధ, గురువారాల్లో కూడా పార్లమెంటులోనూ, దేశవ్యాప్తంగానూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. 'అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది. అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్ఛరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ, తన మనువాద ధోరణిని బయటపెట్టు కున్నారు. అంబేద్కర్ పేరు ఉచ్ఛరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి, బీజేపీ అసలు బుద్ధిని చూపించుకున్నారు. ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పాకైనా ఆయన చేసిన తప్పుకు లెంపలేసుకొని సభను క్షమాపణ కోరాల్సింది. ఆ పని చేయకపోగా అన్ని సందర్భాల్లాగానే ఈసారి కూడా విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హోంమంత్రి, ఆయన పరివార గణమూ వ్యవహరించటం సిగ్గుచేటు. తగుదునమ్మా అని ప్రధాని మోడీ తన అనుంగు అనుచరుడిని వెనకేసుకురావటం, ఎప్పటిలాగానే నెహ్రూని, కాంగ్రెస్‌ని రంగంలోకి లాక్కొచ్చి పాత పాటలే వల్లెవేయడం దబాయింపు ధోరణికి పరాకాష్ట. అమిత్‌షా అక్కసు వాక్కులు అప్పటికప్పుడు అనుకోకుండా, ఆవేశపరంగా వచ్చినవి కావు. సంఘ పరివారం అణువణువునా అంబేద్కర్ పట్ల జీర్ణించుకొని ఉన్న అసహనపు భావజాలానికి బహిర్గత వ్యక్తీకరణే అది. దేశానికి దశాదిశా నిర్ణయించుకొని, అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రూపొందించుకొన్న తరుణంలో నేటి బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. తాము అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి స్థానం లేకుండా పోయిందే అని స్వయంగా గోల్వాల్కర్ తమ 'ఆర్గనైజర్' పత్రికలో వ్యాసాలు రాసుకున్నారు. దేశానికి ఈ రాజ్యాంగం పనికిరాదని, మూడు రంగుల జెండా అరిష్టమని పేర్కొనటమే కాదుబీ కొంతమంది రాష్ట్ర ప్రేమి యువదళ్ కార్యకర్తలు 2021లో నాగ్‌పూర్ ఆర్ఆర్ఎస్ కార్యాలయం మీద బలవంతంగా మువ్వన్నెల జెండా ఎగురవేసేదాకా వాళ్లు జాతీయజెండాను గుర్తించలేదు. అవకాశం వచ్చిన ప్రతిసారి రాజ్యాంగంపై విరుచుకుపడడం చాలామంది కాషాయదళ నాయకులకు అలవాటే. గత లోక్‌సభ ఎన్నికల తరుణంలో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగం మార్చి తీరుతామంటూ కొంతమంది బీజేపీ ఎంపీలు బాహాటంగా ప్రకటించిన సంగతి విదితమే! నోటితో నవ్వి నొసటితో వెక్కిరించిన తీరుగానే బీజేపీ అంబేద్కర్ పట్ల వ్యవహరిస్తూ ఉంటుంది. ఆయన విగ్రహానికి భారీగా పూలదండలు వేసి, ఘనంగా కబుర్లు చెప్పటంబీ రాజ్యాంగం నిర్దేశించిన విలువలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ఆ పార్టీ కపట నీతి. మనుస్మృతి అత్యంత దుర్మార్గమైనదని, ఈ దేశానికి ఏమాత్రం పనికిరాదని అంబేద్కరే స్వయంగా దానిని దగ్ధం చేశారు. అలాంటి కాలం చెల్లిన క్రూరమైన మనువాదాన్ని నెత్తిన పెట్టుకొని, సనాతనమే తమ అభిమతంగా ఊరేగే బీజేపీగణం ఇక అంబేద్కర్ మహాశయుడి మార్గాన్ని ఎక్కడ గౌరవిస్తుంది? లోన ఒకటి బోధిస్తూ, అభిమానిస్తూ, బయట రకరకాల రంగులు మార్చే నటనా విన్యాసాలు చేయడంబీ అధికార అవసరాలకు తగ్గట్టుగా అబద్ధాలకు తెగించటం సావార్కర్ కాలం నుంచీ సంఘ్ పరివారానికి అలవాటు. వర్ణవ్యవస్థ విషవలయం నుంచి దేశం బయటపడాలన్న ఆధునాతన ఆచరణ అంబేద్కర్‌దైతే, దేశాన్ని మళ్లీ వెయ్యి పడగల విషపు నాగు నీడలోకి లాక్కుపోవడమే బీజేపీ సనాతన పన్నాగం. ఈ రెండింటి మధ్య ఆకాశానికి, అథ:పాతాళానికి ఉన్నంత అంతరం ఉన్నది. ఈ నేపథ్యంలోనే అమిత్ షా అసహనం లోంచి అహంకారపు వ్యాఖ్యలు బయటకొచ్చాయి. ఈ తరహా పెత్తందారీ పోకడలు భారత రాజ్యాంగపు స్ఫూర్తికి ప్రమాదకరం. కాబట్టి హోంమంత్రి అమిత్ షా బుకాయింపు పర్వాన్ని కట్టిపెట్టి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాజ్యాంగబద్ధంగా ప్రాప్తించిన పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలి.

# సంక్రాంతి సంబరాలు



(జి ఎన్ రావు :కోనసీమ జిల్లా (అరుణ ప్రభ న్యూస్ ) : అఖండ గోదావరి నది ప్రాంతం ప్రకృతి అందాలు, రమణీయత మధ్య ఎంతో ఆహ్లాదకరంగా పర్యాటకులను కను విందు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు శనివారం స్థానిక మండల పరిధిలోని లొల్ల లాకులు వద్ద కోనసీమ సంక్రాంతి సంబరాలు పేరిట జనవరి 11, 12, 13 తేదీలలో నిర్వహించనున్న ఈతల పోటీలు, గాలిపటాల పోటీలు ముగ్గుల పోటీల సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ కర పత్రాన్ని ఆవిష్కరించి క్రీడా పోటీలను లాంఛనంగా జిల్లా కలెక్టర్ మరియు స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావులు ప్రారంభిం చారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదా వరి ప్రాంత పచ్చదనం, మనసుకు ఆహ్లాదాన్ని కలి గించే గోదావరి నీటి సమ శీతోష్ణస్థితి పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటు %శీ%దన్నారు స్థానిక శాసనస భ్యులు ప్రత్యేక చొరవతో ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయనీ ఆ దిశ గా ఈ ప్రాంతం పర్యాటకంగా విరాజిల్లనున్నదని ఆయన అభిలాషించారు సంక్రాంతి పండుగలకు తెలంగాణ ఇతర ప్రాంతాల నుండి పర్యాటకు లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున జనవరి 11, 12, 13 తేదీలలో ఈ ప్రాంత విశి ష్టత కీర్తి ప్రతిష్టలను నలు మూలల వ్యాపింపజేసే దిశగా ఈతల పోటీలు గాలిపటాల పోటీలు ముగ్గుల పోటీలు కోనసీమ సంక్రాంతి సంబ రాలు సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీనీ అత్యంత వైభవోపేతంగా నిర్వహిం చడానికి సంకల్పించామ న్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఆకర్షణీయమైన బహు మతులు ప్రథమ ద్వితీయ తృతీయ శ్రేణులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఆయా రంగాలలో ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ సదవకా శాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ముందుగా తమ తమ పేర్లు నమోదు చేయించు కోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం తరఫున కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి వారి సిబ్బంది పోలీస్ ఇరిగేషన్ మత్స్య, శాఖలు సమ న్వయంతో ఈ పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. అయితే లొల్ల లాకుల వద్ద పర్యాటకుల వసతి వాహ నాల పార్కింగ్ తదితర సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. ఇదొక అద్భుతమైన చక్కటి సదవకాశమని ఆయన తెలిపారు. స్థానిక శాసనస భ్యులు బండారు సత్యా నందరావు మాట్లాడుతూ సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు గోదావరి ప్రాంతాన్ని సస్య శ్యామలంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ఈ ప్రాంత అభి వృద్ధికి ఎంతో శ్రమించారని ఆయన నిర్మించిన డెల్టా ఆనకట్టకు అనుబంధంగా ఉన్న లొల్ల లాకులు వద్ద ఆహ్లాదకరంగా పర్యటన ఆకర్షించే విధంగా పోటీలు నిర్వహించడం సంతోషదా యకమన్నారు. లొల్ల లాకులు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అసెంబ్లీలో ముఖ్యమంత్రి పర్యాటకశాఖ మంత్రివర్యుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఆ దిశగా ఏర్పాటుకు వారు సుముఖత వ్యక్తం చేసినట్లు శాసనసభ్య లు తెలిపారు. ఈ ప్రాంతం ఒక ప్రక్క పచ్చదనం, మరొక పక్కా గోదావరి నీటితో ఆహ్లా దకరంగా ఉండడం వల్ల పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేందుకు అవకా శాలు ఎక్కువగా ఉన్నా యన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పి శ్రీకర్, ఆత్రే యపురం మండల అధి కారులు స్థానిక ప్రజాప్ర తినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ 2100కోట్లు, వసతి దీవెన 1480 కోట్లు విడుదల చేయాలి

### యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

### ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు ప్రభుత్వం నుంచి రాలేదని విద్యార్థులను పరీక్షలకు హాజరు కానివ్వకుండా ఉంటున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి




(స్వామి) గూడూరు (అరుణ ప్రభ న్యూస్) : రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని, యువగలం పాదయాత్రలో నారా లోకేష్ గారు ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ మరియు ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, ఏఐఎస్ఎఫ్ గూడూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి యశ్వంత్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి శశి కుమార్ గారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ 2100 కోట్లు వసతి దీవెన 1480కోట్లు పెండింగ్ లో ఉన్నాయి తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు క్వార్టర్ల రూపంలో డబ్బులు జమ అయ్యేటివి గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒక క్వార్టర్ మాత్రమే విడుదల అయ్యి మిగతా మూడు క్వార్టర్లు విడుదల కాలేదని తెలిపారు రాష్ట్రంలో దాదాపు 9.5 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యను అభ్యసిస్తున్నారు దానిలో ఒక క్వాటర్ ఫీజులు 708 కోట్లు విడుదల చేశారు మూడు క్వాటర్లకు సంబంధించి దాదాపు 2100 కోట్లు విడుదల చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల కాక విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యులు మీరు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులకు తెలియజేస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారుగతంలో పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే మీకు పరీక్షలకు అనుమతి ఇస్తామని కళాశాల యజమానులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఇవ్వగలం పాదయాత్రలో మీ అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని పీజీ విద్యార్థులకు ఫీజు రిబర్స్మెంట్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ గారు అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పైబడిన ఇంతవరకు జీవో నెంబర్ 77 పైన మాట్లాడటం లేదని మండిపడ్డారు. ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలని పేర్కొన్నారు.అదేవిధంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కళాశాల యాజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ కి వసతి దీవెనకి అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థినికి పరీక్షలు రాసేందుకు అనుమతించాలి అదేవిధంగా వారి సర్టిఫికెట్లు కూడా విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. నారా లోకేష్ గారు మా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని హామీ ఇచ్చినప్పటికీ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యాశాఖ మంత్రి మాటను గాలికి వదిలేసి విద్యార్థులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని మండిపడ్డారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఉన్నటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ మరియు ప్రొఫెసర్ పోస్టులు భర్తీ యూనివర్సిటీలో చదువుకున్నటువంటి హాస్టల్ విద్యార్థులకు ఉచిత భోజనం అందించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ప్రణయ్ సత్య సాయి బాలాజీ పాల్గొన్నారు...

## నవతరం మహిళలకు స్ఫూర్తి శ్రీమతి నారా బ్రాహ్మణి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

### టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చిన్నబాబు



స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి (అరుణ ప్రభ న్యూస్ ) : విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు ప్రపంచ తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావుగారి మనుమరాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కోడలు, నందమూరి బాలయ్య గారి ముద్దుల కూతురు, రాష్ట్ర మంత్రి యువనేత నారా లోకేష్ గారి సతీమణి హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ డైరెక్టర్ మా తెలుగింటి ఆడపడుచు నవతరం మహిళలకు స్ఫూర్తి శ్రీమతి నారా బ్రాహ్మణి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చిన్నబాబు తెలిపారు. శ్రీమతి నారా బ్రాహ్మణి గారికి రాష్ట్ర మహిళలందరి తరఫున తెలుగు యువత తరఫున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తాతగారి తేజస్సు నాన్నగారి రూపం కలబోసి నవయువ పారిశ్రామికవేత్త గా శ్రీరాముడికి సీతమ్మ తల్లిలా మా యువనేత నారా లోకేష్ బాబు గారికి ప్రతి అడుగులోనూ తోడుగా నిలుస్తూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ముఖ్యం అని భావించి పనిచేస్తున్న శ్రీమతి నారా బ్రాహ్మణి గారు నిండు నూరేళ్ళు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ వారికి రాష్ట్ర వ్యాప్తంగా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు శ్రీరాం చిన్నబాబు అన్నారు. అత్యంత వైభవంగా శ్రీమతి నారా బ్రాహ్మణి గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చిన్నబాబు మాట్లాడుతూ నారా లోకేష్ బాబు గారి అర్ధాంగి స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి చేతులమీదుగా బ్రాహ్మణి నామాన్ని అంకితం చేసుకొని పుట్టింటికి మెట్టింటికి అదృష్ట దేవతగా అభ్యుదయ పారిశ్రామికవేత్తగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు దిక్సూచిగా విరాజిల్లుతూ ప్రజాసేవకు ప్రతిరూపం అని నవతరం మహిళాలోకానికి ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన నాయకురాలు అని టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చిన్నబాబు కొనియాడారు. శ్రీమతి నారా బ్రాహ్మణి గారికి శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి అనుగ్రహం విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుతూ వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయస్సును ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుతూ వారు నిండు నూరేళ్ళు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ ఉన్నట్లు తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చిన్నబాబు తెలిపారు.




## నావికాదళ విన్యాసాల నిర్వహణలో సమన్వయంతో వ్యవహరించాలి

### నేవీ, జిల్లా అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




విశాఖపట్టణం,(అరుణ ప్రభ న్యూస్ ) : జనవరి 04వ తేదీన విశాఖపట్టణం ఆర్కే బీచ్ పరిధిలో జరగనున్న నావికాదళ విన్యాసాల నిర్వహణలో అందరూ సమన్వయంతో వ్యవహరించాలని.. విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఇండియన్ నేవీ, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ కమిషనర్లతో కలిసి శనివారం ఉదయం ఆయన క్షేత్రస్థాయి పర్యటన చేశారు. విశ్వప్రియ హాలు, ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాల్లో పలు చోట్ల తిరిగిన ఆయన అక్కడ పరిస్థితులపై సమీక్షించారు. విన్యాసాలకు సంబంధించే అన్ని రకాల క్రతువుల గురించి నేవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వేదిక నిర్మాణం, ఫైర్ వర్క్, లేజర్ షో, డ్రోన్ షోల నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై ఆరా తీశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు భాగస్వామ్యం కానున్న నేపథ్యంలో పటిష్ట భద్రతాపరమైన చర్యలు కూడా తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాధారణ ప్రజలకు ఇబ్బంది లేకుండా బారికేడింగ్ బాగా వేయాలని, ఎక్కడికక్కడ ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేయాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం పక్కాగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. వీఐపీల వాహనాల పార్కింగ్, సాధారణ ప్రజల వాహనాల పార్కింగ్ నిమిత్తం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వీఐపీ సీటింగ్, పాసుల జారీ ఇతర ప్రక్రియలను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో ఆయనతో పాటు జీవీఎంసీ, వీఎంఆర్డీఏ కమిషనర్లు పి. సంపత్ కుమార్, కె.ఎస్. విశ్వనాథన్, నేవీ అధికారులు హ్యాపీ మోహన్, వై.కె. కిషోర్, మనోజ్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇరుసుమండ సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు





అంబాజీపేట (అరుణ ప్రభ న్యూస్) : అంబాజీపేట మండలం ఇరుసుమండ సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియంస్కూల్లో క్రిస్మస్, కిడ్స్ వరల్డ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవరెంట్, ఫాదర్ ఆరోగ్య స్వామి, లయోలా పాఠశాల కరస్పాండెంట్ అమలాపురం, ఈ విచ్చేశారు, ఈ కార్యక్రమంలో ఎల్కేజీ యూకేజీ మొదటి తరగతి రెండవ తరగతి పిల్లలు నృత్య ప్రదర్శనలతో అలరించినారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ రెనీ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సునిమోల్, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ హన్సి అబ్రహం, సిస్టర్ జ్యోతి, సిస్టర్ అబిషా, పాఠశాల ఉపాధ్యాయులు, ఏ భీమశంకరం, కే రవీందర్, జి వెంకటేశ్వర్లు, ఎన్ సత్యానందరావు, జి అనూష, బి ప్రసన్న కుమారి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబాజీపేటలోమాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఘనంగా......జన్మదిన వేడుకలు



అంబాజీపేట(అరుణ ప్రభ న్యూస్) : అంబాజీపేట బస్టాండ్ వద్ద వున్న వై.ఎస్.అర్ విగ్రహం నందు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డిజన్మదిన వేడుకలు లో పాల్గొన్న,పాముల రాజేశ్వారి దేవి, నెలపూడి స్టలీన్ , మందపాటి కిరణ్ కుమార్, దోమ్మేటి వెంకటేశ్వరావు , పేరి కామేశ్వరావు ,మట్టపర్తి శెట్టి, మైల అనందరావు , కోర్లపాటి కోటబాబు , పేరి శ్రీను, ఉండుర్తి నాగబాబు , ముత్తబత్తుల ప్రశాంత్ , సుధాబత్తుల రాము, చిల్లే ధనరాజు , దోమ్మేటి సత్యమోహన్ , కుడిపూడి సత్తిబాబు , కోట బేబీరాణి , కుసిమె వెంకటేష్ , వానచర్ల దుర్గ పండు , అప్పన్న శ్రీను , గోసంగి బాబులు , దంగేటి సూర్యనారాయణ , గంటి శ్రీను , కొప్పిశెట్టి జ్యోతి కుమార్ , పితాని కాళీ , గోగి



శ్రీ రామ్మూర్తి , గుత్తుల వెంకటేశ్వరావు , గుబ్బల మహేష్ , గోసంగి శ్రీను , గుత్తులు రమణ , తనికేళ్ల మాణిబాబు , కుడిపూడి శ్రీను , నేదునూరి యేసు , లూటుకుర్తి శ్రీనివాస్ , కడలి సత్యనారాయణ, వార చిట్టీ , కడలి సుబ్రహ్మణ్యం , మట్టపర్తి యజ్ఞం శ్రీ , మద్దింశెట్టి మల్లిబాబు , మట్టపర్తి హరి, వాకాపల్లి శ్రీను , పితాని శెట్టి, కాండ్రేగుల రెడ్డి ,వాసంశెట్టి వెంకన్న, కుంచె అర్జున్ , మట్టపర్తి బాలాజీ , కుసమ వరలక్ష్మి శ్రీను, చిట్టూరి రాధాబాయ్ , దంగేటి సూర్యనారాయణ , చింతపల్లి వెంకటేష్ రావు , దోమ్మేటి రాధా , కోట సత్తిబాబు గారు, కాండ్రేగుల శ్రీనివాస్ , జలం శ్రీను, వక్కలంక రాధాకృష్ణ , కూరాకుల వెంకయ్య , నెల్లి సత్యనారాయణ , రాయుడు మీరియ్య, కొప్పిశెట్టి సత్తిబాబు, ఉండిర్తి ఆనంద్ బాబు, సిత్రపు సుబ్బారావు , గోసంగి సత్యనారాయణ , అందె మూర్తి , మట్టపర్తి ఎం.అర్.ఎస్ ,జకిర్ , బొర్ర రమేష్ గారు, పల్లి రమేష్ గారు, రవివర్మ , సిద్దని పాలపురాజు , సిద్ధబత్తుల శ్రీనుగారు, గోగి మురళి , కుడిపూడి ప్రభాకర్ , కొల్లి శ్రీనుగారు, చప్పిడి రామక్రిష్ణ , కుడిపూడి సత్తిబాబు , చింత రాజేంద్ర గారు, పిల్లి శ్రీను, పిల్లి చినబాబు, కాండ్రేగుల తాతారావు, ఉప్పి సాయిబాబు , వడ్లమాని సుందయ్య , మట్టపర్తి నాగరాజు , నాగబాత్తుల గోవిందు రాజు, బొంతు భాస్కర్ , సరేళ్ళ బుజ్జిబాబు , నాగబత్తుల వెంకట్రావ్ , వాసంశెట్టి నాగేశ్వరావు , సాదనాల కేశ్వరావ్ , కొల్లి సతీష్ , కుసుమ సుధాకర్ గారు, వాసంశెట్టి ప్రసాద్ , చోడే యేసు , కాటంరెడ్డి శ్రీను, నక్క సత్తియ్యా ,నాగబత్తుల దిగుమర్తి దుర్గారావు ,అమలాదాస్ దుర్గారావు శ్రీను, గోసంగి కుమార్ స్వామి, బీర సురేష్, మట్టపర్తి రాంప్రసాద్, కోట శ్రీను, కుసమ ఆనందరాజు, చిల్లే శ్రీనివాష్, నక్క ఫణి, దేవరపల్లి రవీంద్ర మాకే లోవరాజు , దేవర పల్లి గౌతమ్, బాలు, పులిదిండి పండు, జల్లి గణపతి, దోమ్మేటి కిరణ్,నాగబాత్తుల శశి, చప్పిడి పండు, సిర సుబ్బు, కోట గోపి, పితాని మహేష్, మాదే నాగరాజు, మరే నాని, ముత్తబతుల వినయ్, విప్పర్తి లోహిత్, దేవరపల్లి నాని తదితర నాయకులు కార్యకర్తలు పాల్గున్నార

## డిసెంబర్ 21 అంతర్జాతీయ మొట్ట మొదటి ధ్యాన దినోత్సవం సందర్భంగా ధ్యానం ప్రపంచశాంతికి దీప స్తంభం

(అరుణ ప్రభ న్యూస్
) :
ధ్యానం ప్రపంచ
దేశాల
మధ్య సామరస్యం
పెంచి
శాంతి కరుణ
కారుణ్యత
ఇచ్చి పుచ్చుకునే
మనస్తత్వాన్ని
పెంచుతుంది

ధ్యానం దేశాల మధ్య
యుద్ధాలు ప్రకృతి
సంక్షోభాల
నివారణలో
బహుముఖ పాత్ర
పోషిస్తుంది

ధ్యానం శాంతి కరుణ
ఐక్యత సాధనకు
శక్తివంతమైన
సాధనం.
ధ్యానం సమాజంలో
సామరస్యం మానవ
చైతన్యం స్థిరమైన
ప్రపంచాన్ని
నిర్మిస్తుంది

మనిషి శారీరక
మానసిక ఆరోగ్యంలో
గుణాత్మక మార్పులు
తెస్తుంది
ధ్యానం ఆత్మను
పరిపోషిస్తుంది

మనసుకు ప్రశాంతత
ఆధునిక ప్రపంచ
సవాళ్లకు పరిష్కారం
మానసిక ఒత్తిడి
హింసను తగ్గిస్తుంది
సంఘర్షణలకు
పరిష్కారం
చూపిస్తుంది.

సమాజంలో క్షీణిస్తున్న
విశ్వాసం పరస్పర
సంబంధాలను
మెరుగు పరుస్తుంది

ధ్యానం మనిషిలో
సానుకూల భావాలు
పెరిగి అవగాహన
చైతన్యం ఆత్మనిర్భరత
ఆవిష్కరించబడుతుం
ది
వ్యసనాలతో పోరాడే
శక్తిని ఇస్తుంది
ఆధునిక సామాజిక
సమస్యలకు
పరిష్కారం
చూపుతుంది

ధ్యానంతో మనసుకు
స్పష్టత భావావేశాల
నియంత్రణ
ఆటుపోట్లను
తట్టుకునే శక్తి
ఇనుమడిస్తుంది

సామాజిక
సామరస్యం
ఆత్రుత ఆందోళనకు
ధ్యానం మంచి
మందు
మెరుగైన మానసిక
ఆరోగ్యం సమతౌల్య
జీవనశైలి సానుకూల
మానసిక స్థితి
ఆరోగ్యకరమైన నిద్ర
జ్ఞాపక శక్తి పెంచి
చిత్త వైకల్యాన్ని
తగ్గిస్తుంది

నేటి ఆధునిక
ప్రపంచ
సవాళ్లను పరిష్కరించే
ఆయుధం ధ్యానం

ధ్యానం ప్రపంచ
శాంతికి
దీపస్థంభంగా
నిలుస్తుంది
ధ్యానం వసుదైక
కుటుంబ
నిర్మాణానికి
ఆలంభన
కావాలి .

(ఐక్యరాజ్యసమితి
'డిసెంబర్ 21వ'
తేదీని 'అంతర్జాతీయ
మొదటి "ధ్యాన
దినోత్సవంగా"
ప్రకటించిన
సందర్భంగా రాసిన
కవిత)

నేదునూరి కనకయ్య
1)అధ్యక్షులు
తెలంగాణ ఎడ్యుకేషన్
ఫోరం
2)ఇంటర్నేషనల్
'వాకర్స్%d%
లాఫింగ్ క్లబ్'
కరీంనగర్
మాజీ 'కార్యదర్శి
3)ఎ'బిసి లాఫింగ్
క్లబ్'
అత్తాపూర్ యోగా'
మెడిటేషన్ సెంటర్
సభ్యులు
హైదరాబాద్జి
9440245771



## డిసెంబర్ 21 అంతర్జాతీయ మొట్ట మొదటి ధ్యాన దినోత్సవం సందర్భంగా ధ్యానం ప్రపంచశాంతికి దీప స్తంభం



(అరుణ ప్రభ న్యూస్ ) : ఉరుకుల పరుగుల జీవితంలో మనిషికి ప్రశాంతతను చేకూర్చే ఆయుధం ధ్యానం. ధ్యానం యుద్ధాల నివారణ ధ్యానం ప్రపంచ దేశాల మధ్య సామరస్యం పెంచి యుద్ధాలు ప్రకృతి సంక్షోభాల నివారణలో బహుముఖ పాత్ర పోషిస్తుంది. ధ్యానం శాంతి ధ్యానం శాంతి కరుణ ఐక్యత పరోపకారం సహకారం సహనం పెంచి పోషించడంలో శక్తివంతమైన సాధనం. ధ్యానం గొప్ప ఆయుధం సమాజంలో సామరస్యం సంఘీభావం సమతా మమత మానవ చైతన్యంకలిగించి స్థిరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి ధ్యానంగొప్పఆయుధం. గుణాత్మక మార్పులు ధ్యానం మనిషి శారీరక మానసిక ఆరోగ్యంలో గుణాత్మక మార్పులు తెస్తుంది. ఆధునిక ప్రపంచ సవాళ్లకు పరిష్కారం ధ్యానం శాంతి సామరస్యం ఆత్మను పరిపోషిస్తుంది . మనసుకు ప్రశాంతతను ఇస్తుంది.ఆధునిక ప్రపంచ సవాళ్లకు పరిష్కారం చూపిస్తుంది. ధ్యానం బిసవాళ్లకు పరిష్కారం ధ్యానం మానసిక ఒత్తిడి హింసను తగ్గిస్తుంది. సంఘర్షణలకు పరిష్కారం చూపిస్తుంది. సమాజంలో క్షీణిస్తున్న మానవీయ విలువలు విశ్వాసం పరస్పర సంబంధాలను మెరుగు పరుస్తుంది. ఆధునిక సాంకేతిక 'సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ధ్యానం మనసుకు స్పష్టత భావావేశాల నియంత్రణ జరిగి ధ్యానంతో ఆటుపోట్లను తట్టుకునేశక్తిపెరుగుతుంది . ధ్యానం వివిధ సామాజిక సామరస్యం ఆత్రుత ఆందోళనకు ధ్యానము దివ్య ఔషధం. మెరుగైన మానసిక ఆరోగ్య జీవనశైలి ఏర్పడుతుంది. ధ్యానంతో సానుకూల మానసిక స్థితి ఆరోగ్యకరమైన నిద్రశక్తిని పెంచుతుంది. చిత్తవైకల్యం తగ్గిస్తుంది. ధ్యానం ఆధునిక ప్రపంచ సవాలను పరిష్కరించే ఆయుధం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో కళాశాలల్లో ధ్యానం ను పాఠ్యాంశంగా చేర్చి యువతలో మనో నిబ్బరం ఆత్మస్థైర్యాన్ని పెంచి పోషించే విద్య ప్రణాళికలు అమలు చెయ్యాలి. ధ్యానంతో హింసా రహిత సమాజ నిర్మాణంలో స్వచ్ఛంద సంస్థలు మహిళా సంఘాలు మీడియా క్రియా శీలక ? పాత్ర పోషించాలి.

నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కరీంనగర్9440245771

## ఆస్ట్రేలియా తెలుగు మహిళల అంతర్జాతీయ చీరల దినోత్సవం హంగామా



(అరుణ ప్రభ న్యూస్ ) : ఆస్ట్రేలియా రాజధాని క్యాన్‌బెర్రా నగరంలోని హయత్ హోటల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ చీరల దినోత్సవంలో భారత దేశ సంతతికి చెందిన మహిళలు అందమైన చీర కట్టుతో వేదికను సుసంపన్నం చేయడం విశేషం. ఆ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి జానకి కెప్టెన్ డా: బుర్ర మధుసూదన్ రెడ్డి దంపతులు హాజరై భారతీయ మహిళ కే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చీరలు ప్రపంచవ్యాప్త మహిళా లోకానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, పాశ్చాత్య మహిళలు సహితం భారతీయ చీరలు ధరించడానికి ఉత్సాహం చూపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13 ఏండ్ల అభిషా రెడ్డికి తొలి సారి నూతన చీరను ధరింపజేసి "అంతర్జాతీయ చీరల దినోత్సవానికి వన్నెతేవడం సంతోషదాయకమని ముఖ్య అతిథులు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వయస్సుల మహిళామణులు తనకు ఇష్టమైన చీరలు ధరించి వేదికపై మెరుపు ప్రదర్శనలు ఇవ్వడం, వారి ఉత్సాహాన్ని చూసి పురుషులు చప్పట్ల దువ్వట్లు కప్పడం జరిగింది. డిజిటల్ యుగంలో భారతీయ సంస్కృతి సంప్రదాయాలు మరుగున పడుతున్న వేళ ఆస్ట్రేలియాలో స్థిరపడిన కుటుంబాలు మన పండుగలు, మన వైన కట్టు బొట్టులను కొనసాగించడం హర్షదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్యాన్‌బెర్రా నగర తెలుగు కుటుంబాలు పాల్గొని వీరిల ఉత్సాహానికి రంగులు అద్దారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు శ్రావణి అభిలాష్ రెడ్డి, సుధా రమణి, అవంతి ప్రేమ్, ప్రశాంతి సతీష్‌లతో పాటు పలు కుటుంబ సభ్యులు పాల్గొని చీరల్లో మెరిసి పోయారు.

# గణితశాస్త్ర బాల మేధావి శ్రీనివాస రామానుజన్

(22 డిసెంబర్ : "జాతీయ గణితశాస్త్ర దినోత్సవం" సందర్భంగా)

(అరుణ ప్రభ న్యూస్ ) : భారతీయ గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ 125వ జయంతి సందర్భంగా 2012లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటనకు స్పందనగా ప్రతి ఏట 22 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా విద్యాలయాలు, యూనివర్సిటీలు, పౌరసమాజం ఘనంగా "జాతీయ గణితశాస్త్ర దినోత్సవం (నేషనల్ మ్యాథమాటిక్స్ డే)" నిర్వహించడం కొనసాగుతున్నది. మానవ జీవన విధానంతో పాటు శాస్త్రసాంకేతిక అభివృద్ధికి గణితశాస్త్రం నిర్వహిస్తున్న పాత్రను ప్రచారం చేయడం, యువతతో పాటు విద్యార్థిలోకంలో రామానుజన్ స్ఫూర్తిని రగల్చడానికి జాతీయ గణితశాస్త్ర దినం దోహదపడే విధంగా నిర్వహించడం జరుగుతోంది. అతి క్లిష్టమైన సంఖ్య సిద్ధాంతం, అనంత శ్రేణులు, కంటిన్యూడ్ ఫ్రాక్షన్, పార్టీషన్ థియరీ, రామానుజన్ నెంబర్ లాంటి పలు గణిత సూత్రాలను ప్రతిపాదించిన శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభకు ప్రపంచ గణిత శాస్త్రవేత్తలు సహితం తమ అంగీకారాన్ని తెలపడంతో భారతీయులందరికీ గర్వకారణం. ఉన్నత పాఠశాల విద్యను సహితం చక్కగా అభ్యసించని బాల గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చూపిన గణిత ప్రతిభ మన్నిట్ల ఆశ్చర్యానికి గురి చేస్తున్నది.

బాల మేధావి రామానుజన్:

22 డిసెంబర్ 1887న నేటి తమిళ నాడు ఈరోడ్ పట్టణంలోని తమిళ అయ్యంగార్ బ్రాహ్మణ కుటుంబంలో కమలతమ్మాళ్ - కుప్పుస్వామి దంపతులకు జన్మించిన శ్రీనివాస రామానుజన్ చిన్నతనం నుంచే స్వయం-శిక్షణతో గణితంలో రాణించడం జరిగింది. పాఠశాల విద్యను కూడా ఒక పద్ధతిలో అభ్యసించక పోవడం, ఇతర సబ్జెక్టుల్లో మక్కువ చూపకపోవడంతో ఎలాంటి పట్టా పొందలేక పోయారు. తన 11వ ఏట నుంచే త్రికోణమితి, జ్యామితి లాంటి గణిత అంశాల్లోఅత్యంత ప్రతిభ కనబర్చుతూ పలు గణిత ప్రతిపాదనలు చేస్తూ అనేక గుర్తింపులు పొందడం జరిగింది. మద్రాస్ యూనివర్సిటీ నుంచి స్కాలర్షిప్ పొందిన రామానుజన్ ఇతర సబ్జెక్టుల్లో ఆసక్తి చూపకపోవడంతో డిగ్రీ పొందలేకపోయారు. 1911లో ఇండియన్ మ్యాథ్స్ జర్నల్‌లో పరిశోధన వ్యాసాన్ని సమర్పించినా రామానుజన్ ప్రపంచ గణిత మేధావుల దృష్టిని ఆకర్షించలేకపోయారు.

ఇంగ్లాండ్‌లో రామానుజన్ పరిశోధనలు:

1913లో బ్రిటిష్ గణిత శాస్త్రవేత్త జిహెచ్ హార్డీ దృష్టిని ఆకర్షించిన శ్రీనివాసన్ రామానుజన్ కేంబ్రిడ్జ్ ట్రినిటీ కళాశాల స్కాలర్షిప్‌ను పొంది 1914లో ఇంగ్లాండ్‌కు చేరి హార్డీతో కలిసి గణిత పరిశోధనలు చేయడం ప్రారంభించాడు. తాను ప్రతిపాదించిన గణితశాస్త్ర సిద్ధాంతాలు పలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం కావడం, 1918లో రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ సభ్యత్వం పొందడం జరిగింది. 1917లో టీబీ సోకడం, అనారోగ్యాల పాలుకావడంతో 1919లో భారత్‌కు తిరిగి వచ్చారు. తన 32వ ఏట 26 ఏప్రిల్ 1920 రోజు తుది శ్వాస విడిచిన రామానుజన్ రాసిన మూడు నోట్‌బుక్స్‌లో ప్రతిపాదితమయిన పలు గణిత అంశాలు నేటికీ శాస్త్రవేత్తలకు నేటికీ కొరకరాని కొయ్యలుగానే మిగిలిపోయాయి. రామానుజన్ 137వ జన్మదిన వేడుకల శుభవేళ నేడు సమస్త భారత పౌర సమాజంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత గణితవేత్తలు సహితం శ్రీనివాసన్ ప్రతిభకు సలాంలు కొడుతున్నారు. మూడు దశాబ్దాల కొద్ది కాలం పాటు మాత్రమే జీవించిన రామానుజన్ ప్రపంచ గణితశాస్త్ర పేజీల్లో సుస్థిర స్థానాన్ని పదిల పరుచుకొని ప్రపంచ యువతకు మార్గదర్శకులుగా, గణితశాస్త్ర అధ్యయనశీలురకు కూడా దేదీప్యమాన దారి దీపంగా నిలుస్తున్నారు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037



## శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

### హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి



(అరుణ ప్రభ న్యూస్ ) : ౦%చీ+=×%లిహబ్సిగూడ లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. ఉప్పల్ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి దేవాలయ కమిటీ (ధర్మకర్తలకు ) శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలుగా బిక్కుమళ్ల లింగంజయ్య గుప్తా గారు,ఈగ అంగనేయులు,తుమ్మల దేవి రెడ్డి ,గడ్డం లక్ష్మ రెడ్డి ,అమరేశ్వరి గారు ,గరిక రాజేశ్వరి గారు ,భూసం రఘునాథ్ రెడ్డి ,మధన్ గౌడ్ ,ఎడ్ల అంజయ్య గారు ,ధర్మేందర్ నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఈట వెంకన్న గారు ,ఫౌండర్ ట్రస్టీ లక్ష్మి నారాయణ ,వెంకట్ రెడ్డి ,నాగయ్య ,నర్సిములు ,అంజయ్య ,దేవాలయ అర్చకులు రవి శర్మ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంఠి ఆగి రెడ్డి గారు,బొమ్మెనపల్లి సుధాకర్ రెడ్డి ,నల్ల రాజ్ రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్ ,రఘుపతి రెడ్డి ,తెల్లూ మోహన్ రెడ్డి ,ఆకారపు అరుణ్ ,లింగంపల్లి రామకృష్ణ ,శాశిరేఖర్ రాజేష్ ,రఫీక్ ,లూకాస్ ,గరిక సుధాకర్ ,ఆగం రెడ్డి ,పేట మురళి ముదిరాజ్ ,విపిన్ అగర్వాల్ ,రాజేష్ ముదిరాజ్ ,బాకారం లక్ష్మణ్ ,పెద్ది శ్రీనివాస్ గుప్తా ,విట్టల్ నాయక్ ,కిట్టు ,పోశికంటి నాగరాజ్ ,విజయ్ ,శివరాజ్ మాదిగ ,సోమ్ జంగయ్య ,భాస్కర్ రెడ్డి ,నల్ల ప్రభాకర్ రెడ్డి ,మంద మురళీకృష్ణ రెడ్డి ,చింతల బాబు ,రాజేందర్ రెడ్డి ,అమర్ ,సత్యం ,మహంకాళి రాజు ,అలుగుల అనిల్ ,రమేష్ నాయక్ ,జనగాం రామకృష్ణ ,వేముల నర్సింహా రెడ్డి ,హనుమంత్ ,రాజన్న ,రాఘవేందర్ ,కిషోర్ ,బోడిగా మల్లేష్ గౌడ్ ,పాలడుగు సంపత్ ,సంతోష్ గుప్తా ,సుశీల గారు ,గీత ,నర్సింహా రెడ్డి ,సిడి వెంకట్ ,పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి



నిజామాబాదు(అరుణ ప్రభ న్యూస్ ) : నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి తగిన నిధులు కేటాయించమని ఇటీవల అసెంబ్లీలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడిన విషయం తెలిసిందే, నియోజకవర్గ అభివృద్ధికి రావలసిన పెండింగ్ నిధులు %ఖటీ×జజ% ఫండ్ 60 కోట్లు, నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ 5 కోట్లు,స్పెషల్ ఫండ్ వంద కోట్లు వెంటనే విడుదల చేయాలని అలాగే నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుకై ముఖ్యమంత్రి ఛాంబర్ లో రేవంత్ రెడ్డి కి సీనియర్ శాసనసభ్యులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి తో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అర్బన్ నియోజకవర్గంలో రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు, ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమత్తులు, కొత్త రేషన్ కార్డ్స్ తదితర అంశాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఇందూర్ నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని పోవడానికి సిద్ధంగా ఉన్నానని, వివక్ష చూపకుండా అర్బన్ నియోజకవర్గానికి నిధులు వెంటనే విడుదల చేయాలని అర్బన్ ఎమ్మెల్యే గారు ముఖ్యమంత్రి కి విన్నవించుకున్నట్లు తెలిపారు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన నిధులు త్వరలో మంజూరు చేస్తాం అని సుదర్శన్ రెడ్డి సమక్షంలో మాట ఇవ్వడం జరిగిందని.

## బిజెపి సారపాక అధ్యక్షురాలుగా ఏనుగుల పద్మ, ఉపాధ్యక్షురాలుగా ఇంటూరి జ్యోతి ఎన్నిక!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సారపాక (అరుణ ప్రభ న్యూస్ ) : :- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాహాడ్ మండలం, సారపాక మేజర్ గ్రామ పంచాయతీ 212 బూత్ మెంబర్, బీజేపీ సీనియర్ నాయకురాలు, మాజీ వార్డ్ మెంబర్ ఏనుగుల పద్మ అధ్యక్షురాలుగా, ఉపాధ్యక్షురాలుగా ఇంటూరి జ్యోతిలను బీజేపీ కార్యకర్తలు ఎన్నుకుని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భూక్యా సీతారాం నాయక్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోత్ బాలునాయక్, మండల అధ్యక్షులు బీరక సాయి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి కోడెబోయిన రవి పటేల్, బీజేపీ మండల నాయకులు గనిబోయిన శ్రీను, ఇంటూరి వేణుగోపాల్ రెడ్డి, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల జూనియర్ కళాశాల యజమాన్యం ఆధ్వర్యంలో విజ్ఞాన విహారయాత్ర







సంగారెడ్డి జిల్లా(అరుణ ప్రభ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం నుండి ఉజ్వల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కూచి శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపల్ అమరేందర్ రెడ్డి యజ మాన్యం ఆధ్వర్యంలో. 21.12. 2024 ఉదయం శనివారం నాడు విజ్ఞాన విహారయాత్ర కు బయలుదేరిన కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు

## క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




నారాయణఖేడ్ నియోజకవర్గం (అరుణ ప్రభ న్యూస్ ) : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించు క్రిస్మస్ సెలబ్రేషన్ లో ముఖ్య అతిథులుగా హాజరైన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు అనంతరం ఎమ్మెల్యే గారు నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం అందరితో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నారాయణఖేడ్ ఆర్డీఓ అశోక్ చక్రవర్తి గారు మరియు వివిధ మండలాల %ఎతీ% లు మరియు ఉన్నతాధికారులు వారితోపాటు సామెల్,అమృత్, దేవదాస్,మరియు వివిధ గ్రామాల పాస్టర్ లు, మరియు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, తాహెర్ మండల అధ్యక్షులు,పండరి రెడ్డి,ముంతాజ్ సెట్,అర్జున్,మాజీ ఎంపీటీసీ లు శంకర్ ముదిరాజ్,నెహ్రూ నాయక్,కిషన్ నాయక్ ,శశయ్య,బందారి సాయిలు,జైరాజ్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు .

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి



(అరుణ ప్రభ న్యూస్ ) : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ కి చెందిన తస్లీర్ బేగం ఉమేర్ కు గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గారు వారితో బి రాజు. విష్ణువర్ధన్ రెడ్డి. సంగ్రామ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఫ్యాన్సీ టైలర్ ఓపెనింగ్ వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



(అరుణ ప్రభ న్యూస్ ) : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ చెందిన అప్పడు మహదేవ్ కు చెందిన ఫ్యాన్సీ టైలర్ ప్రారంభం వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గారు ముందుగా బాబు. మహదేవ్ కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో .నాయ కులు తదితరులు పాల్గొన్నారు

# ఫార్ములా-ఈ అక్రమ కేసులో హైకోర్టులో రేవంత్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ




**(అరుణ ప్రభ న్యూస్ ) :** మేడ్చల్ జిల్లా ఫార్ములా–ఈ అక్రమ కేసులో హైకోర్టులో రేవంత్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ ఎలాంటి నేరపూరితమైన చర్య లేకున్నా అవినీతి నిరోధక చట్టం 13(1)(%ఖ%) సెక్షన్ కింద కేసు నమోదు. కేటీఆర్ ని డిసెంబర్ 30వ తేదీ వరకు అరెస్ట్ చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన హైకోర్టుఫార్ములా–ఈ కేస్ రాజకీయ ప్రేరేపితమైనది. చాలా లూప్‌హోల్స్ ఉన్నాయి. ప్రముఖ సీనియర్ న్యాయవాది సీఏ సుందరం డిసెంబర్ 18న సాయంత్రం 5.30కు ఏసీబీ కేసు నమోదైతే.. డిసెంబర్ 19న ఎఫ్ఐఆర్ ఫైల్ అయ్యింది. ఎటువంటి ప్రాథమిక విచారణ చేయకుండానే.. కేవలం ఒక్క రోజులోనే ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు అనే అంశాన్ని లేవనెత్తిన న్యాయవాది సుందరం. ఎఫ్ఐఆర్ ఫైల్ చేసేముందు సరిగ్గా విచారించకుండానే సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు అని ఎత్తిచూపిన కేటీఆర్ తరఫు న్యాయవాది. ఎలాంటి నేరపూరితమైన చర్య లేకుండా అవినీతి నిరోధక చట్టం 13(1) సెక్షన్ కింద అసలు కేసు ఎలా నమోదు చేశారు అని ప్రశ్నించిన సుందరం. ఫార్ములా–ఈ రేస్ నిర్వహించడం సరైనదా కాదా అనే నిర్ణయాన్ని కొత్త (కాంగ్రెస్) ప్రభుత్వం తీసుకోవచ్చు.. కాని అవినీతి నిరోధక చట్టం 13(1) సెక్షన్ కింద కేసు నమోదు చేయడానికి ఆస్కారమే లేదు.

# శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశం..

మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు

బాపూజీ నగర్ లో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు



మణుగూరు **(అరుణ ప్రభ న్యూస్ ) :** : శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశంమ ని,మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావుఅన్నారు. శనివారం బాపూ జీ నగర్ లోని ఆయన స్వగృహం లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. క్రీస్తు జనన సన్నిదేశాన్ని చాటే, పశువుల పాక ఆయన జన్మించినట్లు చాటిన నక్షత్రం తో పాటు రంగురంగుల విద్యుద్దీపాలను ఏర్పాటు చేశా రు.ముందుగా క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించు కొని దేవుని కుమారునిజన్మదినం లోక రక్షకునికి ఆత్మీయ స్వాగతం పలికారు. పశు వుల పాకలో బాల ఏసు కీర్తనలు నిర్వహించారు. పరిశుద్ధ గ్రంథము బైబిల్ వాక్యాల గ్రంథ పఠనం చేసారు . ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సంద ర్భంగా పాస్టర్లు దేవిడ్ , ఇసాక్, పరంజ్యోతి, గ్రేస్ మిషన్ స్కూల్ ఇన్చార్జి పుల్లారావు, శిరీష, సామెల్ ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. అనంరం తిరుమలరావు మాట్లాడు తూ..ఏసుక్రీస్తు విశ్వ మానవాళికి జ్ఞానము, సూక్తు లతో మంచి మార్గాన్ని ప్రబోధించా డని, ప్రపంచానికి శాంతి, ప్రేమ పూర్వక జీవన మార్గాన్ని ఉపదేశించాడన్నారు. మనుషుల్లో దేవుడిగా జన్మించి మానవత్వపు పరిణామాలను విశ్వవ్యాప్తం చేశాడన్నారు.నిన్ను వలె నీ పొరు గువారినిప్రేమించాలంటూ ప్రేమ తత్వాన్ని లోకానికి పరిచయం చేసి సర్వమానవాళినీ పాపం నుంచి విముక్తి కల్పించడానికి శిలువపై తననుతానుఆర్పించు కున్న దైవ కుమారుడు ఏసుక్రీస్తు అని తెలిపారు. లోకరక్షకునిగా ఆందరికీ సత్య మార్గాన్ని ప్రబోధిం చిన ఆయన జన్మదినంగా ఆచ రించే క్రిస్మస్ వేడుకలు జరుపుకో వడం సంతోషంగా ఉందన్నారు. ఏ మతం అయినా విశ్వ శాంతినే కోరుతుందన్నారు. శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశం కాగా, సకల జనులూ సంయ మనంతో కలిసిమెలిసి ఉండాలన్న క్రీస్తు బోధనలు మానవాళికి ఆచ రణీయమన్నారు. ఈ సందేశ కర్య క్రమంలో దైవ సెవకులు నేహాన్య, ఆనంద్, బోయిల్ల రమణయ్య, చేపల మడుగు అంజయ్య, గం గాధర్ మహారాజు, పి. రాజు, కే. వేణు తో పాటు అనేక మంది క్రీస్తు ప్రభోదకులు పాల్గొన్నారు.

# 132kv కండ్లకోయ్య ఉపకేంద్రం నందు ఎమర్జెన్సీ వర్క్ మీద విద్యుత్ సరఫరా నీలిపివేయుట జరుగును

లైన్ మెన్ శ్రీనివాస్ రెడ్డి



**(అరుణ ప్రభ న్యూస్ ) :** మేడ్చల్ జిల్లా మేడ్చల్ ఆదివారం రోజున 22/12/2024 నాడు ఉదయం 9:00గం నుండి మధ్యాహ్నం 2:00గం వరకు 132kv కండ్లకోయ్య ఉపకేంద్రం నందు ఎమర్జెన్సీ వర్క్ మీద విద్యుత్ సరఫరా నీలిపివేయుట జరుగును ఈ మరమ్మతు కారణం గా పూడూరు 33/11%kvఉపకేంద్రం మరియు 33/11 కిష్టాపూర్ ఉపకేంద్రం మరియు 33/11kvమీడి సిటీ, 33/11 kv మేడ్చల్, 33/11 %ఖం% మేడ్చల్ టౌన్ ఉపకేంద్రం మరియు మేడ్చల్ రూరల్ మండలం కీ విద్యుత్ అంతరాయం కలుగును కాబట్టి ప్రజలు మరియు ఇండస్ట్రీ వాళ్ళు ఇట్టి విషయాన్ని గమనించి మాకు సహకరించగలరని మనవి చేస్తున్నాం మరియు ముందుగా మీకు తెలియపరుస్తున్నాము ఇట్లు విద్యుత్ శాఖ ఏఈ మేడ్చల్.

# జనసేన క్రియాశీలక సభ్యుడికి 5 లక్షల ఆర్థిక సాయం



మునుగోడు**(అరుణ ప్రభ న్యూస్ ) :** మునుగోడు నియోజక వర్గం నారాయణపురం వాసి జనసేన క్రియాశీలక సభ్యుడు గంగపురం వెంకటేష్ గౌడ్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జి శంకర్ గౌడ్, మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి గోకుల రవిందర్ రెడ్డి శనివారం పరామర్శించి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ ప్రమాద బీమా 5 లక్షల చెక్కును వెంకటేష్ కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో శివారెడ్డి, రాజు నాయక్, లింగస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అపహాస్యం.పాలైన విజయ దివాస్

# భారత సైనికుల త్యాగాలు ప్రజలపై పన్నుల భారాలు



**(అరుణ ప్రభ న్యూస్ ) :** అరుణ ప్రభ న్యూస్ : మేడ్చల్ జిల్లా స్టాఫ్ రిపోర్ట్ యం. మహిపాల్ రెడ్డి, జర్నలిస్ట్. నాటి పాకిస్తాన్ దేశంలో అంతర్భాగంగా వున్న నాటి తూర్పు పాకిస్తాన్ మరియు నాడు ప్రధాన భూభాగంగా(పశ్చిమ పాకిస్తాన్)వున్న నేటి పాకిస్తాన్ లు రెండూ అంతర్యుద్ధంతో అల్లకల్లోలంగా వున్న వాటిని వాటి మానాన వాటిని వదిలేయకుండా నాడు 1971 లో ప్రధాన మంత్రిగా వున్న ఇందిరా గాంధీ కేవలం కాంగ్రెస్ పార్టీలోని తన ప్రత్యర్థుల బలహీనపరిచి తన స్థానాన్ని పటిష్టపర్చునేందుకు మరియు తన స్వంత కీర్తిప్రతిష్టల కోసం ఆ రెంటి మధ్య మధ్య వేలుపెట్టి, ఇలా అందరి దృష్టి మరల్చేందుకు నేరుగా మన భారత సైన్యాన్ని రంగంలోకి దించి, మన 17,000 మంది సైనికుల ప్రాణాల్ని బలిపెట్టడమే కాకుండా ఆ తూర్పు పాకిస్తానులోని కోటి మందికి ఆహారంకు... దుస్తులకు, వసతులకు మన దేశం అప్పుడు పెట్టిన ఖర్చు వేల కోట్లు... ఇక దానికి ఆ యుద్ధపు వ్యయం అదనం. అప్పుడే అందుకు మన దేశానికి అయిన వ్యయం మొత్తం అక్షరాల 26 వేల కోట్లు. అదే ఈనాడది లక్షల కోట్లు. ఇకంతే కాకుండా మన దేశ ప్రజలు మొత్తం బీదా బిక్కి... ధనవంతుడు... అనే తేడా లేకుండా అన్ని వినియోగ వస్తువులపై చివరికి బస్సు టికెట్లు, పోస్టల్ సేవలు, సినిమా టికెట్లు ఇలా అన్నింటిపై 35% చొప్పున మనందరి నుండి ముక్కు పిండి "%ాఖ=–జనాూ=+జు%" పేర వసూలు చేసింది నాటి ఇందిరా గాంధీ నాయకత్వంలోని ప్రభుత్వం అదీ కేవలం తన స్వలాభం కోసం మాత్రమే. అలా అన్ని వ్యయప్రయాసలతో... ప్రాణనష్టంతో ప్రధాన పాకిస్తాన్ దేశంతో అప్పుడు మన దేశం యుద్ధం చేసి, నాటి ప్రధాన పాకిస్తాన్ నుండి తూర్పు పాకిస్తానును విడగొట్టి, నాడు "బంగ్లాదేశ్" దేశాన్ని ఏర్పాటు చేస్తే, ఇవ్వాళ్ల అదే బంగ్లాదేశ్ అనే దేశానికి మన దేశం పనికి రానిదైంది... ఓ శత్రుదేశమయ్యింది. ఇకదే ఆనాడు మన దేశం ఏ పాకిస్తాన్ దేశం చెర నుండి వాళ్ళను విపించామో అదే పాకిస్తాన్ దేశం ఇవ్వాళ్ల వాళ్లకు ఆప్తదేశమైంది. అంటే ఇక దీన్ని బట్టి నాడు ఇందిరా గాంధీ చేసింది ఎంత తెలివి తక్కువ పనినో... ఎంతగా ముందుచూపు లేని పనినో.... అలాగే కేవలం తన స్వంత ప్రయోజనాల కోసం ఎంత మంది మన సైనికుల ప్రాణాల్ని బలి చేసిందో... ఆ యుద్దానికైన వ్యయాన్ని మన దేశ ప్రజలు నుండి ఎలా ముక్కు పిండి ఎంత వసూలు చేసిందో పైన చెప్పుకున్నాం. ఇక ఇదంతా ఒక ఎత్తైతే... మనది కాని యుద్దాన్ని చేసి, ప్రాణాలు కోల్పోయిన 17,000 సైనికుల కుటుంబాలు ఎంత క్షోభ పడ్డాయో... ఆ కుటుంబాలు ఎంత కోల్పాయో ఒకసారి ఆలోచించాలి. ఇకింతా చేస్తే ఇవ్వాళ్ల రెంటికి చెడ్డ కాదు... అన్నిటికి చెడ్డ తెలివితక్కువ వాళ్ళమవడమే కాకుండా, ఎవడి కోసం... ఎవడితో యుద్ధం చేస్తే, ఇకివ్వాళ్ల అదే వాళ్లిద్దరూ కల్సిపోయి మన దేశాన్ని పిచ్చిదాన్ని చేయలేదా !? ఇక ఇక్కడ ఇంకో అత్యంత ప్రధాన మరియు గమనార్హమైన విషయమేంటంటే, అలా ఆ యుద్ధంలో పాకిస్తాన్ దేశాన్ని ఓడించడం మరియు తమ దేశాన్ని విడగొట్టి బంగ్లాదేశ్ అనే కొత్త దేశాన్ని ఏర్పాటు చేయడంతో... ఇక నేరుగా మన దేశంతో యుద్ధం చేసి తాము గెలవలేమని నిశ్చయానికొచ్చిన పాకిస్తాన్ దేశం... తనకు జరిగిన అవమానాన్ని దిగమింగుకొని అప్పటి నుండి తన పంథా... ప్రణాళిక మార్చుకొని పగతో... ప్రతీకారంతో రగిలిపోయి... ఇకప్పటి నుండి మన దేశంలో "ఉగ్రవాదం"కు ఊపిరి పోసింది ఇక్కడ మన దేశంలో పాకిస్తాన్ ప్రేమికులతో. అలా 1970 దశకం చివర్లో మన దేశంలో "పాకిస్తాన్ ప్రేరిత ఉగ్రవాదం" మొగ్గతొడిగి, 50ం సంవత్సరాలుగా అదింకా ఇప్పటికీ మన దేశానికి పెద్ద నష్టం చేస్తూనే వుంది. వేర్పాటువాద "ఖలీస్తాన్" ఉద్యమానికి పాకిస్తాన్ ఊపిరి పోసింది... ఇంకా ఇప్పటికీ దాన్ని ఎగదోస్తున్నది కూడా బంగ్లాదేశ్ ఏర్పాటుకు ప్రతీకారంగానే అని మరువద్దు. ఇక పాకిస్తాన్ ప్రేరిత ఆ ఉగ్రవాదంతో నేటి వరకు మన దేశం లక్షల మంది సైనిక/పోలీస్... తదితర భద్రతాదళాల్ని... పౌరుల్ని... ఆస్తుల్ని... కోల్పోయింది... ఇంకా ఇప్పటికీ కోల్పోతూనే వుంది. వారందరి ప్రాణనష్టంకు... ఆస్తులకు ప్రభుత్వాలు చెల్లించిన "%జుఇ–+తీఖు%" మరియు వివిధ రకాల భద్రతకు గాను మన దేశం ఇప్పటి వరకు చేసిన వ్యయం లక్షల కోట్లల్లో వుంటుంది. ఇక దీనంతటితో కుంటుపడ్డ అభివృద్ధిని కూడా లెక్కేస్తే, ఆ నష్టం పదింతలుగా ఉంటుంది. ఇదే ఉగ్రవాదం అనేది గనుక లేకుండా వుండుంటే, మన దేశం వచ్చే 2047 వరకు కాదు, నేటికే మన దేశం "అభివృద్ధి చెందిన దేశం" అయ్యేది. ఇక వాస్తవాలు ఇలా వుంటే, నాటి పాకిస్తాన్ సంక్షోభంలో వేలు పెట్టి, మన దేశానికి అవసరంలేని యుద్దాన్ని తెచ్చిన ఆ ఇందిరా గాంధీని... 'ఉక్కుమహిళ' అని... 'అపర కాళిక" అని ఆకాశానికి ఎత్తారు. ఇంకా ఇప్పటికీ ఎత్తుతూనే వున్నారు. ఇందిరా గాంధీ లోగుట్టు లోతులు. ఆ యుద్ధం పరిణామాలు అంచనా వేయలేని రాజకీయ అజ్ఞానులు. తన స్వంత సమస్యల్లో కొట్టుమిట్టాడే వాడు శత్రువుపై దృష్టి పెట్టేలేడు. పెట్టినా తన స్వంతఇంటి సమస్యలతో వాడితో గెలవలేడు. ఇకనాటి పాకిస్తాన్ అలాగే ఉండి, తూర్పుపాకిస్తాన్ అనేదినే బంగ్లాదేశ్ అనేదిగా ఏర్పడకుండా ఉండుంటే, ఆ పశ్చిమ పాకిస్తాన్ %డ% తూర్పు పాకిస్తాన్ లు వాళ్ళల్లో వాళ్ళే కొట్టుకు చచ్చేవారు. మన వైపు చూసే అవకాశం ఉండేది కాదు. కానీ ఇకెప్పుడైతే తూర్పు పాకిస్తాన్ అనేది తన నుండి శాశ్వతంగా విడిపడి దాని తలపై భారం పోయుందో, ఇకప్పటి నుండి పాకిస్తాన్ మన దేశంపై గురిపెట్టింది. మనకో గుదిబండగా మారింది.

**తెలివిగల వారెప్పుడు శత్రువు తలపై నుండి భారాన్ని దించరు. కానీ ఆ పని ఇందిరా గాంధీ చేసింది.**

**జై శ్రీరామ్ జై హింద్ జై భారత్ భారత్ మాతాకీ జై.**

మీ అరుణ ప్రభ స్టాఫ్ రిపోర్ట్,
యం. మహిపాల్ రెడ్డి, జర్నలిస్ట్.


# శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశం..


మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు.

బాపూజీ నగర్ లో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు.



పినపాక నియోజకవర్గం ప్రతినిధి **(అరుణ ప్రభ న్యూస్ ) :** శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశంమ ని,మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరా వుఅన్నారు. శనివారం బాపూ జీ నగర్ లోని ఆయన స్వగృహం లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. క్రీస్తు జనన సన్నిదేశాన్ని చాటే, పశువుల పాక ఆయన జన్మించినట్లు చాటిన నక్షత్రం తో పాటు రంగురంగుల విద్యుద్దీపాలను ఏర్పాటు చేశా రు.ముందుగా క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించు కొని దేవుని కుమారునిజన్మదినం లోక



రక్షకునికి ఆత్మీయ స్వాగతం పలికారు. పశువుల పాకలో బాల ఏసు కీర్తనలు నిర్వహించారు. పరిశుద్ధ గ్రంథము బైబిల్ వాక్యాల గ్రంథ పఠనం చేసారు . ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సంద ర్భంగా పాస్టర్లు దేవిడ్ , ఇసాక్, పరంజ్యోతి, గ్రేస్ మిషన్ స్కూల్ ఇన్చార్జి పుల్లారావు, శిరీష, సామెల్ ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. అనంరం తిరుమలరావు మాట్లాడు తూ..ఏసుక్రీస్తు విశ్వ మానవాళికి జ్ఞానము, సూక్తు లతో మంచి మార్గాన్ని ప్రబోధించాడని, ప్రపంచానికి శాంతి, ప్రేమ పూర్వక జీవన మార్గాన్ని ఉపదే శించాడన్నారు. మనుషుల్లో దేవుడిగా జన్మించి మానవత్వపు పరిణామాలను విశ్వవ్యాప్తం చేశాడన్నారు.నిన్ను వలె నీ పొరుగువారినిప్రేమించాలంటూ ప్రేమ తత్వాన్ని లోకానికి పరిచయం చేసి సర్వమానవాళినీ పాపం నుంచి విముక్తి కల్పించడానికి శిలువపై తననుతానుఆర్పించు కున్న దైవ కుమారుడు ఏసుక్రీస్తు అని తెలిపారు. లోకరక్షకునిగా ఆందరికీ సత్య మార్గాన్ని ప్రబోధిం చిన ఆయన జన్మదినంగా ఆచ రించే క్రిస్మస్ వేడుకలు జరుపుకో వడం సంతోషంగా ఉందన్నారు. ఏ మతం అయినా విశ్వ శాంతినే కోరుతుందన్నారు. శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశం కాగా, సకల జనులూ సంయ మనంతో కలిసిమెలిసి ఉండాలన్న క్రీస్తు బోధనలు మానవాళికి ఆచ రణీయమన్నారు. ఈ సందేశ కర్య క్రమంలో దైవ సెవకులు నేహాన్య, ఆనంద్, బోయిల్ల రమణయ్య, చేపల మడుగు అంజయ్య, గం గాధర్ మహారాజు, పి. రాజు, కే. వేణు తో పాటు అనేక మంది క్రీస్తు ప్రభోదకులు పాల్గొన్నారు..

# సికింద్రాబాద్, ప్యారడైస్, నుంచి మేడ్చల్ వరకు. మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రెండో ఫేస్ లో చేర్చాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

పాతూరి సుధాకర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు రాష్ట్ర బిజెపి నాయకులు.



**(అరుణ ప్రభ న్యూస్ ) :** మేడ్చల్ జిల్లా మేడ్చల్ హైదరాబాద్ మెట్రో %వీణ చీూ% రెడ్డి వారిని హైదరాబాద్ బేగంపేట్ లోని వారి కార్యాలయంలో కలవడం జరిగింది. సికింద్రాబాద్, ప్యారడైస్, నుంచి మేడ్చల్ వరకు. మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రెండో ఫేస్ లో చేర్చాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మేడ్చల్ ప్రాంతం ఉత్తర తెలంగాణ ముఖద్వారం 70% శాతం తెలంగాణ ప్రజలకు భూభాగానికి నివాస ప్రాంతమైన బోయినపల్లి నుంచి మేడ్చల్ పరిసర ప్రాంతాల్లో విద్యా ఉపాధి కోసం టాప్ 20 నుండి 30 లక్షల వరకు ప్రజలు నివసిస్తున్నారు నివసిస్తున్నారు. కొత్తగా మేడ్చల్ %ూ==% కండ్ల కోయలో లో ఐటీ పార్క్ కూడా నిర్మాణం అవుతుంది. అనేక విద్యా వ్యాపార వాణిజ్య వేర్ హౌస్ సంస్థలు చెరువుగంగ అభివృద్ధి చెందుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు హైదరాబాద్ మెట్రో ఎండి ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా కోరాము. ప్యారడైస్ నుండి మేడ్చల్ మెట్రో రైల్ నిర్మాణాన్ని రెండో ఫేస్ లో చేర్చాలని ఎండి గారిని కోరడం జరిగింది. మెట్రో రైల్ ఎండి కూడా సానుకూలంగా స్పందించారు. పాతూరి సుధాకర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు రాష్ట్ర బిజెపి నాయకులు. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, గోలికార్ మహేష్, బిజెపి మున్సిపల్ నాయకులు.

# నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ బలమైన వర్గ పోరాటాలు నిర్మించాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా నిమ్మల వెంకన్న.



పి న పా క నియోజకవర్గ ప్రతినిధి **(అరుణ ప్రభ న్యూస్ ) :** ఇల్లందు పట్టణంలో జరిగిన సీపీఎం పార్టీ జిల్లా 3వ మహాసభ లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులుగా నిమ్మల వెంకన్నను 3వ సారి ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా పినపాక మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైన నిమ్మల వెంకన్న మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ బలమైన వర్గ పోరాటాలు నిర్మించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఈ సంవత్సరం కాలం పూర్తి కాకముందే తమది మంచి ప్రభుత్వమని, గొప్పలు చెప్పుకుంటుందని, అయితే ప్రజలపై భారాలు మోపుతూ ఎటువంటి గొప్పలు చేశారో తెలియజేయాలని డిమాండ్ చేశారు. మంచి ప్రభుత్వం అని ప్రజలు చెప్పుకోవాలని, ప్రజా ప్రతినిధులే సంబరాలు చేసుకోవడం ఏమిటన్నారు . నెలలు గడవకముందే రాష్ట్ర ప్రజానీకం అంతా ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారన్నారు. కేంద్రం నుంచి నిధులను తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతంలో భాగంగా జమిలి ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకురావాలని పార్లమెంటులో చర్చ పెట్టిందని,ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు అంబేద్కర్ అంశం తీసుకొచ్చారన్నారు. పార్లమెంటులో జరుగుతున్న పరిణామాలను అందరూ గమనించాలన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని ఆర్ఎస్ఎస్ ముందుకు తీసుకురావాలని చూస్తున్నదన్నారు. భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ప్రయత్నాలు బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు . ఏదో రూపంలో జమిలిపై నెగ్గించుకోవడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. మతోన్మాదానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పనిచేసే శక్తులను ఏకం చేసి బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా మహాగణపతి హోమం



**(అరుణ ప్రభ న్యూస్ ) :** మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని శనివారం అయ్యప్ప మాలధారణ స్వాములు 41రోజులు పూర్తి చేసుకొని అయ్యప్ప సేవా సమితి స్వాముల ఆధ్వర్యంలో మహా గణపతి హోమ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు అనంతరం అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇరుముడి శోభాయాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిసి సారపాక గుర్తింపు సంఘాల ఎన్నికల కొరకు భారీ ర్యాలీ చేసిన టి.ఎన్. టి.యు.సి., మిత్రపక్షాలు



**(అరుణ ప్రభ న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సారపాక :- ఐటిసి పి.ఎస్.పి.డి పరిశ్రమలో జరగబోవు గుర్తింపు సంఘ ఎన్నికల కొరకు ఖమ్మం కలెక్టరేట్ నందు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ నిర్వహించిన సమావేశానికి టి.ఎన్. టి.యు.సి., మిత్రపక్షాలు భారీ కార్ కాన్వాయ్ తో తరలి వెళ్లడం జరిగింది. 80 కి పైగా కార్లతో కూడిన కాన్వాయ్ ను టి.ఎన్. టి.యు.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర టి.ఎన్. టి.యు.సి. ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, టి.ఎన్. టి.యు.సి. రాష్ట్ర నాయకులు చావా మహేశ్వరరావు, బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఐటీసీ టి.ఎన్. టి.యు.సి. అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ నాయకత్వంలో 300 మందికి పైగా కార్యకర్తలు ఖమ్మం తరలి వెళ్లారు. ఈ స్థాయిలో కార్యకర్తలు కార్ కాన్వాయ్ తో తరలి వెళ్లడంతో టి.ఎన్. టి.యు.సి., మిత్రపక్షాల గెలుపు తథ్యం అనే విషయం స్పష్టమవుతుంది అని నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఇందిరమ్మ సర్వేను పకడ్బందీగా తప్పులు లేకుండా నమోదు చేయాలి.-డిఎల్పిఓ సుధీర్ కుమార్



పినపాక నియోజకవర్గ ప్రతినిధి **(అరుణ ప్రభ న్యూస్ ) :** ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పగడ్బందీగా ఎలాంటి తప్పులు లేకుండా యాప్ లో నమోదు చేయాలని డి ఎల్ పి ఓ సుధీర్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని దుగినేపల్లి, సీతంపేట గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులు, ఖాళీ స్థలం వివరాలు పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి విడతలో అందే విధంగా చూడాలని తెలిపారు. గ్రామంలో పలువురి ఇళ్లకు వెళ్లి సర్వే దీరుడు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఒక్క దరఖాస్తును వదలకుండా సర్వే చేయాలని ఆదేశించారు. అనంతరం దుగేపల్లి గ్రామపంచాయతీని పరిశీలించి అక్కడ గల పలు రికార్డులను పరిశీలించారు. కారోబార్లతో డిఎల్పిఓ స్వయంగా మాట్లాడారు. శానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, సెక్రటరీలు సంధ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు

## బ్రిలియంట్ స్కూల్ లో గణిత దినోత్సవ వేడుకలు

### శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని వ్యాసరచన, క్విజ్ పోటీలు



**(అరుణ ప్రభ న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సారపాక :- బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గ్రామంలో గల బ్రిలియంట్ స్కూల్ నందు డిసెంబర్ 22 న భారతీయ గణిత శాస్త్రవేత్త, అపర మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవంను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు గణిత ప్రాజెక్టులను ఎంతో అద్భుతంగా ప్రదర్శించారు. మరియు బాపూజీ, నేతాజీ, రవీంద్రనాథ్ ఠాగూర్ టీము ల విద్యార్థుల మధ్య నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ వంటి పోటీలలో కూడా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ టీమును గెలిపించుకున్నారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ దశాంశ పద్ధతిని, త్రికోణమితిని కనిపెట్టి గణిత శాస్త్ర అభివృద్ధి, మానవాళి పెరుగుదలలో దాని ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలో రోడ్లు గుంతలు పడి ఇబ్బందికరంగా ఉందని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారు జిహెచ్ఎంసి ఏఈ రాజ్ కుమార్ గారితో కలిసి రోడ్లు పర్యవేక్షించడం జరిగింది




**(అరుణ ప్రభ న్యూస్ ) :** ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా గుంతలుపడ్డ రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయిస్తామని. వీలైనంత త్వరగా రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 21 అంతర్జాతీయ మొట్ట మొదటి ధ్యాన దినోత్సవం సందర్భంగా ఒత్తిడి నుండి విముక్తి కోసం ధ్యానం

### (ధ్యానం మనోశాంతికి దివ్య ఔషధం)

**(అరుణ ప్రభ న్యూస్ ) :** మానవులు ఆధునిక హైటెక్ యుగములో ఉరుకుల పరుగుల జీవితంలో చిక్కుకొని ఆందోళనకు ఒత్తిడికి గురవుతున్నారు. ఇలాంటి స్థితిలో మనిషికి ప్రశాంతతను చేకూర్చే ఆయుధం ధ్యానం.

ధ్యానం నైపుణ్యం

ధ్యానం మనసును శాంత పరిచి మనలో దాగివున్న అనంతమైన శక్తిని యుక్తిని గుర్తించడంలో సహాయపడే నైపుణ్యం. ధ్యానం చేయడం వల్ల మనసు ఆరోగ్యంగా ఉంటుంది. చిన్న పిల్లలకు ఇష్టం లేకపోయినా తల్లి వారికి పళ్లు తోముకోవడం నేర్పుతుంది. అలాగే ధ్యానం చేయడం మొదట్లోకష్ట మనిపించిన తర్వాత ధ్యాన సాధన సులభమవుతుంది.

ధ్యానం సామర్థ్యం

ధ్యానం చేయడం వల్ల గతాన్ని మరిచిపోయి వర్ధమానంలో జీవించడానికి' జీవితంలో ముందుకు సాగడానికి కావలిసిన సామర్థ్యాన్ని చేకూరుస్తుంది. నాకు ధ్యానం చేయడానికి సమయం లేదు చేయాలని వుంది. వీలుకావడం లేదు. ధ్యానం నేను చేయలేను అని సాకులు చెబుతారు. ఇక్కడ "చెల్లని రూపాయికి గీత లెక్కువ .చాతగానోనికి మాటలెక్కువ" .అనే సామెత గుర్తుకొస్తుంది. నాకు శ్వాస తీసుకోవడానికి సమయం లేదని ఎవరు చెప్పరు. సంపూర్ణ ఆరోగ్యానికి యోగ' ధ్యానం 'ప్రాణాయామం ముఖ్యమైనవి. ఈ మూడు మానవున్ని అన్ని రకాల ఒత్తిడిల నుండి దూరంగా ఉంచుతాయి.

ధ్యానం యుద్ధాల నివారణ ధ్యానం ప్రపంచ దేశాల మధ్య సామరస్యం పెంచి యుద్ధాలు ప్రకృతి సంక్షోభాలనివారణలో బహుముఖ పాత్ర పోషిస్తుంది. ధ్యానం బిశాంతి ధ్యానం 'శాంతి 'కరుణ 'ఐక్యత పరోపకారం సహకారం 'సహనం పెంచి పోషించడంలో శక్తివంతమైన సాధనం. ధ్యానం ఒక మతం కాదు. ప్రతి మతం లో ధ్యానం మూలాలు ఉన్నాయి. ప్రతి మతం ప్రేమ 'కరుణ శాంతి' సేవలనుఅందిస్తాయి. కాని కాలక్రమేణా వాటిని మరిచిపోయి మత సంఘర్షణలకు హింస కు పాల్పడడం శోచనీయం. జీవితం బిఆధ్యాత్మికత జీవితాన్ని నిలబెట్టేవి నిజమైన ఆధ్యాత్మిక విలువలే ధ్యానం వల్ల ఆధ్యాత్మిక ధార్మిక మానవీయ విలువలు ఇనుమడిస్తాయి. ధ్యానం వల్ల వ్యక్తిలోసమాజంలోఉత్సాహం ఉల్లాసం కలుగుతుంది. ధ్యానం బిగొప్ప ఆయుధం సమాజంలో సామరస్యం సంఘీభావం ఐక్యత సమతా మమత మానవ చైతన్యం కలిగించి స్థిరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి ధ్యానం గొప్పఆయుధం. ధ్యానం బిగుణాత్మక మార్పులు ధ్యానం మనిషి శారీరక మానసిక ఆరోగ్యంలో గుణాత్మక మార్పులు తెస్తుంది. ధ్యానం వల్ల సమయ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచి అలసిన మనసుకు తక్షణమే శక్తిని అందిస్తుంది. ధ్యానం మానవులను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని రెట్టింపు చేస్తుంది. ఐ'రా'స బిఅంతర్జాతీయ మొదటి ధ్యాన దినోత్సవం డిసెంబర్21' 2024 ఐక్య రాజ్య సమితి సర్వప్రతినిధి సభ డిసెంబర్21న మొట్టమొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవం నిర్వహిస్తుంది. ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించే సామర్థ్యం ధ్యానానికి ఉందని గుర్తించింది. మానవ జీవితంలో సమాజంలో పెరుగుతున్న ఒత్తిడి 'హింస ఆందోళన 'క్షీణిస్తున్న సంబంధాలు 'విశ్వాసం నమ్మకం సమాజంలో పెంచుతుంది. ధ్యానం శాంతి సామరస్యం ఆత్మను పరిపోషిస్తుంది . మనసుకు ప్రశాంతతను చేకూరుస్తుంది.ఆధునిక ప్రపంచ సవాళ్లకు పరిష్కారం చూపిస్తుంది. ధ్యానం బిసవాళ్లకు పరిష్కారం ధ్యానం మానసిక ఒత్తిడి హింసను తగ్గిస్తుంది. సంఘర్షణలకు పరిష్కారం చూపిస్తుంది. సమాజంలో క్షీణిస్తున్న మానవీయ విలువలు విశ్వాసం పరస్పర సంబంధాలను మెరుగు పరుస్తుంది. ఆధునిక సాంకేతిక 'సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ధ్యానం మనసుకు స్పష్టతను కలిగిస్తుంది. భావావేశాల నియంత్రణ జరిగి ధ్యానంతో ఆటుపోట్లను తట్టుకునేశక్తి పెరుగుతుంది .

ధ్యానం బిదివ్య ఔషధం

సామాజిక సామరస్యం ఆత్రుత ఆందోళనకు ధ్యానము దివ్య ఔషధం. మెరుగైన మానసిక ఆరోగ్య జీవనశైలి ఏర్పడుతుంది. ధ్యానంతో సానుకూల మానసిక స్థితి ఆరోగ్యకరమైన నిద్ర శక్తిని పెంచుతుంది. చిత్తవైకల్యం తగ్గిస్తుంది. ధ్యానం ఆధునిక ప్రపంచ సవాళ్ళను పరిష్కరించే ఆయుధం. కఠిన పరిస్థితుల్లో మనిషిలో కరుణ ను సంఘీభావాన్ని పెంచి పరస్పరం ఇచ్చి పుచ్చుకునే మానసిక స్థితిని ధ్యానం వల్ల మెరుగు పడుతుంది. ధ్యానం బిమానవీయ విలువలు ధ్యానంమనిషి మనసుల్లో పేరుకుపోయిన బేధ భావా లను అధిగమించి మమత' మానవత్వం' శాంతి సహనం 'పరిమళించే విధంగా ధ్యానంఉపయోగపడుతుంది. ధ్యానంబి జాతుల సంస్కృతి బిఅవగాహన గౌరవం దేశాల మధ్య భౌగోళిక ప్రాంతీయ సమస్యల పరిష్కారానికి జాతుల మధ్యవున్న సంఘర్షణలు వివాదాలు రాజకీయ విబేధాలు అధిగమించి జాతుల మధ్య సంస్కృతి విశ్వాసాల పట్ల అవగాహన గౌరవం ఏర్పడడానికి కావలిసిన సమగ్రమైన పరిష్కారాన్ని ధ్యానం చూపిస్తుంది.

ధ్యానంబి పాఠ్యాంశం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో కళాశాలల్లో ధ్యానం యోగా ప్రాణాయామం పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థుల్లో చదువుల వల్ల కలిగే ఒత్తిడిని తగ్గించే తక్షణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలి. యువతలో మనో నిబ్బరం ఆత్మస్థైర్యాన్ని పెంచి పోషించే అధ్యయనం అభ్యసనం ప్రక్రియను ప్రవేశ పెట్టాలి. సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ ప్రణాళికలు అమలు చెయ్యాలి. ధ్యానంతో హింసా రహిత సమాజ నిర్మాణంలో పౌర సమాజం.వ్యాపార 'వర్తక సంస్థలు 'కార్పొరేట్ కంపెనీలు సంస్థలు ' కంపెనీలలో పనిచేసే ఉద్యోగులకు యోగ' ధ్యానం' ప్రాణాయామం ప్రాక్టీస్ చేయడానికి ధ్యాన కేంద్రాలను 'కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి రోజు ఒక గంట ధ్యానం చేసే విధంగా పని గంటలు నిర్ణయించే విధి విధానాలు అమలు చేయాలి. సమాజంలో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కొరకు ఊతంగా నిలిచే ధ్యానాన్ని ఐ'రా'స నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు ఉపకరించేట్లు దీర్ఘకాలిక వ్యూహాన్ని అమలు చెయ్యాలి. ధార్మిక సంస్థలు' స్వచ్ఛంధ సంస్థలు 'సామాజిక సేవా సంస్థలు ' మహిళా సంఘాలు ' యువత మీడియా ధ్యానం యొక్క ప్రాధాన్యతను ఒక సామాజిక ఉద్యమంగా కొనసా గించడంలో క్రియా శీలక ? పాత్ర పోషించాలి. యోగ కు అంతర్జాతీయ గుర్తింపులో ముందున్న భారత్ ధ్యానాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి మార్గదర్శిగా నిలిచి భారత్ విశ్వ గురువుగా ఎదుగాలని ఆశిద్దాం .

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్9440245771



## ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకి భీమా చెక్కులను అందజేసిన తెలంగాణ రాష్ట్ర నాయకులు



**(అరుణ ప్రభ న్యూస్ ) :** మాదాపూర్ జనసేన పార్టీ ఆఫీస్ నందు ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ప్రమాదవసత్తు మరణించిన నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గముకు చెందిన జన సైనికుడు గంగాపురం వెంకటేష్ కుటుంబానికి, రంగారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంకి చెందిన జన సైనికుడు మహతి శ్రీనివాస్ కుటుంబానికి , మహబూబ్నగర్ జిల్లా వనపర్తి నియోజకవర్గం కి చెందిన జన సైనికుడు %ఖ%. పవన్ కుమార్ కుటుంబానికి జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు కుటుంబానికి 5 లక్షల చొప్పున తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, మరియు కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతులమీదుగా చెక్కులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళా విభాగం చైర్మన్ మండపాక కావ్య, జనరల్ సెక్రెటరీ పొన్నూరు శిరీష, వైస్ ప్రెసిడెంట్ నిహారిక నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లిఖిత, వైరా ఇంచార్జ్ ఎమ్మెల్యే కంటెసెంట్ సంపత్ నాయక్ మునుగోడు ఇంచార్జ్ రవీందర్ రెడ్డి, హుజూర్నగర్ ఇంచార్జ్ నాగేశ్వరరావు శివారెడ్డి, కిరణ్, కొల్లా శంకర్ ,ముకుంద , గ్రేటర్ లోని నాయకులు జన సైనికులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలో ద్వితీయ బహుమతి పొందిన సింగరేణి రెస్క్యూ టీం





గోదావరి ఖని, **(అరుణ ప్రభ న్యూస్ ) :** : ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలు జార?ండ్ రాష్ట్రంలోని కోల్ ఇండియా హెడ్ క్వార్టర్ దన్బాద్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉజ్వల్ థా డైరెక్టర్ జనరల్ మైన్స్ ఆఫ్ సేఫ్టీ గారు పాల్గొని బహుమతులు అందజేశారు. సింగరేణి సంస్థ నుండి పాల్గొన్న టీములు ద్వితీయ బహుమతిని పొందడంతో పాటు అనేక వ్యక్తిగత బహుమతులను కూడ గెలుపొందారు.




ఈ సందర్భంగా సింగరేణి సంస్థలోని రెస్క్యూ సేవలలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యాక్టివ్ రెస్క్యూ ట్రెండ్ పర్సన్స్ ను ఘనంగా సన్మానించి బహుమతిని అందజేసారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుండి రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రాజేశ్వరరావు సూపరిడెంట్ ఆఫ్ రెస్క్యూ మైన్స్, మాధవరావు ఇన్స్పెక్టర్, నరసింహమూర్తి తో పాటు 25 సంవత్సరాలు రెస్క్యూ సర్వీస్ పూర్తి చేసుకున్న పర్సన్స్ దొంత వెంకటేశ్వర్లు, చల్లా రవీందర్ రెడ్డి, ఎలిగేటి ఆనందం నీలం రవి, మహ్మద్ రఫీ భూతల లింగా రావు, కాంతల మల్లారెడ్డి, పెరాల శ్రీనివాస్, అకుల కృష్ణమూర్తి, కన్నం సాంబయ్య,తిరుమల రావు, జిల్లాల సమ్మిరెడ్డి, ఐత శ్రీనివాస్ , బత్తుల రమేష్, మడికంటి శ్రీనివాస్, మహ్మద్ ఖాసిం, కట్కూరి రవీందర్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## గుండెపుడి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మండలంలోనే ప్రథమ స్థానంలో ఉండాలి

### మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి






**(అరుణ ప్రభ న్యూస్ ) :** మరిపెడ మండలం %గ్రాూ% గుండేపూడి పాఠశాల లో %ూాజ% విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ నూకల కిషన్ రెడ్డి గ్రామంలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశ్యంతో 8000 /- రూపాయలు విలువ గలిగిన %ూాూ ×చీ రాచీజు% పుస్తకాలు అందించడం జరిగింది. వారు మాట్లాడుతూ మన పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు మండలంలోనే ఉన్నత స్థాయిలో ఉండాలని అలాగే 10/10 %+ూా% సాధించాలని కోరడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు %జ౧% మురళీకృష్ణ మాట్లాడుతూ రాబోయే %ూాజ% ఫలితాలలో మా విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించేలా మా ఉపాధ్యాయ బృందం పనిచేస్తుందని అలాగే వంద శాతం రిజల్ట్ సాధించి మండలంలోనే మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తామని చెప్పారు. ఆలాగే పాఠశాలలో గణితదినోత్సవం నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ సుజాత,మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం సరోజ, కల్పన, దత్త ప్రసాద్,రాజు,కృష్ణారెడ్డి, లింగ్య నాయక్, ఉషా వాణి, మమత తదితరులు పాల్గొన్నారు

## సి.యం.కప్ 2024 కరాటేలో జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారి

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన

### మహర్షి విద్యాలయ సి.బి. యస్.ఇ. హైస్కూల్ విద్యార్థిని భార్గవి




మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ ) :** మహబూబాబాద్ లోని స్థానిక యన్.టి.ఆర్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరియు డి.ఎట్క.యస్.ఓ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో చిఫ్ మినిస్టర్ కప్ 2024 కరాటే జిల్లా స్థాయి పోటీలను తెలంగాణ ప్రభుత్వము ఘనంగా నిర్వహించింది ఈ యొక్క పోటిలో లిమహర్షి విద్యాలయ సి.బి.యస్.ఇ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న బాలుతండ, హరిదాస్ తండ, రాజోలు, కురవి మండలానికి చెందిన భూక్య సౌమ్యా భార్గవి సి.యం. కప్ కరాటే జిల్లా స్థాయిలో అండర్ యాబై నాలుగు కిలోల విభాగంలో ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్ సాధించి చిఫ్ మినిస్టర్, సి.యం . కప్ కరాటే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ యొక్క విజయానికి మరియు రాష్ట్ర స్థాయి ఎంపికకు విశేషంగా కృషి చేసిన లిమహర్షి విద్యాలయ కరాటే కోచ్ మరియు కరాటే అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రటరీ యం. డి . అమీర్ పాషా, మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ యం. సుధ అర్జున్ రెడ్డి మరియు స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ గార్లకు వారి యొక్క తల్లిదండ్రులు ప్రముఖ సామాజిక వేత్త ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత భూక్యా బాలు నాయక్, స్వర్ణ లత లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు , స్కూల్ యాజమాన్యం భూక్యా సౌమ్యా భార్గవి కి చదువుతో పాటు క్రీడల్లో కూడ విశేషంగా రాణిస్తుందుకు ఆమెను ప్రత్యేకంగ అభినందించి భవిష్యత్ లో ఇంక ఎన్నో మెడల్స్ సాధించి తల్లిదండ్రులకు , గురువులకు మరియు దేశానికి మంచి పేరు తీసుకు రావాలని మరియు ఆమె ఉన్నంత శిఖరాలకు అదిరోధించాలని పేర్కొన్నారు.



# అంబేద్కర్ మా దేవుడు అమిత్ షా క్షమాపణలు చెప్పాలి లేకుంటే ఊరుకోం

మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ లు బానోత్ నరేష్ జాటోత్ సురేష్ నాయక్





**(అరుణ ప్రభ న్యూస్ )** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తమకు దేవుడని. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ తరపున యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ లు బాబోయ్ నరేష్ జాటోత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ, అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల మనోభావాలు దెబ్బతీశారన్నారు. భారత రాజ్యాంగానికే ఇది ఘోర అవమానమన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసే సంఘ్ పరివార్ కుట్రలో భాగంగానే అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. రాజ్యాంగం, జాతీయ జెండాపై బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితమైందన్నారు. వెంటనే కేంద్రమంత్రి పదవికి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# పత్తిపాక రోడ్డు పనులు వేగవంతం చేయాలి




మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ )** : మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక రోడ్డులో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేసిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న డి ఈ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# పౌష్టికాహారం, పోషకాలపై అవగాహన తప్పనిసరి

## జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్.ఏ రవీందర్ రెడ్డి




మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ )** : పౌష్టికాహారం, పోషకాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరని జిల్లా విద్యాశాఖ అధికారి అన్నారు. శనివారం డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన పేరెంట్ టీచర్స్ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్.ఏ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గణిత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన గణిత మేళ (లో కాస్ట్ , నో కాస్ట్ టి ఎల్ ఎమ్ ) ను ప్రారంభించి, విద్యార్థులతో సంభాషించారు. 10 మంది (తల్లి దండ్రులు లేని లేదా సింగిల్ పేరెంట్ కలిగిన) పూర్వ విద్యార్థులు, స్కూలు టీచర్లు దాతలుగా ఇచ్చినటువంటి సైకిళ్ళను బాలికలకు పంపిణీ చేశారు. ఎస్ ఎస్ సి విద్యార్థులు 87మందికి లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో స్టడీ మెటీరియల్ అందజేశారు. అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థి దశలో పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఎదుగుదల మెరుగ్గా ఉంటుందని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు పండ్లు, కూరగాయల్లో ఉండే పోషకాలపై అవగాహన కల్పించారు. అలాగే, ప్రచార కరపత్రాల ద్వారా వాటి అవసరాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులకు పరిచయం చేశారు. అంతేకాక తల్లిదండ్రులు తీసుకొచ్చిన ఆహారం ప్రత్యేకతలు, వాటి తయారీ విధానం, అందులోని పోషక విలువలను వారితోనే చెప్పించారు. ఆపై ప్రశ్న, జవాబుల రూపంలో ఆ విశేషాలను అందరూ తెలుసుకునేలా స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. తరువాత విద్యార్థుల ప్రదర్శనలను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్ర్యమంలో డి ఎస్ ఓ అప్పారావు, డోర్నకల్ మున్సిపల్ చైర్ మెన్,వైస్ చైర్మెన్, వార్డ్ కౌన్సిలర్ తో పాటు దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








# కాంగ్రెస్ మండల అధ్యక్ష కార్యదర్శులకు సమస్యలు వివరించిన వీరబాబు



**(అరుణ ప్రభ న్యూస్ )** : మరిపెడ న్యూస్:-యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి ప్రభుత్వ పాఠశాలలో యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలు సర్వే నిర్వహించడం జరిగింది సర్వేలో విద్యార్థులు అనేక సమస్యల వలయంలో విద్యార్థులు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘువీరా రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రవి కి వీరబాబు విద్యార్థుల సమస్యలు క్షుణ్ణంగా వివరించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం వారికి అందజేయడం%స్త్ర% జరిగింది అని వీరబాబు మాట్లాడుతూ అన్నారు మండల అధ్యక్ష కార్యదర్శులు స్పందించ స్పందించి వారు మాట్లాడుతూ వేగవంతంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో స్వారో జిల్లా అధ్యక్షులు ప్రసాద్ యుఎస్ఎఫ్ఐ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ గణితశాస్త్ర దినోత్సవము





**(అరుణ ప్రభ న్యూస్ )** : ఈరోజు కొండాపూర్ డివిజన్ పరిధిలో గల మాదాపూర్ జిల్లా పరిషత్తు హైస్కూల్ నందు విద్యార్థిని, విద్యార్థులకు గణితశాస్త్ర దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పాంజలితో ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ %వీ%. బసవలింగం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర ఆచార్యులు %ూ%. చిరంజీవిగారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ " భారతీయులు సున్నాను, దశాంశ పద్ధతిని ప్రపంచం గణితానికి అందించి గణిత విజ్ఞాన శాస్త్రాభివృద్ధి వేగం పుంజుకోవడానికి కారకులైనారు. ఆధునిక గణిత శాస్త్రవేత్తలు గణితంలో అనేక గ్రంధాలు రచించి గణితశాస్త్రనికి విశేషమైన సేవలు అందించారు. ఆధునిక గణితశాస్త్రవేత్తలలో శ్రీనివాస రామానుజన్ ప్రముఖులు. ఆయన చిన్న వయసులోనే ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి చెందిన సమస్యలను సాధించేవారు. %+. ా%. కార్ రచించిన 'సినాప్సిస్ ఆఫ్ ఎలిమెంటరీ రిజల్ట్స్ ఇన్ ప్యూర్ మాథమెటిక్స్' అనే పుస్తకములోని ఆల్ జీబ్రా, అనలిటికల్ జామెట్రీకి చెందిన క్లిష్టమైన అనేక సిద్ధాంతాలను ఎవరి సహాయము లేకుండానే రామానుజన్ నేర్చుకున్నారు. బెర్నౌలి సంఖ్యలు, ఆయిలర్ స్థిరాంకము, ఎలిప్టిక్ ఇంటెగ్రల్స్, అనంత లబ్ధాలు, అనంత శ్రేణులపై రామానుజన్ చేసిన పరిశోధనల వల్ల %+. ఎ%. హార్డీ గారు ఆయనను కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించారు. హార్డీ, రామానుజన్ కలిసి నిరూపించున సిద్ధాంతాలు బహుళ ప్రాచుర్యాన్ని పొందాయి. ఇందుకుగాను శ్రీనివాస రామానుజన్ 'ఫెలో ఆఫ్ ట్రినిటీ కాలేజీ'గా ఎన్నికైన తొలి భారతీయునిగా, 'ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ'గా ఎన్నికైన రెండవ భారతీయునిగా గౌరవం పొందారు. రామానుజన్ భారతదేశానికి తిరిగి వచ్చాక ఈయన జీవిత చరమాంకంలో 'మాక్ తీటా ప్రమేయాల' మీద పరిశోధనలు చేశారు. ఆ పరిశోధనలు ఈనాటి స్ట్రింగ్ సిద్ధాంత సంబంధిత విషయాలపై మెరుగైన అవగాహనకు ఉపయోగ పడుతున్నవి. వీరి జీవితాన్ని ఆధారంగా చేసుకొని ఒక చలనచిత్రం నిర్మింపబడినది. ఆయన జీవితచరిత్ర 'ద మ్యాన్ హు న్యూ ఇన్ఫినిటీ' అనేక భాషలలో తర్జుమా అయింది. తెలుగులో ఆ పుస్తకాన్ని శ్రీ %ూ. ఎ%. అరుణాచలం గారు 'అనంతం తెలిసిన వ్యక్తి' అనే పేరుతో తర్జుమా చేశారు. శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రానికి చేసిన సేవలను గుర్తించి భారతప్రభుత్వం ఆయన గౌరవార్థం ఆయన జన్మదినమైన డిసెంబరు 22ను 2012 నుండి జాతీయ గణితశాస్త్ర దినోత్సవముగా ప్రకటించి అమలు చేయుచున్నారు" అని తెలిపారు. " గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిది. గణితశాస్త్రం లేకుండా ప్రపంచం ఏ రంగంలోను ముందంజ వేయలేదు. గణితం మన దైనందిన సమస్యల పరిష్కారంతో పాటు శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక, వైద్య, సైబర్ భద్రత, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఇంజనీరింగ్, వ్యాపార రంగాలలో మరియు సామాజిక స్థితిగతులను గుర్తించి లెక్కవేయడం ఇలా బహుముఖ రంగాలలో ఉపయోగపడుతూ ఉంది. నేటి విద్యార్థులు రామానుజం జీవితాన్ని ఆదర్శంగా తీసికొని గణితశాస్త్రంలో రాణించాలి " అని కోరారు. " గణితశాస్త్రంలో ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి" అని తెలిపారు. ' విద్యార్థులు చెడు అలవాట్లకు (ధూమపానం, మద్యపానము, మాదకద్రవ్యాల వినియోగం, సోషల్ వీడియా) దూరంగా ఉంటూ విలువలతో కూడిన గుణాత్మక విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలి " అని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, అధ్యాపకులు నరోత్తమ రెడ్డి, సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, అనిల్ కుమార్, మహేందర్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు (ఫార్మర్ డిప్యూటీ రిజిస్ట్రార్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ) పాల్గొన్నారు.





# ఏమోర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని కలిసిన హెచ్ ఏ.ల్, హెచ్.ఏ.డబ్ల్యూ యూనియన్ నాయకులు



**(అరుణ ప్రభ న్యూస్ )** : హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్.ఏ.డబ్ల్యూ) వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో హెచ్.ఏ.డబ్ల్యూ యూనియన్ నాయకులు ఏమోర్ హాస్పిటల్ ను సందర్శించారు. హెచ్.ఏ.ల్ కు నూతనంగా నాలుగు హాస్పటల్స్ ఎంప్యానెల్ అయినా సందర్బంగా కూకట్పల్లి వై జంక్షన్ వద్దనున్న ఏమోర్ స్పిటల్ ను సందర్శించి ఎండీ కిషోర్ రెడ్డి ని మరియు మెడికల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసాము. వారితో హెచ్.ఏ.ల్ నుండి వచ్చే ఎంప్లాయిస్ మరియు అధికారుల డిపెండెంట్స్ పేషెంట్స్ కు అన్ని రకాల మెరుగైన సేవలు అందించాలని వారికి తెలిపాము. వారు స్పందిస్తూ పేషెంట్స్ కి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని హామీ నిచ్చారు.మా దగ్గర అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ వైసెప్రెసిడెంట్ కుతాడి కృష్ణ, జాయింటసెక్రటరీ వెంకటపతి, జాయింట్ సెక్రటరీ నాగార్జున, ఆర్గనైసింగ్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గణితశాస్త్రంతో విద్యార్థి మేధో శక్తి పెరుగుతుంది

## ఏకశిలా ఏంజిల్స్ పాఠశాలలో ముందస్తు జాతీయ గణిత దినోత్సవం







మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ )** : శ్రీనివాసరామానుజన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఏకశిలా ఏంజిల్స్ పాఠశాలలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు . ముందుగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటారని తెలియజేశారు .అదేవిధంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణితశాస్త్ర మేధావులలో ఒకరని ఆయన కనుగొన్న సూత్రాలు చాలా అపూర్వమైనవని సంఖ్యాశాస్త్రంలో ఎనలేని కృషి చేసి 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప మేధావులలో ఒకరుగా నిలిచిన గణిత శాస్త్రవేత్త రామానుజన్ అని అన్నారు . ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల గణిత నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థుల చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకర్షించాయి .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే .రమేష్ రెడ్డి ఇన్చార్జిలు మయూరి , ఐస్లీన్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు .

# బలరాం నాయక్ మీకు జే..జేలు – ట్రాక్టర్ ఓనర్స్,ఆటో డ్రైవర్లు

## పేద వల్ల హృదయాల్లో నిలిచిపోతున్న బలరాముడు



మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ )** : హైదరాబాద్ బంజారాహిల్స్ లో మహబూబాబాద్ కు చెందిన ట్రాక్టర్ ఓనర్స్,ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తున్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు...

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను జిల్లాలో మరింత విస్తృతం చేయాలి-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ అర్బన్ ,**(అరుణ ప్రభ న్యూస్ )** : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు మరియు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి శనివారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మహబూబాబాద్ ద్వారా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను అభినందించారు. ముఖ్యంగా సెప్టెంబర్ నెలలో వరద బాధితులకు వారి గ్రామాలను సందర్శించి అత్యవసర సరుకులు, దుప్పట్లు, ఉన్ని దుప్పట్లు, వంట సామాగ్రి, దుస్తులు సకాలంలో అందచేశారని, జిల్లాలో నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమాలపై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ లో సరిపడా రక్త నిల్వలు లేవని యువత ముందుకు వచ్చి మరిన్ని రక్త దాన కార్యక్రమాలు నిర్వహించాలని, స్వచ్ఛంద సంస్థలు మరియు యువజన సంఘాల వారితో సమావేశం నిర్వహించాలని సూచించారు. మహబూబాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ ఆదివాసీ మండలాల్లోని వృద్ధులకు చలి మరియు వర్షాల నుండి రక్షణగా దుప్పట్లు, దోమతెరలు టార్పాలిన్ లు, హైజీన్ కిట్స్ అందచేయటం మంచి కార్యక్రమం అని అన్నారు. టీబీ వ్యాధితో బాధపడుతున్న వారికి పోషక విలువలు కలిగిన పదార్థాలు గతంలో వలే మరి ఒక్కసారి ఇవ్వాలని తెలిపారు. గంగార%శీ% మండలంలోని 15 నుండి 20 సంవత్సరాల చిన్నారులకు పోషకాహారం అందచేయలని సూచించారు.గతంలో రాష్ట్ర గవర్నర్ మరియు రెడ్ క్రాస్ అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లాకు ఇచ్చిన అవార్డులను, ప్రశంస పత్రాలు ఒక ప్రత్యేక కార్యక్రమంలో అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రెడ్ క్రాస్ చైర్మన్ పి. వర ప్రసాద్ , వైస్ చైర్మన్ డాక్టర్ నెహ్రూ , కోశాధికారి మాధవ పెద్ది వెంకట్ రెడ్డి, ఎంసి సభ్యులు గొర్రె వెంకన్న, విశ్వేశ్వర రావు, డాక్టర్ సి హెచ్ . సూర్య కుమారి,న్యాయ సలహా దారు కొండపల్లి కేశవరావు పాల్గొన్నారు.

# యాకయ్య అకాల మరణం బాధాకరం



మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ )** : మహబూబాబాద్ పట్టణానికి చెందిన 4వ వార్డ్ కౌన్సిలర్ చల్లాల ఉమా భర్త యకయ్య దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటాన్ని పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి పరామర్శించినబి మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో యాకయ్య అకాల మరణం బాధాకరమని అతని ఆత్మ శాంతించాలని కుటుంబానికి మనోధైర్యం కలిగించాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి పరకాల శ్రీనివాస్ రెడ్డి వార్డ్ కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్ బారాస యువ నాయకులు మురళీధర్ రెడ్డి , ఎమ్ రఘు మరియు ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రముఖ వ్యాపారి రేణుకుంట నాగభూషణం మృతి : పలువురి సంతాపం



జనగామ మెన్రోబో ప్రతినిధి.**(అరుణ ప్రభ న్యూస్ )** : జనగామ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి రేణిగుంట నాగభూషణం (95)శుక్రవారం రాత్రి మృతి చెందారు. 1975 వరకు అడ్తి వ్యాపారంలో రాణించిన నాగభూషణం అనంతర కాలంలో కిరాణా వ్యాపారం ప్రారంభించి ఆ రంగంలోనూ రాణించారు. వీరి మరణం పట్ల వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రేమలతారెడ్డి స్థానిక ప్రముఖులు విచారం వ్యక్తం చేసి సంతాపం ప్రకటించారు. దివంగత వ్యాపారి కి భార్య ముగ్గురు కుమారులు క్రిష్ణ, శ్రీనివాస్, మధుసూదన్ ఇరువురు కుమార్తెలు కళావతి, విజయలక్ష్మి. చిన్న కుమారుడు అమెరికా నుండి బయలు దేరారు కనుక నాగభూషణం అంత్యక్రియలు ఆదివారము ఉదయం జరుగుతాయని ఆయన పెద్ద కుమారుడు క్రిష్ణ తెలిపారు. పితృ వియోగానికి గురైన లయన్ కృష్ణ కుటుంబ సభ్యులకు పలువురు లయన్ ప్రముఖులు ఓదార్పు పలికి దివంగత పితృ దేవునికి స్వర్గలోక ప్రాప్తి జరగాలని కోరుతూ శ్రద్ధాంజలి ఘటించారు. పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశు రాములు, నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్, మహేశ్వర్, పజ్జూరి లక్ష్మి నర్సయ్య, టి. వెంకటమల్లారెడ్డి తదితరులు శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కోసం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం

## – కిసాన్ పరివార్ సేవా సంస్థ సీఈవో డాక్టర్ వివేక్



**(అరుణ ప్రభ న్యూస్ ) :** దంతాలపల్లి మండల కేంద్రంలోని బిరిశెట్టి గూడెం గ్రామంలో నవంబర్ నెలలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ పాల్గొని శంకుస్థాపన చేయడం జరిగింది. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కోసం కిసాన్ పరివార్ సేవా సంస్థ నుండి 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తానని గ్రామస్తుల సమక్షంలో ప్రకటించి ఇచ్చిన మాట ప్రకారం డిసెంబర్ 21 తారీఖున యాభై వేల రూపాయల చెక్కును దంతాలపల్లి మండల కోఆర్డినేటర్ రవి ఆధ్వర్యంలో సీఈఓ డాక్టర్ వివేక్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సీఈఓ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశానికి రాజ్యాంగం రచించి దేశ ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ,సమానత్వంతో పాటు పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు అంబేద్కర్ కృషి చేశారన్నారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడంతోపాటుగా ఆయన ఆశన సాధనలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని కోరారు... అధిక గిరిజన జనాభా శాతం కలిగిన మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిలో వెనుకబడి ఉండడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను కిసాన్ పరివార్ సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అధికంగా నిరుపేద విద్యార్థులే విద్యను అభ్యసిస్తున్నారు కావున ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలు అభివృద్ధి చేసి విద్యను అందజేసే విధంగా కిసాన్ పరివార్ సేవా సంస్థ పనిచేస్తుందన్నారు.నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా పాఠశాలలో తీర్చిదిద్దుతారు కావున సకల సౌకర్యాలను కల్పించి విద్యను అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు..ఈ కార్యక్రమంలో ఇండిపెండెంట్ జర్నలిస్టు డివైగిరి, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, కిసాన్ పరివార్ సేవా సంస్థ మండల కోఆర్డినేటర్లు ఎడెల్లి వెంకన్న, కారంపూడి వెంకటేశ్వర్లు,గణేష్,విష్ణు నాయక్,శివ వర్మ నాయక్,రామ్మూర్తి, శంకర్ నాయక్ ఇంకా తదితరులు పాల్గొన్నారు...

# సాధన చేస్తే సాధ్యం కానిది లేదు

## నిరంతరం సాధన చేస్తే గణితం సులభంతరం

## గణితంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు




తొర్రూరు (అరుణ ప్రభ న్యూస్ ) : మనిషి దైనందిన జీవితం గణితంతో ముడిపడి ఉందని, గణితంలో రానిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గణితం పై మక్కువ పెంచుకోవాలన్నారు. నిరంతరం సాధన చేస్తే గణితం సులభతరం అవుతుందన్నారు. లెక్కల్లో రాణిస్తే పోటీ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించవచ్చు అన్నారు. గణితంలో నైపుణ్యం పెంపొందించుకుంటే ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఆ దిశగా విద్యార్థులు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపల్ సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శాంతి కుమార్, వాళ్యనాయక్. అంజుమ్ ఆరా. రజిత, వెంకన్న, విజయ్, శారద,రాధికతో పాటు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల హన్మంతాపూర్ లో అతిథి భోజనం

జనగామ **(అరుణ ప్రభ న్యూస్ ) :** నర్మెట మండలం హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న తన కుమార్తె ఇ.యశస్విని పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి ఇట్టబోయిన రాజు ప్రాథమిక పాఠశాల మరియు రెండు అంగన్వాడి సెంటర్ విద్యార్థులకు చికెన్ బిర్యానితో అతిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ మాట్లాడుతూ ఏదైనా ఫంక్షన్, పుట్టినరోజు, పెళ్ళిరోజు ఉద్యోగం వచ్చిన సందర్భంగా ఏదైనా మనకు మంచి అనిపించినప్పుడు ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లో అతిథి విందు భోజనం ఏర్పాటు చేయాలని, బంధుమిత్రులకు పెట్టడం వల్ల వచ్చే తృప్తి వందమంది పేద విద్యార్థులకు పెట్టడం వల్ల వచ్చే తృప్తి తక్కువేమీ కాదని అన్నారు .ఈ సందర్భంగా దాతను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ విశ్వనాదుల ఆశలత, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు పీ.విద్యావతి, మమత, సంధ్య కుకింగ్ వర్కర్స్ ఐలమ్మ, అనిత, స్వప్న విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య–,కమిషనర్ పి శాంతి కుమార్







తొర్రూరు (అరుణ ప్రభ న్యూస్) : మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి కమిషనర్ పి శాంతి కుమార్ తో కలిసి ప్రప్ర థమంగా మున్సిపాలిటీ కార్యా లయం లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వ హించారు మున్సిపల్ కార్యాలయాన్ని సుందరంగా అలంకరించి పాస్టర్స్ కృపాల్. నిరీక్షణ రావు తో కలసి ప్రత్యేక ప్రార్థనలు పాటలతో ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రత్యేక భజనలు చేశారు వేడుకల్లో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు ఒకరిని ఒకరు తెలియజేసుకున్నారు. తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రప్రథమంగా క్రిస్మస్ వేడుకలను జరపడం ఎంతో సంతోషంగా ఉందని పాస్టర్స్ అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నామని తొలిసారిగా మున్సిపల్ కార్యాలయంలో చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు. కౌన్సిలర్లు గజానంద్. గుగులోత్ శంకర్ నాయకులు జై సింగ్. కర్నే నాగరాజు. పీర్ల జంపా. కో ఆప్షన్ సభ్యులు గుండాల ఏకాంత. మేనేజర్ కట్ట స్వామి వార్డ్ ఆఫీసర్లు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారులి

# విశిష్ట సేవలకు చిరునామా వాసవి క్లబ్ కపుల్స్ మహబూబాబాద్

## జమండ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో అట్టహాసంగా సరస్వతి విగ్రహావిష్కరణ

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు అధిరోహించాలంటే కష్టపడి చదవాల్సిందే

## వాసవియన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ మాలే యోగీశ్వర రావు










మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ ) :** ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సమాజంలో విశిష్ట సేవలకు వైద్య విద్య రంగాలలో అభ్యున్నతి కొరకు వాసవి క్లబ్ కపుల్స్ సేవలు మరువలేనివి అని జమండ్లపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మెట వెంకటేశ్వర్లు అన్నారు వాసవి క్లబ్ కపుల్స్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహావిష్కరణ చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథి వాసవియన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ మాలే యోగిశ్వరరావు ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ హాజరు కాగా మొదట సరస్వతి విగ్రహ శిలాఫలకాన్ని మరియు విగ్రహాన్ని మాలే యోగిశ్వరరావు విద్యార్థిని విద్యార్థుల కరతాల ధ్వనుల మధ్య ఆవిష్కరణ చేశారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు ఈగ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి మాలే యోగిశ్వరరావు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ గడిచిన కొన్ని సంవత్సరాల నుండి వాసవి క్లబ్ కపుల్స్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినట్లు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు అందరూ కష్టపడి పదికి పది జీపీఏ సాధించాలని ఆయన అన్నారు అలాగే ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల కలలు నెరవేర్చాలని వేదాలలో కూడా గురువుకు ఎనలేని ప్రాముఖ్యత ఇచ్చినట్లు గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర అని బ్రహ్మ విష్ణు మహేశ్వరుడు లాంటి ముగ్గురు దేవుళ్లని గురువులలో చూసుకోవాలని వేదాలు చెప్తున్నట్లు వారి జీవితం మొత్తం విద్యార్థి భవిష్యత్తుకే త్యాగం చేస్తారని ఉపాధ్యాయుల గురించి ఆయన విద్యార్థిని విద్యార్థులకు వర్ణించారు అలాగే ప్రధానోపాధ్యాయులు సమ్మెట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇలా సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు చేయడం అభినందించాల్సిన విషయమని ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం చే కెసిజిఎఫ్ మాలే యోగి శ్వరరావు ని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కపుల్స్ సెక్రటరీ జంగాల సదాశివుడు, వాసవియన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ బోల్లం శ్రీనివాస్, వాసవియన్ కపుల్ కే సి జి ఎఫ్ గోల్డెన్ స్టార్ వల్లాల రమేష్, నాళ్ళ వేణుగోపాల్, జంగాల విజయ్ ,తల్లడ అంబరీష,ప్రతాపని శ్రీధర్, పల్లపోతుల లక్ష్మీనారాయణ,జంగాల నరసింహారావు,వేమిశెట్టి ఏకాంబరం,,బొడ్ల శ్రీనివాస్,పెనుగొండ నలిన్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ ప్రభావతి స్థానిక వార్డు కౌన్సిలర్ బండి ఇందిరా వెంకన్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యాకూబ్ అలీ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# బస్సు సౌకర్యం కల్పించండి మంత్రికి వినతి పత్రం అందించిన పినపాక ఎమ్మెల్యే పాయం



పినపాక నియోజకవర్గం ప్రతినిధి **(అరుణ ప్రభ న్యూస్ ) :** పినపాక నియోజకవర్గం లో కొమరారం నుండి గుండాల వయా శెట్టిపల్లి మీదగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మణుగూరు మండల కేంద్రంలో నూతన బస్టాండ్ మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమం శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రాన్ని అందించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హైదరాబాద్ లో జరుగుతున్న శాసనసభ శీతాకాల సమావేశంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమం శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి పినపాక నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అని కొమరారం నుండి గుండాల వయా శెట్టిపల్లి వరకు 40 కిలో మీటర్లు ఉంటుందని ఈ రూట్ లో 15 గిరిజన గ్రామాలు నేటికి బస్సు సౌకర్యం లేక కిరాయి వాహనాలలో అధిక చార్జీలు చెల్లిస్తూ గిరిజనులు ఇతర వర్గాల ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని 15 గిరిజన గ్రామాలు కాకుండా గుండాల మండల కేంద్రం నుండి అనేక గిరిజన గ్రామాల ప్రజలు గుండాల మండలం శెట్టిపల్లి కొమరం మీదగా ప్రతిరోజు వందలాదిమంది ప్రయాణం చేస్తున్నారు అని కావున ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని అదేవిధంగా మణుగూరు మండల కేంద్రంలో ఉన్న సురక్ష బస్టాండ్ పాతబడడంతో మణుగూరు మండలం పారిశ్రామికంగా అనేక ఇండస్ట్రియల్ ఉండడంతో అనేక రాష్ట్రాల నుంచి అనేక జిల్లాల నుంచి ప్రజలు రాకపోకలు కొనసాగిస్తారు కనుక ప్రజలను దృష్టిలో పెట్టుకుని అన్ని వసతులతో నూతన బస్టాండుకు నిధులు మంజూరు చేసి నూతన బస్టాండ్ ప్రారంభించాలని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ వినతిపత్రం అందించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

# జననేత శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారి జన్మధిన వేడుకలల్లో పాల్గొన్న మాజీ మంత్రి రోజమ్మ!

## నగరి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో సేవా కార్యక్రమాలు %డ% సంబరాలు! – ఆసుపత్రుల్లో రోగులకు పాలు, పండ్లు %డ% బ్రెడ్ పంపిణీ!

## అన్ని చోట్లా కేక్ కట్ చేసి, పార్టీ జెండా ఎగురవేసి, “అన్నదాన” కార్యక్రమాలు నిర్వహించిన వైసిపి నాయకులు %డ% కార్యకర్తలు!




**(అరుణ ప్రభ న్యూస్ ) :** మాజీ మంత్రి రోజా గారు నగరి రురల్ మండలం మంగాడులో వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి “శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి” గారి పుట్టినరోజు సందర్భంగా శనివారం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కటింగ్ చేశారు. మాజీ మంత్రి శ్రీమతి అర్ కె రోజా గారి నేతృత్వంలో శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలను నాయకులు కార్యకర్తలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరిపారు. స్వర్గీయ మహానేత వైస్సార్ విగ్రహానికి శ్రీమతి ఆర్.కే. రోజా గారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. గౌరవనీయులైన నగరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అభిమానులు ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్, ఎంపీపీలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు కౌన్సిలర్స్, సర్పంచ్లు మరియు వైసిపి కుటుంభసభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకం

## విద్యార్థి దశలోనే ఓటు హక్కు ప్రాముఖ్యత తెలుసుకోవాలి




తొర్రూరు (అరుణ ప్రభ న్యూస్) : ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకమని వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని వికాస్ హై స్కూల్లో ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటు వేసే విధానంపై మాక్ ఓటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ..... ఓటు హక్కు ప్రాముఖ్యత విద్యార్థి దశలోనే తెలుసుకోవాలని, విలువ తెలుసుకొని వినియోగించుకున్నప్పుడే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాథమిక హక్కు అని తెలిపారు. తల్లిదండ్రులు గ్రామస్తులు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఉత్తమ నాయకుని ఎన్నుకునేందుకు ఎన్నికలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కేవీరెడ్డి, విజయభాస్కర్ , ప్రిన్సిపాల్ వేణుమాధవ్, ఏవో నాగరాజు, ఉపాధ్యాయు బృందం , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ మాధవాపురంలో గణిత దినోత్సవ సంబరాలు

## విద్యార్థులు ఇప్పటినుండే ప్రయోగాల వైపు మొగ్గు చూపాలి

## ప్రధానోపాధ్యాయులు సంకా భద్రి నారాయణ




మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ ) :** ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మహబూబాబాద్ మండలం మాధవాపురం ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సంకా బద్రి నారాయణ గారు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం విద్యార్థులు తయారుచేసిన 15 గణిత నమూనాలతో కూడిన మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం అనంతరం వారు మాట్లాడుతూ “ఇలాంటి ప్రదర్శన ద్వారా విద్యార్థులు గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టుకొని, గణితంలో పట్టు సాధించాలని మరియు గణితంలో నైపుణ్యం ఉన్నవారు దేన్నైనా సాధించగలరని విద్యార్థులను ప్రోత్సహించారు”. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు చొల్లేటి పరమాత్మ చారి మరియు ఉపాధ్యాయ బృందం స్నేహలత , నాగయ్య, రమాదేవి , బాబు రెడ్డి ,సుజాత, సౌభాగ్య, హైమావతి మమత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆదేశాల అనుసారం తల్లిదండ్రుల సమావేశాన్ని కూడా ఘనంగా నిర్వహించారు ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించండి

## టిపిసిసి ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య.



వరంగల్**(అరుణ ప్రభ న్యూస్ ) :** గిరిజన కోటలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని టిపిసిసి ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి నాయకులకు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మునిషి కి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రాయపురం సాంబయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో గిరిజన రిజర్వేషన్లు లో ఏకలవ్య సామాజిక వర్గానికి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ తరపున మహబూబాబాద్ అసెంబ్లీ స్థానాన్ని ఆశించి టిక్కెట్ రాకపోయినా పార్టీ ఆదేశం ప్రకారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పనిచేయడం జరిగిందని,పార్లమెంట్ ఎన్నికలలో



మహబూబాబాద్ స్థానాన్ని ఆశించడం జరిగిందని టిక్కెట్ రాకపోయినా పార్టీ ఆదేశా ప్రకారం అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయడం జరిగిందన్నారు. నిత్యం ప్రజలలో ఉంటూ పార్టీ ఇచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లడం జరుగుతుందని నాలాంటి సామాజిక వర్గానికి కనీసం ఎమ్మెల్సీ గానైనా అవకాశం కల్పించి, మా గొంతును చట్టసభలలో వినిపించే అవకాశం కల్పించాలని పార్టీ పెద్దలను కోరడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సామాజిక వర్గం ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో మమేకమై కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడిన ఏకలవ్య సామాజిక వర్గానికి చెందిన నాకు అవకాశం కల్పించడం వలన సామాజిక న్యాయం పాటించిన వారవుతారు అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామని ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన కోసం చేస్తున్న కృషిలో భాగంగా నైనా నాలాంటి వారిని గుర్తించాలని, మా గొంతును, మా వేదనను చట్టసభల్లో వినిపించే విధంగా అవకాశం కల్పించాలని పార్టీ పెద్దలను మనస్ఫూర్తిగా మీడియా మిత్రులను పార్టీ కార్యకర్తలను నాయకులను కుల సంఘాలను సహకరించవలసిందిగా పేర్కొన్నారు.

# ప్రతి అడుగు అభివృద్ధి వైపే అంటూ దూసుకుపోతున్న పాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక :**(అరుణ ప్రభ న్యూస్ ) :** – పినపాక శాసనసభ్యుడుగా ఎన్నికై, నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తూ, ప్రజల అభీష్టాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ప్రతి అడుగు ప్రజల కోసం, ప్రతి పథకం ప్రజా సంక్షేమం కోసం అంటూ ముందుకు దూసుకుపోతున్నారు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని కొమరారం నుండి గుండాల మీదగా శెట్టిపల్లి వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలకు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి, సాధ్యమైనంత త్వరగా ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పాయం తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వడ్త్య దేవేందర్ నాయక్



**(అరుణ ప్రభ న్యూస్ ) :** దేవరకొండ పట్టణం కన్యాక పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఈరోజు జరిగిన గౌరు శ్రీనివాసులు ధనలక్ష్మి ల కూతురు "అనుషా చానక్యా"ల వివాహ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవందర్ నాయక్ గారు. ఈ సందర్భంలో ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, దేవరకొండ యంపీపి జాని యాదవ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, తిమ్మాపురం %ూాజూ% చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, బస్వారెడ్డి, శ్రీను, గడ్డం వెంకటయ్య, కొప్పుల సురేందర్ రెడ్డి, ఎరుకల అశోక్ తదితరులు ఉన్నారు.

## 2 రోజు సీఆర్టిల సమ్మెకు మద్దతు తెలిపిన పలు సంఘ నాయకులు

### కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్



**(అరుణ ప్రభ న్యూస్ ) :** భద్రాచలం ( ) ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఆరు నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ సీఆర్టీలు చేస్తున్న సమ్మె 2 రోజుకు చేరుకుంది. ఐటీడీఏ ముందు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 2 వ రోజు సమ్మెలో ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఆర్టి ఉపాధ్యాయుల డిమాండ్ లైన రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 2100 మంది ఏదైనా ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేసి, 61 సంవత్సరాలతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను చెల్లించాలని, అర్హత కలిగిన వారిని రెగ్యులరైజేషన్ చేయాలని, గత 6 నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్సీయల్ ఉపాధ్యాయ సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టిపిఆర్టీయూ వ్యవస్థాపకులు టిపిపిఎస్సి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్, టిపిఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రవి, టిపిటిఎఫ్ మాస పత్రిక సంపాదకులు మునిగడప రామాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజు గిరిజన సంక్షేమ శాఖ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యులు రామారావు, బద్రు, నరసింహారావు, రవి యూటీఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు వివిధ కుల సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్



దిండి, **(అరుణ ప్రభ న్యూస్ ) :** ,శంషాబాద్ కే ఎల్ సి సి కన్వెన్షన్ లో శుక్రవారం రాత్రి జరిగిన మల్లేపల్లి మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి గార్ల కుమార్తె సంజన రెడ్డి రామ్ నితిన్ రెడ్డిలా నిశ్చితార్థ వేడుకలలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఒడిత్య దేవేందర్ నాయక్ ,మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, సిరాజ్ ఖాన్, సిరందాసు కృష్ణయ్య, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, సిపిఐ నాయకులు పల్లా నరసింహారెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### -ప్రతి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి

### -మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు



**(అరుణ ప్రభ న్యూస్ ) :** దేవరకొండలోని పెద్ద దర్గా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతులు మహ్మద్ హాజీమియా , నబీనా,అబ్దుల్ ఖాదర్ కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల మహ్మద్ హాజీమియా , నబీనా,అబ్దుల్ ఖాదర్ కుటుంబాలను మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......ప్రతి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి ఆయన డిమాండ్.వారి మరణం బాధాకరమని ఆయన అన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బొడ్డు గోపాల్ గౌడ్, రమావత్ తులిసిరాం,సయ్యద్, మైబెల్లి,అఫ్రోజ్, బాబా,రియజ్,తదితరులు ఉన్నారు.

## శాసన మండలిలో శనివారం భూభారతి బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంగా

# రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రసంగం

### వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో

### భూ భారతి చట్టం మాకు రెఫరండమే...

### మనిషికి అన్నిటికంటే విలువైనది భూమి...

### జీవితం భూమి చుట్టూ తిరుగుతుంది

### ప్రపంచంలో అన్నింటికన్నా విలువైనది ...

### ఉత్తమమైనది ....

### ప్రాణప్రదమైంది, బతుకునిచ్చేది...

### బువ్వపెట్టేది.... భూమి ఒక్కటే.



**(అరుణ ప్రభ న్యూస్ ) :** ఏ చరిత్ర చూసినా భూమి కోసం పోరాటాలు, మనకు తెలిసిందే. లి మనిషికి తన భూమి అంటే ప్రాణం.. అటువంటి ప్రాణాన్ని యమధర్మరాజు లాంటి ధరణి తీసుకుపోతే వారి గతి ఏమిటి? కానీ యుముడి నుంచి తెలివిగా తన భర్త ప్రాణాలను తెచ్చుకున్న సతీ సావిత్రిలా ఇప్పుడు భూభారతితో ధరణిలో పోయిన భూములు ఇప్పుడు తిరిగి హక్కుదారులకు చేరే పరిస్థితి ఏర్పడిందిలి ఆనాటి నియంతృత ప్రభుత్వం నలుగురి కోసం ఒకరిద్దరు కలిసి చట్టాన్ని తయారు చేస్తే... ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం నాలుకోట్ల మంది కోసం అందరి అభిప్రాయాలను... ఆలోచనలను... సూచనలను... సలహాలను... ప్రజల ఆకాంక్షలను పరిగణ లోకి తీసుకొని చట్టాన్ని రూపొందించాం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నేరుగా ఉపయోగపడే భూభారతి రానున్న కాలంలో దేశంలోని ఎన్నో రాష్ట్రాలకు మార్గదర్శి కానుంది. ఇటువంటి బిల్లును చూసి బి ఆర్ ఎస్ నేతలకు కన్నుకుట్టింది. ఇటువంటి చట్టం చేయలేకపోయామే అన్న బాధ, భూభారతి ప్రజామోదం పొందిందన్న ఉక్రోషం వారికి నిద్ర పట్టనీయడం లేదు. అందుకే శాసనసభలో గలాటా చేశారు. అయితే ప్రజలకు వీరి కపట నాటకం అర్థమయిపోయింది భూభారతి పేరులోనే ప్రత్యేకత ఉంది. భూమిని భారతదేశాన్ని కలిపే ఈ భూభారతి నిజంగా ప్రజలకు మంగళప్రదమైన హరతిని పడుతుంది. భూ యజమానుల జీవితాల్లో సరికొత్త కాంతులను ప్రసరింపజేస్తుంది. ముందుంది ముసళ్ల పండగ అంటుంటారు.. ఈ భూభారతి పూర్తిగా అమలులోకి వస్తే బి ఆర్ ఎస్ పెద్దలు దోచుకున్న భూముల వివరాలు బయటపడతాయి.. అప్పుడు తెలుస్తుంది ఈ చట్టం పవర్ ఏమిటో..

2024 భూభారతి చట్ట మా ఇందిరమ్మ ప్రభుత్వానికి శ్రీరామరక్ష వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భూ భారతి చట్టం మాకు రెఫరండమే...

మన దేశంలో కానీ రాష్ట్రం లో కానీ 2014కు ముందు కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు ...సంస్కరణలు ...చట్టాలు ఈనాటి వరకు కూడా రైతులకు సామాన్యులకు ఎంతో మేలు చేశాయి. 2020 నూతన రెవెన్యూ చట్టం... మరియు ధరణి పోర్టల్ కర్త, కర్మ, క్రియా... ధరణి ఒక విప్లవాత్మకం అని చెప్పిన... ఆనాటి ముఖ్యమంత్రి... ఈనాటి ప్రతిపక్ష నేత గౌరవనీయులు... కె.సి.ఆర్. గారు తెలంగాణ సమాజంలో సృష్టించిన విధ్వంసం ఏమిటో ఈ ఇక్కడ ఉన్న మనందరికీ తెలిసిందే తెలంగాణ ప్రజానీకం తమ భూముల విషయంలో పెట్టుకున్న ఆశలను... ఆకాంక్షలను... గత పది సంవత్సరాలలో బి.ఆర్.ఎస్. ప్రభుత్వం... సమాధి చేసింది రెవెన్యూ సంస్కరణల పేరుతో.... గత ప్రభుత్వం చేసిన దాష్టికానికి తెలంగాణ ప్రజానీకం అనుభవించిన బాధలు అన్నీ.. ఇన్నీ కావు ధరణి పేరిట బి.ఆర్.ఎస్. సర్కారు చేసిన నిర్వాకం తెలంగాణ రైతాంగం పాలిట ఒక భూతంగా మారింది తెలంగాణ ప్రజల ఆలోచనలు.. ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాలు తీసుకురావాలి... తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ఉండాలి... కానీ గడీల మధ్య కూర్చొని ఇద్దరు వ్యక్తులు కుట్రపూరితంగా, మోసపూరితంగా తీసుకొచ్చిన ధరణి చట్టం వల్ల అన్నం పుణ్యం ఎరగని అమాయక రైతులు8 రోడ్డున పడ్డారు విత్తు మంచిద్కైతే... చెట్టు మంచిదవుతుందనే సామెత... చట్టం మంచిద్కైతే ప్రజలకూ మేలు జరుగుతుంది... కానీ ఈ చట్టం వలన ప్రజలు ఎంతగానో నష్టపోయారు...

దుక్కి చాలని చేనుకి... ఎరువెంత వేసినా వ్యర్థమే.... ప్రజలకు పనికిరాని ఈ చట్టాలు ఎన్ని చేసినా శూన్యమే...

ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు .

చట్టాలు ...

సంస్కరణలు ...

ఎప్పుడు కూడా ప్రజలకు ఉపయోగపడేలా, ప్రజా కోణంలో ఉండాలి... సమాజం పురోగమన దిశలో పయనించేలా ఉండాలి... లేదా ఇబ్బందులను కనీసం కొంత మేరకైనా తగ్గించాలి... కానీ.. దీనికి భిన్నంగా గత ప్రభుత్వం ఆనాడు నూతన రెవెన్యూ చట్టం ద్వారా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ఇందుకు భిన్నంగా ఉంది. తెలంగాణ సమాజం తిరోగమన దిశలో ప్రయాణించే విధంగా, సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలను సృష్టించింది

తెలంగాణ విప్లవాల గడ్డ... పేమకు ప్రాణమిచ్చే తెలంగాణ...

అహంకారాన్ని సహించదు.. అని శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో రుజువైంది

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ధరణికి ఓటేస్తారో.. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్తున్న కాంగ్రెస్ కు ఓటేస్తారో తేల్చుకోండి అని ఆనాటి పెద్ద మనిషి ఇచ్చిన పిలుపుకు తెలంగాణ ప్రజానీకం ఏ తీర్పు ఇచ్చిందో మన అందరికి తెలుసు. తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత ముగింపు పలికేలా భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చాం తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఏ సమస్యలు తీరుతాయని ఆశించామో ఆ సమస్యలు తీరకపోగా, పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు తెచ్చిపెట్టాయని చెప్పడానికి చక్కటి ఉదాహరణ -2020 రెవెన్యూ చట్టం ప్రజల ఆలోచనలు, ఆకాంక్షల మేరకు చట్టాలు చేయకుండా పాలకులకు అనుకూలంగా వారి అవసరాలకు అనుగుణంగా చీకటి గదుల్లో ఒకరిద్దరు కలిసి రాత్రికి రాత్రే చట్టాలు చేస్తే వాటి ఫలితాలు ఎలా ఉంటాయో 2020 ఆర్వోఆర్ చట్టం ఇందుకు నిదర్శనం. అప్పటివరకు ఏ భూసమస్య లేని రైతులకు ఈ చట్టం కొత్త సమస్యలను తెచ్చిపెట్టాయి.

ధరణి చట్టంలో ఉన్న లోపాలు ..

ధరణి రికార్డుల సవరణకు ఏ అధికారికి అధికారం లేదు.

ప్రతి సమస్య పరిష్కారానికి కోర్టు మెట్లు ఎక్కాల్సిందే. ప్రతిరోజు కొన్ని వేల కేసులు రాష్ట్రంలోని వివిధ సివిల్ కేసులు నమోదు అవుతున్నాయి.

ఒక్కప్పుడు రైతుకు భూమికి సంబంధించి ఏ కష్టం వచ్చినా రెవెన్యూ కార్యాలయాల్లో పరిష్కారం దొరికేది. కానీ ధరణి వచ్చిన తరువాత రైతులు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చింది. వేల రూపాయలు ఖర్చుపెట్టుకొని చెప్పులు అరిగేలా కోర్టుమెట్లు ఎక్కడం దిగడంతో రైతు జీవితం గడచిపోతుంది.

ఎలాంటి అప్పీల్, రివిజన్ చేసుకునే మెకానిజం లేదు.

భూరికార్డుల ప్రక్షాళన జరుగుతున్న సందర్భంగా చిన్నా చితక సమస్యలు ఉన్నాయని తరువాత రోజుల్లో పరిష్కారం చేస్తామని పార్టు-బి అనే జాబితాలో పొందుపర్చారు. మిగతా భూములను పార్టు-ఏ లో చేర్చి కొత్త పాసుపుస్తకాలు ఇచ్చారు.

భూ రికార్డుల ప్రక్షాళన సమయంలో పార్టు-బి లో చేర్చిన భూములకు ఎలాంటి పరిష్కారం ఈ చట్టం చూపలేదు.

కొత్తగా ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలలో కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేస్తామని ఒక వేళ పట్టాదారు చనిపోతే ఆ సభ్యుల పేరు మీద పట్టా మార్పిడి ఆటోమెటిక్‌గా చేస్తామని చెప్పారు.

కానీ పాసుపుస్తకంలో అలాంటి వివరాలు ఏవీ ఇప్పటికీ నమోదు కాలేదు. మరోపక్కా మ్యుటేషన్ చేసే ముందు విచారణ చేసే అధికారం లేకపోవడంతో భాగపంపకాలలో అన్నాదమ్ముళ్ల మధ్యన ఆస్తి తగాదాలు పెరిగాయి.

భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం గా భూభారతి చట్టం

భూభారతి పేరులోనే ప్రత్యేకత ఉంది. జననీ, జన్మభూమి ఈ రెండూ మనిషి జీవితాన్ని ప్రభావితం చేసేవే. కన్నతల్లి, మాతృదేశం మనకు ముఖ్యం. మన దేశ ఔన్నత్యం, ఆత్మీయతలు జన్మభూమితోనే ముడిపడి ఉన్నాయి. దేశంలోని 18 రాష్ట్రాలలో ఉన్న ఆర్ ఓ ఆర్ చట్టాలను పూర్తిగా అధ్యయనం చేసి వాటిని వడపోసి ప్రజలకు అత్యంత ఉపయోగపడేలా ఈ నూతన చట్టానికి ప్రాణం పోశాం, రంగారెడ్డి జిల్లా యాచారం మండలం, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలంలో పైలట్ ప్రాజెక్టు ప్రాజెక్ట్ నిర్వహించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విస్తృతస్థాయిలో అభిప్రాయాలను సూచనలు సలహాలను స్వీకరించడం జరిగింది. ఈ బిల్లు దేశానికే దిక్సూచిగా ఉంటుందని చెప్పడానికి గర్వపడుతున్నాను. ఒక విధంగా చెప్పాలంటే జాతీయస్థాయిలో నెంబర్ వన్ గా దేశానికి ఆదర్శంగా ఒక రోల్ మోడల్ గా ఈ చట్టం ఉండబోతుంది.

## సీపీఐ బహిరంగ సభ విజయవంతానికి ప్రజలవద్ద విరాళం...




డిండి...**(అరుణ ప్రభ న్యూస్ ) :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)వంద సంవత్సరాల వేడుకల సందర్భంగా డిసెంబర్ 30 తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే భారీ ప్రదర్శన అనంతరం ఎన్జీ కళాశాలలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ప్రజల నుండి శుక్రవారం డిండి మండల కేంద్రంలో సిపిఐ మండల నాయకత్వం విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుబొడ్డుపల్లి వెంకటరమణ,జిల్లా సమితి సభ్యులు తూము బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, మండల సహా కార్యదర్శులు బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్ రెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు కేశవులు,ఎలిమినేటి హుస్సేన్,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## షాపింగ్ మాల్‌ను ఎంపీ శ్రీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి శ్రీ మల్‌రెడ్డి రాంరెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు



(అరుణ ప్రభ న్యూస్): కొత్తపేట్‌లో నూతనంగా ఏర్పాటైన శ్రీ వైభవం షాపింగ్ మాల్‌ను గౌరవ చేవెళ్ల ఎంపీ శ్రీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారు మరియు గౌరవ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్‌రెడ్డి రాంరెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ సభ్యులు శ్రీ సంకేపల్లి సుధీర్ రెడ్డి గారు, శ్రీ చలమల్ల కృష్ణా రెడ్డి గారు, ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధ ధీరజ్ రెడ్డి గారు, అలాగే ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన మండల నాయకులు.




పర్వతగిరి (అరుణ ప్రభ న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమింపబడిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డిని శనివారం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.అనంతరం మండలంలో రైతులు పండించే పంటల వివరాలు భూముల స్వభావం గురించి మండల నాయకులు చైర్మన్ కు వివరించారు.మండలంలో విత్తన అభివృద్ధి పంటల కోసం సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు భాస్కర్ నాయక్ ,మోహన్ నాయక్ రవి, చిరంజీవి పాల్గొన్నారు

## రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. -ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు




పర్వతగిరి (అరుణ ప్రభ న్యూస్): హైదరాబాద్ లో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకి పర్వతగిరి మండలానికి చెందిన రైతుల రుణమాఫీ కానీ లిస్టును ఎమ్మెల్యే కి అందజేసి బ్యాంకులవారీగా వివరించి చెప్పిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్. పర్వతగిరి మండల కేంద్రంలోని పలు బ్యాంకుల్లో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని తెలిపారు. రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందొద్దని, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. కొన్ని సాంకేతిక లోపం వల్ల రుణమాఫీ కాలేదని ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యే విధంగా సంబంధిత శాఖ మంత్రి తో మాట్లాడి రుణమాఫీకి కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పర్వతగిరి మండల లోని అన్ని గ్రామాల రైతులకు బ్యాంకులో రుణమాఫీ అయ్యే విధంగా కృషి చేస్తామని మా నాయకుడు కేఆర్ నాగరాజు ఈ ప్రాంత రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నార%ఎ%ని శ్రీనివాస్ నాయక్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు భాస్కర్ నాయక్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కీర్తి సుధాకర్ గురు స్వామి 18 నారికేల పడిపూజ మహోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్



మహబూబాబాద్ (అరుణ ప్రభ న్యూస్): శ్రీ ధర్మశాస్త్ర దేవాలయ గురుస్వాముల ఆధ్వర్యంలో కీర్తి సుధాకర్ గురుస్వామి 18 నారికేల పడిపూజ మహోత్సవం శుక్రవారం ఆలయ ప్రధాన మంత్రివర్యులు కల్లూరి మఠం విష్ణు నారాయణ పొట్టి దివ్య హస్తములచే అయ్యప్ప స్వామి దివ్య పడిపూజను కేసముద్రం విలేజ్ లో గ్రామ అయ్యప్ప భక్త బాంధవుల సమక్షంలో స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో కొబ్బరి చెట్టు నాటడం జరిగినది.అనంతరం పడిపూజ మహోత్సవం ప్రారంభమై 11 గంటల 15 నిమిషాలవరకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సుధాకర్ స్వామికి, విష్ణు నారాయణ పొట్టి స్వాములకు శాలువాలతో సత్కరించి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల గురు స్వాములు మార్క్ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్,ఆలయ అధ్యక్షులు వోలం చంద్రశేఖర్, కార్యదర్శి పోలేపల్లి యాకూబ్ రెడ్డి,నాగేశ్వర చారి,ధర్మకర్తలు చింత నాగేశ్వరరావు, తంగళ్ళపల్లి భాస్కర్, అన్నదాన ప్రసాద వితరణ మండలి కూరెళ్ళి సతీష్, పెరుమాండ్ల ఎల్ల గౌడ్, సోల్జర్ మిత్రులు కేసముద్రం విలేజ్ మట్టి గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ గురు స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



## బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



మహబూబాబాద్ అర్బన్ (అరుణ ప్రభ న్యూస్): పాఠశాల దశలోనే విద్యార్థులు గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మాడిశెట్టి సూర్యప్రకాష్ అన్నారు. ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లిలో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితంలో క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ 2012 సంవత్సరము నుండి భారతదేశంలో ప్రతి సంవత్సరం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు డిసెంబర్ 22ను గణిత దినోత్సవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు.గణితం సకల శాస్త్రాలకు మూలమని అన్నారు. భారత దేశంలో అనేకమంది గణిత శాస్త్రవేత్తలు ఉన్నారని వారిలో శ్రీనివాస రామానుజన్ ఎంతో గొప్పవారని అన్నారు. శ్రీనివాస రామానుజన్ జీవించింది 32 సంవత్సరాల తక్కువ కాలమే అయినప్పటికీ గణితంలో భారతదేశానికి ఎనలేని కీర్తిని సాధించి పెట్టారని వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, జి పవన్ రాజ్, వి శ్రీదేవి, బి కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్,కుప్పం సూర్య తేజ, బానోతు శంకర్, గిద్దె శృతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు దుప్పట్లను పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి





పాలకుర్తి (అరుణ ప్రభ న్యూస్): పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలో లయాన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి సహకారంతో ఎర్రబెల్లి రాఘవరావు ఆధ్వర్యంలో సుమారు 55 దుప్పట్లను పేద ప్రజలకు, మరియు పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు 20 ఆల్ ఇన్ వన్ గైడ్లను అందజేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య, కార్యదర్శి చిదిరాల మహేందర్, కోశాధికారి పబ్బ సంతోష్, చార్టెడ్ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి రాఘవరావు, జెడ్సి బజ్జూరి వేణుగోపాల్, పి జెడ్ సి నంగునూరు రవీందర్, లయన్స్ మెంబర్ కృపాకర్, మరియు స్కూల్స్ ప్రిన్సిపాల్ దేవేందర్ తదితరులు అందజేశారు

## భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన విజయవంతం

జిల్లా లోని అన్ని శాఖల అధికారుల పాత్ర ఎంతో అభినందనీయం : కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ( అరుణ ప్రభ న్యూస్ ) : రాష్ట్రపతి పర్యటన విజయవంతంలో అధికారుల పాత్ర అభినందనీయం అధికారులను అభినందించిన మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన విజయవంతం చేయడంలో జిల్లా స్థాయిలోని అన్ని శాఖల అధికారుల పాత్ర ఎంతో అభినందనీయమని వారు ఎంతో బాధ్యతాయుతంగా వారి విధులు నిర్వహించారని మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతంఅన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది శనివారంతో ముగియడంతో ఆమె ఢిల్లీకి బయల్దేరిన అనంతరం కలెక్టర్ గౌతం మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17న హకీంపేట విమానాశ్రయానికి చేరుకొన్నప్పటి నుంచి ఐదు రోజుల పాటు తిరిగి వెళ్ళేంత వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఒకరినొకరు సమన్వయం చేసుకొంటూ ఎంతో బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహించారని పర్యటన విజయవంతంలో వారి భాగస్వామ్యం ఎంతగానో ఉందని అభినందించారు. రాష్ట్రపతి రానున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో ఎంతో కృషి చేశారని తెలిపారు. అలాగే పోలీసు అధికారులు, సిబ్బంది , జిల్లా రెవెన్యూ శాఖ, సవాచార, రహదారులు, విద్యుత్తు, అటవీ శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, సివిల్ సప్లయి, అగ్నిమాపక శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పని చేయడం వల్లే రాష్ట్రపతి పర్యటన విజయవంతంగా ముగిసిందని ఈ విషయంలో పర్యటన ప్రారంభం నుంచి మొదలుకొని ముగిసేంత వరకు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బంది అందరికీ కలెక్టర్ గౌతం అభినందనలు తెలిపారు

## శంషాబాద్ మండల మున్సిపాలిటీ ఎలక్ట్రీషన్ కార్మిక యూనియన్ సంఘం నూతన కమిటీఅధ్యక్షులు చిన్నగండు భాస్కర్

నన్ను అధ్యక్షుని ఎంచుకున్న అందుకు నాతోటి కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు



(అరుణ ప్రభ న్యూస్):దశంషాబాద్ : ఎలక్ట్రిషన్ వృత్తిలో ఉన్న ప్రతి కార్మికుడు ముందు జాగ్రత్తగా ఉంటూ తమ వృత్తిని నిర్వహించుకోవాలని శంషాబాద్ మండల,మున్సిపాలిటీ ఎలక్ట్రిషన్ కార్మిక యూనియన్ సంఘం అధ్యక్షులు చిన్నగండు భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు నాతోటి కార్మికులకు నాపై నమ్మకం నుంచి నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకోనందుకు కృతజ్ఞతలు తెలిపారు . శంషాబాద్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ...ఎలక్ట్రిషన్ కార్మికులంతా ఒకతాటిపై లేనందున విద్యుత్ ఘాతుకాలు సంభవించినప్పుడు వారి కుటుంబం చిన్న భిన్నం అవుతుందని ఆయన తెలిపారు.దీంతో ప్రతి కార్మికుడు ఎలక్ట్రిషన్ యూనియన్ సంఘంలో చేరి తమ హక్కులను సాధించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు.శంషాబాద్ మండల ఎలక్ట్రిషన్ యూనియన్ సంఘం శంషాబాద్ రిజిస్ట్రేషన్ నెంబర్173/2016ను ప్రతి ఒక్కరు ఏ సమస్య వచ్చిన నేను ఉన్నాను అంటూ బాధ్యత స్వీకరించారూ తెలుసుకోవాలని ఆయన సూచించారు

# ఖబర్దార్ అంబేద్కర్ ద్రోహుల్లారా అంబేద్కర్ జోలికి వస్తే ఊరుకునేది లేదు

కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్.

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను కించపరుస్తూ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని భారీ నిరసన ర్యాలీ

మద్దతు తెలియజేసిన దళిత,గిరిజన,ప్రజా,విద్యార్థి సంఘాలు



మహబూబాబాద్ అర్బన్ (అరుణ ప్రభ న్యూస్): అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్త్ రఫ్ చేయాలని, అదే విధంగా అతని పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని, మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలని సామాజిక దళిత, గిరిజన,ప్రజా,విద్యార్థి సంఘాల నేతల ఆధ్వర్యంలో కిసాన్ పరివార్ సభ్యుడు (ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు)గుగులోతు శివవర్మ నాయక్ అధ్యక్షతన ముఖ్య




అతిథిగా లికిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ ముఖ్య అతిథిగా హాజరై మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బస్ స్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరవ్యాఖ్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ చిత్ర పటాలు చేబూని భారీ నిరసన చేపట్టారు, అమిత్ షా ఖబడ్దార్ , అంబేద్కర్ జిందాబాద్, రాజ్యాంగం వర్ధిల్లాలి, అంటూ నినాదాలతో మానుకోట పట్టణంలో మార్మోగించారు.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు..... సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ లో ముఖ్య అతిథిగా హాజరైన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ గారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో, అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు, భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు... ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు .... ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు, తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు.. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు దళిత,గిరిజన,ప్రజా సంఘాల,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నేతలు మహమ్మద్ ఫరీద్, సీనియర్ జర్నలిస్టు డివై గిరి,ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, కిషన్ నాయక్,నీరుడు సమేల్, కన్నా,విద్యార్థి జన సమితి మనోజ్, లు మద్దతు పలికి మాట్లాడారు ...... అమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు.. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.... ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సభ్యులు విష్ణు నాయక్, గోర్ సేన బిచ్చు నాయక్,హరి నాయక్,ఎల్ హెచ్పిఎస్ జిల్లా నేతలు శ్రీను నాయక్,ఎల్ ఎస్ ఓ జిల్లా నాయకులు గుగులోతు వెంకటేష్ నాయక్,బానోతు జవహర్లాల్ నాయక్, కిసాన్ పరివార్ టీమ్ సభ్యులు ఎదలి వెంకన్న, గణేష్, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు



## నిత్యాలంకృతుడై భక్తులను అనుగ్రహిస్తున్న ఆనంద నిలయుడు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ( అరుణ ప్రభ న్యూస్ ) : మల్కాజిగిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం గోదాదేవి జన్మ నక్షత్రం పూర్వపాల్గుని (పుబ్బ) ను పురస్కరించుకొని ఆలయంలో కొలువైయున్న శ్రీ మహాలక్ష్మి, గోదాదేవి అమ్మవార్లకు గాజులతో ప్రత్యేక అలంకరణ గమనించారు. ఆలయంలోని మూలవిరాట్ స్వామివారు చిన్న రేగు పండు నుండి 25 రకముల ఫలాలపై తిరుణామాన్ని అలంకరించుకొని భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు మాట్లాడుతూ విష్ణువు అనగా సర్వవ్యాపకుడు అన్నిటిలో కలవాడు సూక్ష్మాతి సూక్ష్మం నుంచి బ్రహ్మాండము అంతా కూడా వ్యాపించి ఉన్నవాడు శ్రీమన్నారాయణుడు. కలియుగంలో కలినుండి జనులను రక్షించడానికి కలియుగ వేంకటేశ్వరుడిగా వెలిశాడు. స్వామివారికి అలంకరణ అంటే చాలా ప్రీతి, అట్టి స్వామివారికి ఆలయంలో నిత్యాలంకృతుడై భక్తులను అనుగ్రహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఏ బి రవీందర్ రెడ్డి, అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు, క్లర్క్ సుధాకర్, శ్రీవారి సేవ బృందం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భారత ప్రజలకు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా క్షమాపణలుచెప్పాలి



పాలకుర్తి ( అరుణ ప్రభ న్యూస్ ) : పాలకుర్తి మండల కేంద్రంలోజమిలి ఎన్నికల పేరుతో మరోసారి కుట్రలు లేపి భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు, కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని నిరసన వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా హెూం మంత్రి అమిత్ షా మాట్లాడడం హాస్య ప్రదమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని సవరిస్తూ మన ధర్మాన్ని అమలు చేయడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను బిజెపి కాలరాస్తుందని.అంబానీ అదానీలకు ఊడిగం చేస్తూ కార్పొరేట్ సేవలో మునిగిపోయిందని ఆరోపించారు. కుల మతాల మధ్య కొట్లాటలు సృష్టిస్తూ దేశ ఐక్యతను మంటగల్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పైన ప్రమాణం చేసి పదవి అనుభవించడం అలాంటి గొప్ప మహానుభావుని అవమానించడం అవహేళన చేయడం బిజెపి రాజనీతికి నిదర్శనం అన్నారు. ప్రజా సమస్యల ఏజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంట్ సమావేశాల సమయాన్ని వృధా చేయడం సరైనది కాదని ఆయన హితువు పలికారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది అన్నగారిన ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, భూమా వెంకన్న, వేల్పుల కొమురయ్య, శివరాత్రి సోమయ్య, సిఐటియు నాయకులు ఎల్లయ్య, గడ్డం పరశురాములు, ఎడవెల్లి కుమార్, రాచర్ల రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రఎస్సీ సెల్ కో కన్వీనర్ను సన్మానించిన నాయకులు



రాయపర్తి( అరుణ ప్రభ న్యూస్ ) : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కో కన్వీనర్ గా కొత్తూరు గ్రామానికి చెందిన కందికట్ల రాజయ్య రాష్ట్ర అధ్యక్షులచే నియామక పత్రం అందుకొని శనివారం రాయపర్తి మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, కొడకండ్ల మండల నాయకులు సోమారపు శ్రీకాంత్ రాజయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయిత అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి ( అరుణ ప్రభ న్యూస్ ) : పాలకుర్తి మండల కేంద్రంలోని భాసరత్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేకు కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన స్థానిక శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి .క్రిస్టియన్ సోదరులు ప్రేమ, శాంతి, సామరస్యానికి ప్రతీకలని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని క్రిస్టియన్ సమాజం ఆరోగ్యం, విద్య, మరియు సేవామూల్యాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని. క్రిస్టియన్ సోదరులు సాంఘిక సమతా సిద్ధాంతాలకు ఆచరణ రూపాన్ని అందించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని. క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అవసరమైన ఆర్థిక సహాయ పథకాలు, ఆశ్రమాల అభివృద్ధి, మరియు పుణ్యక్షేత్రాల పునరుద్ధరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.క్రిస్టియన్ సోదరులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేకంగా స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టారు, నియోజవర్గం క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ,లావద్యా మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ నల్ల శ్రీరాములు , గిరి గాని కుమార్ స్వామి గౌడ్ , మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,సురేష్ నాయక్ మహేందర్రెడ్డి , బైరు భార్గవ్ ,కమ్మగాని నాగయ్య గౌడ్, జలగం కుమార్, పన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్, మరియు పాస్టర్లు ఇవి థామస్ ,ఆనందం ,జాన్ పాల్ ,కృష్ణమోహన్, రత్న , సుదర్శన్ , రక్షిత హేమలత,క్రైస్తవ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి ( అరుణ ప్రభ న్యూస్ ) : మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వివిధ ఆరోగ్య సమస్యలతో, ప్రమాదాల్లో గాయపడి మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యం చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు 31,500 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మందపురి మహేందర్, మండల పార్టీ నాయకులు గారె బిక్షపతి, ఎండి రఫీ, పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోషకాహార విలువలున్న ఆహారం తినాలి

- ప్రధానోపాధ్యాయులు మాన్సింగ్



( అరుణ ప్రభ న్యూస్ ) : తెలంగాణ ఆహారోత్సవం సందర్భంగా బూర్గం పహాడ్ మండల పరిధిలోని సందేళ్ల రామాపురం ప్రాథమిక పాఠశాలలో ఆహారోత్సవ కార్యక్రమాన్ని శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు . ఈ కార్య క్రమంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులు ఇంటి వద్ద వంటకాలు చేసుకొని పాఠశాలకు తీసుకొచ్చి ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి మాన్సింగ్ మాట్లాడుతు ప్రతిరోజ ఆహరంలో పౌష్టిక విలువలు సమపాళ్ళలో ఉన్నట్లయితే, నిరాధిక శక్తి మెరుగై, పిల్లలు ఆరోగ్య కరమైన బాల్యాన్ని గడపగలుగుతారని తెలిపారు . అందుకోసం ప్రతిరోజు ఆహరంలో పెండి పదార్థాలు, లభించే మొక్క జొన్న, రాగులు, పలాలు, కూరగాయలు, విటమిన్ ఏ అధికంగా ఉండే బొప్పాయి. ఆకుకూరలు మొలకైతనే హులు. ఎండిన పండ్లు ఓడిపప్పు, పాలు. గుడ్లు, మాసాహారం వంటి పోషకాలు ఉన్న ఆహారాన్ని పిల్లలకు అందించాలని తెలియజేశారు. అనంతరం ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. తల్లిదండులు వీటిని ఏ విధంగా చేశారు అని అడిగి తెలుసుకున్నారు. అన్ని పోషక లవణాలు అధికంగా లభించే రాగిలడ్డులు తయారు చేసిన శ్రీమతి భాగ్యలక్ష్మి కి పదార్థానికి ఎంపిక చేసి బహుమతులు అమ్మ - ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి నాగలక్ష్మి చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుప్పావై ప్రవచనం? - 6 వ రోజు



6 వ పాశురము :
(ఇసక పల్లి శివ ప్రసాద్ శర్మ)

గూడూరు (అరుణ ప్రభ న్యూస్): పుళ్ళుం శిలమ్బిన కాణ్ పుళ్ళరైయన్ కోయిల్ వెళ్ళై విళి శంగిన్ పేరరవం కేట్టిలైయో పిళ్ళాయ్! ఎళుందిరాయ్ పేయ్ములై నంజుండు కళ్ళ చ్చగడం కలక్కళియ క్కాలోచ్చి వెళ్ళత్తరవిల్ తుయిల్ అమరంద విత్తినై ఉళ్ళత్తు క్కొండు మునివర్గళుం యోగిగళుం మొళ్ళ ఎళుందరి ఎన్ఞ పేరరవం ఉళ్ళం పుగుందు కుళిరుందేలోర్ ఎమ్బావాయ్

తాత్పర్యము:

భగవదనుభవము క్రొత్తదవుట వల్ల ఈ వ్రతము గురించి తెలియక తానొక్కత్తె తన ఇంటిలో పడుకొని బయటకు రాకుండా వున్న ఒక అమ్మాయిని లేపుచున్నారు. ఆహారము సంపాదించుటకు పక్షులు లేచి కలకలాడుచున్నవి. ఆ పక్షులకు నాయకుడైన గరుత్మంతునకు స్వామీ యగు శ్రీ మహా విష్ణువు ఆలయములో తెల్లని శంఖము సమయము అయినది అని పెద్ద శబ్దము చేయుచున్నది. ఆ ధ్వని వినుటలేదా ! ఓ పిల్లా ! లే!. మేము ఎవరు లేపగా లేచామన్న అని కలుగవచ్చు .పుతనస్తనములందుండు విషమునారగించినవాడును . అసిరావేశము గలిగి చంప నుద్యమించిన కృత్రిమ శకటమును కేలుడునట్లు, పాలకై ఏడ్చి కాలు చాచి పొడి పొడి యగునట్లు చేసినవాడును, క్షీర సాగరమును చల్లని మెత్తని సుకుమారమైన శేషశయ్యపై లోకరక్షచింతనతో యొగనిద్ర సమరియున్న జగత్కారణభుతుడగు ఆ సర్వేస్వరుని తమ హృదయముల పదిలపరచుక్ని మెల్లగా లేచ్చున్న మునులును యోగులను హరి -హరి -హరి అనుచున్నప్పుడు వెల్లిన పెద్ద శబ్ధము మా హృదయములలో చొచ్చి, చల్లబరచి , మమ్ములను మేల్కొల్పినది. నీవునూ లేచి రా .

అవతారిక :

ధనుర్మాస వ్రతంలో చేయవలసినది, పొందవలసినది, దానికి తగు యోగ్యత మొదలైనవాటిని గురించి మొదటి ఐదు పాశురాలలోను వివరించింది గోదా తల్లి. అందరినీ ఉత్సాహంగా వ్రతంలో పాల్గొనజేసింది. ఈ మొదటి ఐదు పాశురాలను వ్రతానికి మొదటి దశగా (అభిముఖ్య దశ) చెపుతారు. ఇక 6 నుంచి 15 వరకు రెండవ దశ, అనగా ఆశ్రయణదశగా వర్ణిస్తారు. భగవంతుని సంశ్లేషము, సాక్షాత్కరము కావాలంటే జ్ఞానం కావాలి. ఆ జ్ఞానాన్ని పొందటానికి ఆచార్య కృప కావాలి. ఆచార్య కృపకావలెనంటే వారిని సమాశ్రయించాలి. భాగవదనుభవజ్ఞులైన సదాచార్య సమాశ్రయణమే భవగద్ జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. కావున యీ పది పాశురాలలో గోదా తల్లి భగవదనుభవాన్ని పొందిన పదిమంది గోపికలను మాతో కలిసిరండని, మీఅనుభవాన్ని మాకూ పంచండనీ, ఆ భగవదానందాన్ని మీరొక్కరే అనుభవించరాదనీ, అందరికీ పంచవలెనని గోపికారూవులు, సదాచార్యులైన ఆళ్వారు రూపాలను మేలుకొలుపుతోంది గోదాతల్లి. వ్రతంలో అనుభవం లేని ఒక గోపి కనులేపుతోందీ పాశురంలో.

(అఠాణారాగము – ఆదితాళము)
ప. చూడవె! సఖియరో! ఓ చిన్నదాన!
పడక వీడవె! పక్షులెగిరే కనవే!
చూడవే! సఖియరొ!
అ.ప. గడి వెడలిన గుడి శంఖ నాదములు
వడి బిలువగ వినలేదే! లేవవె! చూడవె! సఖియరొ!
1 చ. స్తన విషమును, పూతన, శకటాదుల
ప్రాణమ్ముల నవలీల హరించిన
పన్నగ శయనుని జగన్నాధుని
మనసున నిలిపి ధ్యానింపరాగదే!
చూడవె! సఖియరో
2. చ. మునులు యోగులును మెల్లనె లేచి
ధ్యానమగ్నులై 'హరి హరి' యన – నది
ఘనరవమై మా మనసులను జేరి
తనువు పులకింప నిదుర లేపినది
చూడవె! సఖియరో!
బితిరుప్పావై ఆరవ ప్రవచనం
6 వ రోజు – స్థిత ప్రజ్ఞుల దశ
ఆండాళ్ తిరువడిగలే శరణం
పాశురముజి
పుళ్ళుం శిలమ్బిన కాణ్ పుళ్ళరైయన్ కోయిల్
వెళ్ళై విళి శంగిన్ పేరరవం కేట్టిలైయో
పిళ్ళాయ్! ఎళుందిరాయ్ పేయ్ములై నంజుండు
కళ్ళ చ్చగడం కలక్కళియ క్కాలోచ్చి
వెళ్ళత్తరవిల్ తుయిల్ అమరంద విత్తినై
ఉళ్ళత్తు క్కొండు మునివర్గళుం యోగిగళుం
మొళ్ళ ఎళుందరి ఎన్ఞ పేరరవం
ఉళ్ళం పుగుందు కుళిరుందేలోర్ ఎమ్బావాయ్

ఈ రోజు నుండి మన ఆండాళ్ తల్లి ఒక్కొక్క ఇంటికి వెళ్ళి ఒక్కొక్క గోపబాలికలను లేపడం ప్రారంభిస్తుంది. మనకో సందేహం రావచ్చు. శ్రీకృష్ణ ప్రేమ అందరికీ సమానమైనప్పుడు కొందరికేమో నిద్ర పట్టడంలేదు, వెంటనే శ్రీకృష్ణుని దగ్గరికి వెళ్ళాలని అనిపిస్తుంటే మరి కొందరెలా నిద్ర పోతున్నారని మనకు అనిపించవచ్చు. ఇక్కడ ఒక రహస్యం ఉంది. భగవంతుని గుణాలు, ప్రేమ అనేవి ఒక మత్తు మందులాంటివి. అలాగే భగవంతుని గుణాలు ఒక్కొక్కరిపై ఒక్కోలా పనిచేసి కొందరికి నిద్రమత్తులో ఉంచేట్టు చేసాయే తప్ప వారికి శ్రీకృష్ణ ప్రేమ తక్కువని కాదు అని గమనించాలి. పైగా వారు సాత్విక నిద్రలో ఉన్నారు, మన నిద్ర లాంటి తామసిక నిద్ర కాదు అని గుర్తించాలి. శ్రీకృష్ణ పరమాత్మ రేండో అధ్యాయమంలో స్థితప్రజ్ఞుల గురించి చెప్పాడు. వారు ఎలా ఉంటారంటే అందరూ మేల్కొనే వద్ద వాల్లు పడుకొని ఉంటారు, అందరు పడుకొనే వద్ద వాల్లు మెలుకువగా ఉంటారు. సామన్యులు శారీరక సుఖాలలో మెలుకువై ఉంటారు. మరి ఏ జ్ఞానం లేకుండా ఉన్నది దేనిలో అంటే లోపల ఉండే మన విషయంలో, వెనకల ఉండి నడిపే వాడి విషయంలో జ్ఞానం శూన్యం. ప్రాపంచిక విషయాల్లో చాలా జ్ఞానం కల్గి ఉంటారు. మరి జ్ఞానులేమో ప్రాపంచిక విషయాలు అంతగా పట్టించుకోకుండా, భగవంతుని విషయంలో జాగరూపులై ఉంటారు. ఆలోపల ఉండే గోపికలూ అట్లాంటివారే. అందుకే మనం వాళ్ళను మన తోడుపెట్టుకొని భగవంతుని దగ్గరకు వెలితే తప్ప భగవంతుడు మనకేసి చూడడు. అలా భగవంతుని విషయంలో నిమగ్నమై ఉన్న ఒక పది మంది గోపికలను లేపుతూ భగవత్ జ్ఞాన దషల్లోని ఒక్కొక్క స్థితిని మనకు చూపిస్తూ మన ఆండాళ్ తల్లి మనకున్న పొరల్ని తొలగిస్తుంది. అప్పుడు మనకు భగవంతుని అనుగ్రహాన్ని పొందే యోగ్యత సంప్రాప్తిస్తుంది. ఈ రోజు లేపే గోపబాలిక ఒక చిన్ని పిల్ల. చిన్నపిల్లలు మనసులో చేతల్లో ఒకేరకమైన భావం కల్గి ఉంటారు. అలాంటి ఒక గోపబాలికను లేపుతూ "పుళ్ళుం శిలమ్బిన కాణ్ " పక్షులు అరుస్తున్నాయ్ లేవవోయ్. భౌతిక జీవితంలోనైనా అంతరమైన జ్ఞాన జీవితంలోనైన పక్షుల అరుపులే మనల్ని రక్షించేవి. అంటే రెండు రెక్కల పక్షులు మనకు తెల్లవారడాన్ని సూచించినట్లే, జ్ఞానము దానికి ఉచితమైన ఆచరణ అనే రెండు రెక్కలతో ఆకాశము అంటే అంతటా వ్యాపించి ఉన్న భగవతత్వములో విహరించే మహానుభావుల పలుకులు, మనల్ని అజ్ఞానములోంచి బయటకు తెచ్చే పక్షుల అరుపులు అవే. అందుకే మనవాల్లు ఒక గుర్తుగా చెప్పారు. లోపల గోపబాలిక వీళ్ళు చేసే అల్లరికి పక్షులు లేచి ఉంటాయి అని భావించినట్లుంది, మనవాళ్ళు రెండో గుర్తు చెప్పడం ప్రారంభించారు "పుళ్ళరైయన్ కోయిల్ వెళ్ళై విళి శంగిన్ పేరరవం కేట్టిలైయో పిళ్ళాయ్! " ఆ ఊరిలో ఉండే పక్షిరాజు అయిన గరుత్మంతుని స్వామి – విష్ణు ఆలయంలో తెల్లని పిలుపు శంఖం ధ్వని కుడా వినిపించడం లేదా ఓ చిన్నపిల్లా అని అంటుంది. అక్కడి దీప కాంతి శంఖం ఊదే వాడి బుగ్గలపై పడి శంఖం మెరుస్తుందని అండాళ్ తల్లి ఆలయ సన్నివేశాన్ని భావిస్తూ – తెల్లని పిలుపు శంఖం అని వర్ణిస్తుంది. శంఖం ఓంకారానికి సంకేతంగా పోలుస్తారు. లోపలుండే గోపబాలిక అది జాము జాముకు వినిపించే ధ్వని ఇంకా తెల్లవారలేదన్నట్లుగా భావించి ఇంకా నిద్ర లేవలేదు. "ఎళుందిరాయ్"– మేలుకో. మరి అండాళ్ తల్లి తాను ఎలా మేలుకొందో కొన్ని గుర్తులు చెబుతుంది. "మునివర్గ ళుం యోగిగళుం మొళ్ళ ఎళుందరి ఎన్ఞ పేరరవం ఉళ్ళం పుగుందు కుళిరుంద్" మునులూ,యోగులూ మెల్లగా లేస్తూ శ్రీకృష్ణ పరమాత్మను తలుస్తూ హరి–హరి–హరి అంటూ అనుకునే శబ్దం ఒక్కసారిగా పెద్దగావినిపించి మా చెవులను చేరి ఒక్కసారిగా లేచాం, నీకు వినబడలేదా! మరి వాల్లు మూడు సార్లు హరినామం ఎందుకు అన్నారో అండాళ్ తల్లి వివరిస్తుంది. "పేయ్ములై నంజుండు" పూతన స్తనాలకు అంటి ఉన్న విషాన్ని ఆరగించాడు– దూదిపింజ నిప్పుపై పడి కాలిపోయినట్లు ఆమెను సంహరించాడు – వదలని వాడు కాబట్టే ఆయనను అచ్యుత అని అంటారు. ప్రకృతి మనకు ఇచ్చే "ఆహం–మన" అనే విషాలను హరించేవాడా – హరి అని జ్ఞానులు తలుస్తున్నారు. "కళ్ళ చ్చగడం కలక్కళియ క్కాలోచ్చి" శ్రీ కృష్ణుని తల్లి యశోదమ్మ ఒక బండి క్రింద పడుకోబెట్టింది, ఒక అసురుడు బండిపై ఆవహించి శ్రీ కృష్ణుని సంహరించాటానికి చూసాడు. కపట శకటాసురున్ని కాలుజాచి సంహరించాడు. ఆయన పాదం అలాంటిది. ఈ శరీరం మనకు ఒక శకటం లాంటిది, పుణ్య–పాపాలు దాని చక్రాలవంటివి, మనల్ని నడిపించే పరమాత్మను దానిక్రింద పెట్టి ఆయన పాదాలను– చరణౌ శరణం ప్రపద్యే అంటే చాలు– మనకు అంటి ఉన్న పుణ్య–పాప సంపర్కాన్ని హరించువాడా – హరి. "వెళ్ళత్తరవిల్ తుయిల్ అమరంద విత్తినై ఉళ్ళత్తు క్కొండు" – ఆదిశేషువుపై సుకుమారంగా పవళించి ఉన్న జగత్తుకు బీజమైన స్వామి. అయిదు తలల ఆదిశేషువు – అయిదు రకాల జ్ఞానములను తెలియ జేస్తుంది. నేను వాడికి చెందిన వాన్ని, వాడు నన్ను తరింపచేయువాడు, వాన్ని చేరే సాధనం వాడి శరణాగతే, వాన్ని చేరితే కలిగే ఫలితం వాని సేవ, వాన్ని చేరకుండా ఉంచే ఆటకం వానియందు రుచిలేకుండుట అనే అయిదు జ్ఞానాలు కల్గి ఉండే వారి హృదయాల్లో ఉంటాడు స్వామి. ఇతరమైన వాటిపై రుచి హరింపచేసినవాడా– హరి. అంటూ మూడు సార్లు హరి అని పిలుస్తుంటే లేచామని తెలుపుతూ అండాళ్ తల్లి గోప బాలికను లేపింది.

## కిమ్స్ దంత వైద్య కళాశాలలో నాలుగవ గ్రాడ్యుయేషన్ డే

### ప్రతిభా వంతులను సత్కరించిన చైర్మన్ చైతన్య రాజు



(జి ఎన్ రావు :అమలా పురం :కోనసీమ జిల్లా :(**అరుణ ప్రభ న్యూస్** ) : కిమ్స్ దంత వైద్య కళాశాల మరియుకిమ్స్ హాస్పిటల్, 4వ కిమ్స్ దంత వైద్య కళాశాల నాల్గవ "గ్రాడ్యుయేషన్ డే" కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ డా.వి.శివ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కిమ్స్ చైర్మన్, కె.వి.వి.సత్యనారాయణ రాజు , కిమ్స్ ఎం.డి. శ్రీ రవి కిరణ్ వర్మ మరియు డా.బి.సి.రాయ్ అవార్డు గ్రహీత , ప్రముఖ క్రానియోఫేసియల్ మాక్సిల్లరీ సర్జన్ డా.ఎస్.హెచ్ .బాలాజీ ముఖ్య అతిధులుగా విచ్చేసారు. ఈ సందర్భంగా డా.బాలాజీ మాట్లాడుతూ వైద్యునిగా పట్టా పుచ్చుకోవడంతో విద్యాభ్యాసం పూర్తి అయినట్లు కాదు అని, విద్యాభ్యాసం ఒక జీవిత కాల ప్రక్రియ అని తెలిపారు. మరియు కిమ్స్ దంత వైద్య కళాశాలలో విద్యార్థుల శిక్షణకు గల వసతులను, సాంకేతిక పరికరాలను, అత్యుత్తమ శిక్షణా పద్ధతులను మరియు విద్యార్థుల క్రమ శిక్షణను ప్రశంసించారు. ఈ కళాశాలలో ఉన్నత ప్రమాణాలను నిర్వహించడానికి సహకరిస్తున్న యాజమాన్యాన్ని కొనియాడారు. మొత్తం 87 మంది 2019 బ్యాచ్ బి.డి.ఎస్. విద్యార్థులు మరియు ఏడుగురు ఎం.డి.ఎస్. విద్యార్థులు తమ శిక్షణ పూర్తి చేసి, ఈ కార్యక్రమంలో దంత వైద్యులుగా పట్టభద్రులయ్యారని, ముఖ్య అతిధుల చేతుల మీదుగా డిగ్రీ పట్టాలు అందుకున్నారని, ప్రిన్సిపాల్ డా.శివ కుమార్ తెలిపారు. డా.కజ్జాయం కోటేశ్వరి 2019 బ్యాచ్ లో అత్యధిక మార్కులు సాధించి కిమ్స్ చైర్మన్ శ్రీ కె.వి.వి. సత్యనారాయణ రాజు చేతుల మీదుగా గోల్డ్ మెడల్ మరియు యాభై వేల రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది నూతన వైద్యుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వైద్య వృత్తిలో అడుగు పెడుతున్న నూతన పట్ట భద్రులకు కిమ్స్ చైర్మన్ కె.వి.వి. సత్యనారాయణ రాజు , ఎం.డి.శ్రీ రవి కిరణ్ వర్మ , జె.ఎం.డి. శేష పవిత్ర గ, డైరెక్టర్ రాజ శ్యామల అభినందనలు తెలిపారు.

## జాతీయ వినియోగ దారుల దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టాలి :జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి



(జి ఎన్ రావు :కోనసీమ జిల్లా :(**అరుణ ప్రభ న్యూస్** ) : ఈ నెల 24న నిర్వహించనున్న జాతీ య వినియోగదారు ది నో త్స వ వే డు క ల సన్నద్ధతపైజాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఏడాది నిర్దేశించిన డిజిట ల్ న్యాయవిచారణ అం శంపై ప్రజల్లో సరైన అవ గాహన కల్పించే విధంగా నిర్వహించేలా న తగిన ఏర్పాట్లు చేపట్టాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను ఆదేశించారు వినియోగదారుల హక్కుల రక్షణ ఎంతో అవసరమైన చట్టమని తెలిపారు అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు పౌరసరఫరాలు, తూనికలు కొలతలు, ఆహార భద్రతా శాఖల పై అధికారులందరూ ఈ విషయంలో సమర్థవం తంగా పనిచేసే ప్రభుత్వా నికి మంచి పేరు తేవాలని సూచించారు. వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ప్రతి విని యోగదా రుడు హక్కులపై అవగాహన కలిగి ఉండా లన్నారు. జాతీయ విని యోగ దారుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసర చన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలన్నారు. వినియోగదారుల హక్కులపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన తక్కువగా ఉంటుందని, అక్కడి ప్రజలకు చైతన్యం చేయాలని సూచించారు. నేటి డిజిటల్ ప్రపంచంలో వినియోగదా రులు ప్రక టనల ద్వారా చాలా మోసపోతున్నారని ప్రతి ఒక్కరూ తమ హక్కుల పట్ల చైతన్యవంతులు కావాలన్నారు వినియో గదారుల హక్కులపై అవగాహన ఉంటే వస్తు సేవలు కొనుగోలులో మోసాల నుంచి రక్షణ పొందాల న్నారు వినియోగదారుల కు జరిగిన అన్యాయం నుంచి రక్షణ పొందడానికి ఈ చట్టాన్ని సద్విని యోగం చేసుకో వాలన్నారు వినియోగదారుల హక్కు లపై పూర్తి అవగాహన తప్పని సరిగా ఉండాల న్నారు. వినియోగదారులు ఏ వస్తువునూ గుడ్డిగా నమ్మి మోసపోకూడద న్నారు. గ్రామీణ ప్రాంతా ల్లో ప్రత్యేక సదస్సుల ద్వారా వినియో గదారుల హక్కులపై అవగాహన కల్పిం చాలన్నారు. వస్తు, సేవలు పొందే క్రమంలో హక్కులకు భంగం కలగకుండా 2020లో వినియోగదారుల హక్కుల చట్టాన్ని తీసుకువచ్చారని వివరించారు. ఈ ఏడాది నిర్వహిస్తున్న జాతీయ వినియోగదారుల దినోత్స వం లక్ష్యం చేరుకునేలా కృషి చేద్దామన్నారు. ప్రతి వస్తువు కొనుగోలుకు రశీదు తప్పనిస రిగా తీసుకోవాలన్నారు ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారిఏ.ఉదయ భాస్కర్,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ బాల సరస్వతి,సహాయ సరఫరాధికారి శరత్ సహాయ మేనేజర్ నాగే శ్వరరావు తదితరులు పాల్గొన్నా రు.

## హిందూ ధర్మరక్షక్ దళ్ ఆశయాలు :కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి



(జి ఎన్ రావు :కోనసీమ జిల్లా (**అరుణ ప్రభ న్యూస్** ) : సనాతన హిందూధర్మ పరిరక్షణ ట్రస్ట్ అనుబంధంసంస్థ హిందూ ధర్మ రక్షక్ దళ్ ఏర్పాటు అయిందని,కోనసీమ జిల్లాలో కమిటీ లు వేసాము అని, పట్టణ, మండలస్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తామని కోనసీమ జిల్లా ప్రధాన కార్య దర్శిజి ఎన్ రావు అన్నారు. సంస్థ ఆశయాలు 1దేవాలయాల పునర్నిర్మాణం/ అభివృద్ధి/ నిర్వహణ/ దత్తత 2. హిందూ మత ప్రచారం 3. పురాణాలు ఇతిహాసాలుపై పై ప్రజలకు అవగాహన కలిగించడం,4. ప్రజాశాంతి కొరకై. యజ్ఞాలు హోమాలు జరిపించడం 5. విద్యాసంస్థల్లో హిందూ పిల్లలకు భగవద్గీత లాంటి పురాణాలపై క్లాసులు నిర్వహించి. వారికి జ్ఞానాన్ని పంచడం,6. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను. పేదవారికి ఉచితంగా దర్శించుకునే సౌభాగ్యం కల్పించడం,7. బీద పరిస్థితుల్లో ఉన్న పూజారులను ఆదుకోవడం 8. హిందూమత ఔన్నత్యాన్ని కరపత్రాలు వీడియోలు పుస్తకాల ద్వారా విరివిగా ప్రచారం నిర్వహించడం9.యోగ మీదా అవగాహనా శిక్షణ. కేంద్రాలు 10.భారతీయ సంప్రదాయ ఆయుర్వేద మరియు పకృతి వైద్యాలమీదా అవగాహన. మరియు చికిత్స కేంద్రాలను నెలకొల్పుట.వంటి ఆశయాలు ఉన్నాయని అన్నారు.

## శ్రీనివాస రామానుజన్ సేవలు ఎనలేనివి




గూడూరు (**అరుణ ప్రభ న్యూస్** ) : స్థానిక ఎస్ కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్గీయ శ్రీనివాస రామానుజన్ 137 వ జన్మదినం సందర్భంగా నేషనల్ మ్యాథమెటిక్స్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 2012 వ సంవత్సరం నుండి రామానుజన్ జన్మదినం ఉత్సవాలను నిర్వహించాలని తీర్మానించడం జరిగింది. మొదటగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శివప్రసాద్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలు అమూల్యమైనవని విద్యార్థులు ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని విద్యారంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. గణిత శాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి కిరణ్మయి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో గణిత శాస్త్రం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ విద్యార్థులు పరిశోధనలపై మక్కువ పెంచుకొని దేశ పురోగతికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ నారాయణ రాజు, శ్రీధర్ శర్మ, డాక్టర్ పీర కుమార్, డాక్టర్ విజయ మహేష్, రవిరాజు, లక్ష్మి, మైమూన్, శైలజ, హిమబిందు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 10 వ రోజుకు చేరుకున్న ఎస్. డబ్ల్యూ.ఎఫ్. "రిలే నిరాహార దీక్షలు"




(స్వామి) గూడూరు (అరుణ ప్రభ న్యూస్) : తిరుపతి జిల్లా ఏ.పీ.ఎస్.ఆర్టీసీ.గూడూరు డిపో ఎదుట కండక్టర్,డ్రైవర్లు,అక్రమ సస్పెన్షన్ లను రద్దు చేయాలని కోరుతూ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో ఎస్. డబ్ల్యూ.ఎఫ్. సభ్యులు చేపట్టిన "రిలే నిరాహార దీక్షలు" శనివారానికి 10వ రోజుకు చేరుకున్నాయి. ఈ రోజు దీక్షల్లో డిపో కార్యదర్శి డి.శ్రీధర్,గ్యారేజ్ కార్యదర్శి పి.రమణయ్య, కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు కే.ఎస్.మన్యం,జి. వి.రమణయ్య,పి.శివకుమార్,కే. కృష్ణయ్య,సి.హెచ్.రాము,ఎం.డి. సాదిక్,కే.సురేంద్ర,ఏం.శేషయ్య, సి.ఐ.టి.యు నాయకులు జోగి. శివకుమార్,బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, పి.శ్రీనివాసులు, అడపాల ప్రసాద్, ప్రజాసంఘాల నాయకులు కె.ఆర్.దాసరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ న్యూస్

## జగనన్న ప్రభుత్వం అన్ని వర్గాల సంతోషాలతో సాగింది

### ప్రజల ఆశలను అవమానిస్తున్న టీడీపీ కూటమి పాలన
### దుర్మార్గం గా చట్టాలను చేతిలోకి తీసుకోవడం అధికారులకు తగదు
### ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే విలేఖరులపై అక్రమ కేసులు దౌర్భాగ్యం
### ఎమ్మెల్సీ,గూడూరు వైకాపా ఇంచార్జ్ మేరిగ మురళీ




(స్వామి) గూడూరు (అరుణ ప్రభ న్యూస్) : గూడూరు లో మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలను వైకాపా పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించాయి. ఈ వేడుకలలో ఎమ్మెల్సీ,గూడూరు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ మేరిగ మురళీధర్ ముఖ్య అతిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక బనిగి సాహెబ్ పేట సెంటర్ లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జగన్ మోహన్ రెడ్డి జన్మదినం ను పురస్కరించుకొని మేరీగ మురళీ చేతులు మీదుగా కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మేరీగ మురళీ మాట్లాడుతూ ప్రజల ఆశలను అవమానించేలా టీడీపీ కూటమి పాలన కొనసాగుతుందన్నారు. జగనన్న ప్రభుత్వం అన్ని వర్గాల సంతోషాలతో సంక్షేమ కార్యక్రమాలతో జనరంజకంగా సాగిందన్నారు. ఈ ప్రభుత్వం లో కొందరు అధికారులు ప్రభుత్వానికి కొమ్ము కాస్తూ అరాచకాలను ప్రోత్సహిస్తుండడం దురదృష్టకరం అన్నారు. అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలు ఎక్కువ కాలం కొనసాగబోవని అన్నారు. అన్యాయం గా ప్రజలను,వైకాపా శ్రేణులను ఇబ్బందులకు గురించేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని త్వరలోనే ఉద్యమిస్తామన్నారు. ముఖ్యంగా గూడూరు నియోజకవర్గం లో ఈస్ట్ ఇండియా కంపెనీ తరహా లో బ్రతుకుదెరువుకు వచ్చిన స్థానికేతరుల చేతిలో పరిపాలన బానిసత్వంతో జరుగుతోందని మురళీ దుయ్యబట్టారు. సమాజాన్ని కాపాడాల్సిన కొందరు అధికారులే తమ స్థానాలను నిలబెట్టుకోవడం కోసం దిగజారుడుతనంతో వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. పచ్చ ముసుగులు తొడుక్కుని విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడం లో ముందుండే విలేఖరుల మీద సైతం అన్యాయం గా వ్యవహరిస్తూ అక్రమ కేసులు పెట్టడం దౌర్భాగ్యం అన్నారు. దుర్మార్గం గా చట్టాలను చేతిలోకి తీసుకోవడం అధికారులకు తగదని మురళీ హితవు పలికారు. రాజ్యాంగాన్ని గౌరవించి వ్యవహరించక పోతే ఏదో ఒక రోజు చట్టం ముందు దోషులుగా నిలబడక తప్పదని ఆయన హెచ్చరించారు. అనంతరం గూడూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో వైకాపా నాయకులు రోగులకు పండ్లు,రొట్టెలు పంచిపెట్టారు.

## మా తెలుగింటి ఆడపడుచు శ్రీమతి నారా బ్రాహ్మణి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు -చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్




స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి (**అరుణ ప్రభ న్యూస్** ) : విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు ప్రపంచ తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావుగారి మనుమరాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కోడలు, నందమూరి బాలయ్య గారి ముద్దుల కూతురు, రాష్ట్ర మంత్రి యువనేత నారా లోకేష్ గారి సతీమణి హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ డైరెక్టర్ మా తెలుగింటి ఆడపడుచు నవతరం మహిళలకు స్ఫూర్తి శ్రీమతి నారా బ్రాహ్మణి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విద్యా వేత్త ఆరోగ్య ప్రదాత ప్రజా సేవకుడు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. శ్రీమతి నారా బ్రాహ్మణి గారికి చిత్తూరు జిల్లా మహిళలందరి తరఫున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తాతగారి తేజస్సు నాన్నగారి రూపం కలబోసి నవయువ పారిశ్రామికవేత్త గా శ్రీరాముడికి సీతమ్మ తల్లిలా మా యువనేత నారా లోకేష్ బాబు గారికి ప్రతి అడుగులోనూ తోడుగా నిలుస్తూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ముఖ్యం అని భావించి పనిచేస్తున్న శ్రీమతి నారా బ్రాహ్మణి గారు నిండు నూరేళ్ళు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ వారికి రాష్ట్ర వ్యాప్తంగా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. చిత్తూరులో అత్యంత వైభవంగా శ్రీమతి నారా బ్రాహ్మణి గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ నారా బ్రాహ్మణి గారు ప్రజాసేవకు ప్రతిరూపం అని నవతరం మహిళాలోకానికి ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన నాయకురాలు అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కొనియాడారు. శ్రీమతి నారా బ్రాహ్మణి గారికి శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి అనుగ్రహం విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుతూ వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయస్సును ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుతూ వారు నిండు నూరేళ్ళు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ ఉన్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విద్యా వేత్త ఆరోగ్య ప్రదాత ప్రజా సేవకుడు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు.




## తంబళ్లపల్లెలో ఘనంగా నారా బ్రాహ్మణి గారి జన్మదినోత్సవ వేడుకలు!




(**అరుణ ప్రభ న్యూస్** ) : స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి : అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రా రెడ్డి, వారి సతీమణి శ్రీమతి కల్పనా జయచంద్రారెడ్డి టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకుడు తంబళ్లపల్లె కోఆర్డినేటర్ మల్లికార్జున నాయుడు గారి ఆధ్వర్యంలో ములకలచెరువులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయము నందు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కోడలు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారి అర్ధాంగి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి చేతుల మీదుగా బ్రహ్మణి నామాన్ని అంకితం చేసుకొని పుట్టింటికి మెట్టినింటికి అదృష్ట దేవతగా అభ్యుదయ పారిశ్రామికవేత్తగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు దిక్సూచిగా విరాజిల్లుతున్న శ్రీమతి నారా బ్రాహ్మణి గారి పుట్టినరోజు సందర్భంగా జయ చంద్రా రెడ్డి గారు వారి సతీమణి శ్రీమతి దాసరిపల్లి. కల్పనా జయ చంద్రారెడ్డి, మల్లికార్జున నాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానుల తో కలసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ బ్రాహ్మణి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా కార్యకర్తలు నాయకులు ఉత్సాహంతో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలు తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి గారు. శ్రీమతి దాసరిపల్లి కల్పనా జయ చంద్రా రెడ్డి గారు. తెలుగుదేశం పార్టీ తంబళ్లపల్లి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ సీడ్ మల్లికార్జున్ నాయుడు మరియుకూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దాదాపు 20 సంవత్సరాలు నుండి రోడ్డుకే నోచుకోని మా ఊరు ఇకనైనా రోడ్డు వేయండి .....మహాప్రభో



అంబాజీపేట (అరుణ ప్రభ న్యూస్) : అంబాజీపేటమండలం,చిరుతపూడి గ్రామం చిరుతపూడి నుండి నరేంద్రపురం వెళ్లే రహదారిదాదాపు 20 సంవత్సరాల నుండి మట్టి రోడ్డు ఇలానే ఉంది, ఊరిలో ఉండే ప్రజలు సరైన రోడ్డులేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. , వర్షం పడితే చాలు పాఠశాలకు వెళ్లే పిల్లలు,ఆ మట్టి బురదలో జారిపడిపోతున్నారు, రోడ్డు వేయించమని ఎన్నిసార్లు ప్రభుత్వ నాయకుల చుట్టూ తిరిగి, ప్రయత్నించిన మా ప్రయత్నాలన్నీ బూడిదలో పోసినపన్నీరు ,వలె మారుతుంది గత ప్రభుత్వం నాయకులను,ఎన్ని సార్లు అడిగిన,అదిగో వేస్తాం. ఇదిగో వేస్తాం, అన్నారే తప్ప మా ఊరికి రోడ్డు వేసి దాఖలా లేకుండా పోయింది. ఈ కూటమి ప్రభుత్వంలోనైనా పల్లె పండుగ లో, మాకురోడ్డు వచ్చేలా నాయకులను చూడమని కోరుతున్నాం, ఎప్పుడో బిజెపి పార్టీ,వేసిన కంకర్ రోడ్డు తప్ప, ఇప్పటివరకు రోడ్డుకే నోచుకోని మా ఊరు, ఇకనైనా నాయకులు గుర్తించి మా ఊరికి ,రోడ్డు వేయించాలని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

## గాయపడిన టిడిపి కార్యకర్తలకు అండగా నిలిచిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చిన్నబాబు



స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి **(అరుణ ప్రభ న్యూస్ )** : వైసీపీ నాయకుల దాడిలో గాయపడిన టిడిపి కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చిన్నబాబు అండగా నిలిచి ఆసుపత్రిలో చేరిన వారికి మెరుగైన వైద్యం అనిదించాలని కోరారు. వైసీపీ గూండాలను వదిలే ప్రసక్తే లేదని చెప్పారు. గాయపడిన టిడిపి కార్యకర్తలకు అండగా నిలిచి ఆదుకొన్నారు. మదనపల్లి నియోజకవర్గం మాలేపాడు పంచాయితీ ఆవులపల్లె గ్రామం నందు జగన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వైసిపీ గుండాలు కావాలనే టీడీపీ కా గార్యకర్తల పొలంలో బ్యానర్లు కట్టి, మా పొలంలో ఎందుకు బ్యానర్లు కడుతున్నారు అని అడిగిన టీడీపీ కార్యకర్తలు రమేష్, చక్రపాణి, వెంకట రమణ లపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వైసిపీ గుండాలు... గాయపడిన కార్యకర్తలను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో పరామర్శించి, ఈ దాడి వెనుక ఉన్న వారిని వదిలే ప్రసక్తే లేదని చెప్పిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టీడీపీ సీనియర్ నాయకులు బాబు రెడ్డీ, పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, సిద్దయ్య, రూరల్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, మహబూబ్ ఖాన్, పఠాన్ ఖాదర్ ఖాన్ మరియు టీడీపీ నేతలు, కార్యకర్తలు

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



(స్వామి)గూడూరు,(అరుణ ప్రభ న్యూస్) : గూడూరు మండల పరిధిలోని పురిటిపాలెం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి యువనాయుకులు బుడతాటి దయాకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన. కేక్ ను కట్ చేసి అందరికి పంచిపెట్టి సంబరాలు జారుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో స్వయంగా అవ్వా తాతలు స్వచ్ఛందంగా పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారి హృదయాల్లో నిలిచిపోయారన్నారు.

## నిబంధనలు వర్తించవా???

### పూర్ణ మార్కెట్ పై పక్కా కమర్షియల్ చూసి చూడనట్లు వివరిస్తున్న అధికారులు !!!

### జోన్ -4కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ నిర్మాణం!!



విశాఖపట్నం( అరుణ ప్రభ న్యూస్ ) జీవీఎంసీ పరిధిలోని. జోన్ -4 కార్యాలయానికి( పూర్ణ మార్కెట్) కూత వేటు దూరంలో 36వార్డు లోని చందు స్వీట్స్ షాప్ పక్కన పక్కా కమర్షియల్ కు నిర్వహిస్తున్నారు. అనుమతి లేని నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడంలేదంటే ఏ స్థాయిలో ముడుపులు అందాయో అర్థం అవుతుంది. అనుమతి లేకుండా అదనపు అంతస్తును నిర్మిస్తున్నసచివాలయం ప్లానింగ్ సెక్రటరీ కూడా అందిన కాడికి దండుకొని మౌనవ్రతం పాటి స్తున్నారు. ఈ నిర్మాణానికిఅనుమతి తీసుకోవాలంటే లక్షలాది రూపాయలు ఫీజులు రూపాణా చెల్లించవలసి వస్తుందని భావించిన మాజీ కార్పొరేటర్ టౌన్ ప్లానింగ్ అధికారులతో తనకున్న పలుకుబడిన ఉపయోగించుకుని ప్లానింగ్ అధికారులకు ముడుపులు ఇచ్చుకొని నిర్మాణాన్ని శ రవేగంగా పూర్తి చేస్తున్నారు. పక్కా వాణిజ్య ప్రాంతంలో నిర్మిస్తున్న ఈ అక్రమ అంతస్తు వలన జీవీఎంసీకి ఫీజులు రూపేణా రావలసిన భారీ ఆదాయానికి గండి పడింది. అన్నం పెట్టిన సంస్థకే కన్నం పెట్టడంలోజోన్ -4టౌన్ ప్లానింగ్ అధికారులు సిద్ధహస్తులు. లక్షల్లో జీతాలు తీసుకుంటూ సంస్థకు వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారు.మాజీ ప్రజా ప్రతినిధి తనకున్న పలుకు బడితో గతంలోను నిర్మాణం లో అనేక నిబంధనలు ఉల్లంఘన జరిగిన టౌన్ ప్లానింగ్ అధికారులు మిన్నకుండి పోయారు. మళ్లీ అదే జరుగుతున్న నిర్మాణం పై కపట నిద్ర నటిస్తున్నారంటే ముడుపులు ఏ స్థాయిలో అందాయో అర్థం అవుతుంది. జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఈ అనుమతి లేని అదనపు అంతస్తుపై దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటే అవినీతి అధికారుల చిట్టా బయటపడుతుంది. ఇప్పటికే కోట్లాది రూపాయల బినామీ ఆస్తులు కూడా బెట్టుకున్నా జోన్ -4 టౌన్ ప్లాన్ విభాగంఅధికారులపై విజిలెన్స్ లాంటి అవినీతి నిరోధక సంస్థలు లోపాయికారి విచారణ జరిపితే కోట్లాది రూపాయల ఆస్తులు బయటపడతాయని పలువురు అంటున్నారు.




# ప్రజల హృదయాల్లో నుంచి పుట్టిన ప్రజాదరణ పొందిన ప్రజా సేవకుడు మల్లికార్జున నాయుడు

### మచ్చలేని ప్రజా సేవకుడికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ





**(అరుణ ప్రభ న్యూస్ )** : స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి : రాజకీయాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా వర్గ విభేదాలకు తావులేకుండా ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన చేస్తున్న ప్రజా సేవకుడు ప్రజల హృదయాల్లో నుంచి పుట్టిన ప్రజాదరణ పొందిన నాయకుడు మన కార్వాన్ మల్లికార్జున నాయుడు కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ కురిపిస్తున్నారు. నేడు ఆదివారం తమ అభిమాన నాయకుడు పేదల ఆశాజ్యోతి యువతకు ఆదర్శ ప్రాయుడు కార్యకర్తలకు అండగా నిలిచిన అందరివాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, టిడిపి తంబళ్లపల్లె నియోజక వర్గం కోఆర్డినేటర్ ప్రజాదరణ పొందిన నాయకుడు కార్వాన్ మల్లికార్జున నాయుడు జన్మదిన సందర్భంగా గ్రామ గ్రామాన అభిమానులు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు వేడుకలు ఘనంగా జరుపుకోవడం కాకుండా ఆలయాల్లో ప్రత్యేక పూజలు మసీదుల్లో చర్చిలలో ప్రార్ధనలు . అందరూ రాజకీయాల్లో చేరి పదవులు అధికారం డబ్బు సంపాదించుకొంటే మల్లికార్జున నాయుడు మాత్రం ఉన్న ఆస్తులను సైతం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం దారబోసి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించు కొన్న ప్రజాదరణ పొందిన నాయకుడు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొన్న ప్రజా సేవకుడు. ఏ నాయకుడికి లేని ఆదరణ అభిమానం సంపాదించుకున్నారు. రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొన్న ప్రజాదరణ పొందిన నాయకుడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకోసం పనిచేసిన చేస్తున్న నాయకుడు ఒక్క మల్లికార్జున నాయుడు గారు అని పలువురి ప్రశంసలు అభినందనలు అందుకొన్నారు. ఆయనకు పదవులు అధికారం కన్నా ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ఆశయం ఆకాంక్ష తో నిత్యం ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన చేస్తున్న ఘనత గొప్పదనం ఒక్క మల్లికార్జున నాయుడు కు దక్కింది. మదనపల్లి, తంబళ్లపల్లె నియోజక వర్గాలు రెండు ఆయనకు రెండు కండ్లు. ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ చేయిచాచినవారికి లేదనకుండా కాదనకుండా సహాయసహకారాలు అందించి ఆదుకోవడం ఆయన మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనం. కష్ట కాలంలో టిడిపి పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారు. వారికి భరోసా ఇచ్చారు. పార్టీ ఆదేశాలను అనుసరించి పార్టీ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే భాధ్యత తీసుకొని సొంత నిధులను సైతం ఖర్చు చేసి వారి గెలుపు కోసం తనవంతు కృషి చేసిన చేస్తున్న నాయకుడు ఒక్క మల్లికార్జున నాయుడు అని చెప్పక తప్పదు. టిడిపి లో పార్టీ కోసం పని చేసిన చేస్తున్న నాయకులకు పదవులు అంటే కార్వన్ మల్లికార్జున నాయుడుకు ఏ పదవి ఇచ్చినా అది ఆయన సేవలకు తక్కువే అవుతుంది అని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆయనకు ప్రాంతంతో పనిలేదు పవర్ తో పనిలేదు ఆయన మాటే శాసనం నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం, అబిమానుల ఆరాధ్య దైవం నిత్యం చిరునవ్వుల రూపం , మడమ తిప్పని మాట తప్పని నైజం నమ్మిన వారిని అక్కున చేర్చుకునే గుణం ఆయన సొంతం. బడుగుల ఆశాజ్యోతి పేదల పెన్నిధి సేవలకు ప్రతి రూపం. కార్యకర్తల కోసం ఏ త్యాగానికి అయినా సిద్ధపడే గుణం ఆయన అడుగు పెడితే తండోపతండాలుగా జనం తరలివచ్చి మేళతాళాలతో స్వాగతం పలకడం మల్లికార్జున నాయుడు రాజకీయ నీతికి నిదర్శనం. ప్రజాసేవ కోసం తన సొంత ఆస్తులను పోగొట్టుకొన్న గుండె ధైర్యం ఉన్న నాయకుడు . మన కష్టసుఖాల్లో పాలపంచుకొంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకుడు తంబళ్లపల్లె కోఆర్డినేటర్ మల్లికార్జున నాయుడు పుట్టినరోజు సందర్భంగా వారికి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తెలిపారు. వారు నిండు నూరేళ్ళు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ వారికి శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి అనుగ్రహం విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుతూ వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయస్సును ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుతూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో అత్యంత ప్రజాదరణ గల నాయకుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి

### ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు

### శ్రీకాళహస్తి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు





స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి **(అరుణ ప్రభ న్యూస్ )** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు రాష్ట్ర ప్రజల అభిమాన నాయకుడు పేదల పాలిట పెన్నిధి బడుగుల ఆశాజ్యోతి యువతకు ఆదర్శ ప్రాయుడు మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కాపునాడు రాష్ట్ర కార్యదర్శి కార్మిక కర్షక సంఘం నాయకులు ప్రజా సేవకుడు శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయం పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో వైయస్సార్ సర్కిల్ వద్ద శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కేక్ కటింగ్, పేదలకు స్టీల్ ప్లేట్స్ మరియు అన్నదాన కార్యక్రమాన్ని అనంతరం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ వద్ద రోగులకు పండు పాలు బిస్కెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి 52 వ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తి పట్టణంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పార్టీ నాయకుల మధ్య కార్యకర్తలు మధ్యలో అత్యంత వైభవంగా నిర్వహించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలవేసి అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా భారీ కేక్ ను ఏర్పాటుచేసి పార్టీ పెద్దలు నాయకుల మధ్యలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడే ఉన్న సంచార జాతికి చెందిన వాళ్లకు స్టీల్ ప్లేట్లు వాళ్ల కుటుంబాలు అందరికీ కూడా అందజేశామని తెలియజేశారు. అదేవిధంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అదేవిధంగా అధికారంలో లేకపోయినా స్వచ్ఛందంగా పార్టీ పైన అభిమానంతో ఈ కార్యక్రమం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, తొట్టంబేడు మండలం ఇంచార్జ్ ఉన్నాం వాసు నాయుడు, ప్రభాకర్ రెడ్డి, చంద్రయ్య నాయుడు, పసల కృష్ణయ్య, భాస్కర్ ముదిరాజ్,కంట ఉదయ్ కుమార్, శ్రవణ్ కుమార్, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, ఫాజల్, జిలాని,వల్లం గోపి, చెర్లోపల్లి శ్రీనివాసులు,డాక్టర్ శంకర్, మైనంపాటి మస్తాన్, వేలూరు రమేష్,ఆశ కిరణ్, ధన, కళ్యాణ్ కుమార్, ముని రెడ్డి, ముని కుమార్, శంకర్, గంగాధర్ ముదిరాజ్, దేవి ప్రెస్ శేఖర్, సుధాకర్ రెడ్డి, ప్రసాద్, ఈశ్వర్ సాయి మరియు వైయస్సార్ సిపి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








CORPORATE OFFICE :- SNEHALA MEDIA PUBLICATIONS LLP.ARUNAPRABHA DAILY NEWS PAPER.< Plot No. 135, 1st floor, Bhavani enclave Injapur to Saheb Nagar road, Hyderabad RR District, 501510. T G. Cell No. 9700127889, 7673917559.

Edited, Printed, Published & Owned By GURRAM PAPI REDDY,# H.No.4-57, Thorrur Village, Abdullapurmet Mandal, Turkayamal Municipality, Ranga reddy District.501511. Telangana. Printedat:GARUDA PRINTERS,# H.No.2-86/1, PlotNo.23-SP, SyNo.417, Sagar Highway, Rangannaguda Village, Abdullapurmet Mandal, Turkayamjal Municipality, Ranga reddy District.501510.Telangana.Published at: # H.No.4-57, Thorrur Village,Abdullapurmet Mandal, TurkayamalMunicipality, Ranga reddy District. 501511. Telangana...www.arunaprabha.com..email.arunaprabhadaily@gmail.com, RNI NO. TELTEL/2023/89778, Cell No. 9700127889